

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

25-11-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 295, పేజీలు : 10+4 వెల : 6.50


ఇజ్రాయెల్-హామాస్ మధ్య కాల్పుల విరమణ మొదలు 5లో

ఉత్తరకాశీ టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతా సిద్ధం



ఐఆర్ఆర్ కేసు: చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై

## విచారణ 29కి వాయిదా

### ఇసుక స్కాం కేసులో విచారణ 30కి

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షతనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్న ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కేసుపై శుక్రవారం ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. కేసు తదపురి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది.ఈ లోపుగా ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో చంద్రబాబు పూర్తిస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ న్యాయవాదులు హైకోర్టులో వాదించారు.ఆయనకు ఈ కేసులో కీలకప్రమేయం ఉందనడానికి అనేక ఆధారాలున్నాయని సీఐడీ న్యాయవాదులు వాదించారు.ఇది కేవలం చంద్రబాబును వచ్చే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అభాసుపాలు చేసేందుకు సీఐడీ ఆధారాలు లేకుండా ఈ కేసును ఆపాదించిందని ఆయన తరపు న్యాయవాదులు వాదించారు. చంద్రబాబుకు ఈ ≫2

### గ్రామీణ ఆరోగ్యకేంద్రాల నుంచే

# కేన్సర్ పరీక్షలు

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** కేన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు నూతన సేవలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. అత్యాధునీకంగా అందుబాటులో ఉండే విధంగా 54కు కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చింది.ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు పరిధి ఆస్పత్రుల్లో కేన్సర్ వ్యాధిగ్రస్తుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఇప్పటికే సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఆరోగ్యశ్రీ పరిధిలో క్యాన్సర్ రోగులకు అందించే సేవల పట్ల అలసత్వం వహించినా సహించేది లేదని స్పష్టం చేసారు.ఈ క్రమంలో క్యాన్సర్ వైద్యసేవలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది.ఈ పథకం పరిధిలో వైద్యసేవలను అపరిమితం చేసింది.వ్యాధిగ్రస్తులకు అవసరతలకు అనుగుణంగా వైద్యసేవలను అందించాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని గ్రామీణ పరిధిలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఆందోళనకరమైన పరిస్దితుల్లో ఉంది.మహిళల్లో ఎక్కువగా రొమ్ము.సర్వైకల్ క్యాన్సర్ ఎక్కువగా ఉంటున్నట్లు సమాచారం.దీంతో పాటుగా శ్వాస సంబంధమైన క్యాన్సర్ కన్పిస్తోంది.పిల్లల్లోను క్యాన్సర్‌వ్యాధి లక్షణాలను గుర్తిస్తున్నారు.క్యాన్సర్ బాధితులకు పూర్తి స్వస్థత,ఈ వ్యాధితో జరుగుతున్న మరణాలను నియంత్రించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులోభాగంగానే ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయి నుంచి క్యాన్సర్‌ను గుర్తించేందుకు స్క్రినింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రతి కమ్యూనిటీ.ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది ఏపీ ప్రభుత్వం, ఇందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పరధిలోకి క్యాన్సర్ వ్యాధి గ్రస్తులను తీసుకుని వచ్చి,వారికి కిమో సైకిల్స్,ఇతర చికిత్సా విధానాల్లో ఎంత ఖర్చుయిన భరిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆయా సందర్భాల్లో ప్రకటించారు.ఈ వ్యాదిగ్రస్తులకు రాష్ట్రంలోని,పోరుగు రాష్ట్రాల వైద్యశాలల్లో సేవలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించారు.అంతేకాకుండా వీరికి చికిత్స అనంతర విశ్రాంతి సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేసారు. ప్రతి కమ్యూనిటీ, ఏరియా,జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తుంది.రాష్ట్రంలో ఆరోగ్యశ్రీపరంగా క్యాన్సర్ వైద్యసేవల విస్తరణకు సంబంధించి అధికారిక ఆదేశాలను రాష్ట్ర ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వుల రూపంలో జారీ చేసారు. వీటితో పాటు రాష్ట్రంలోని ఇంటి ముంగిటనే వైద్యసేవలు అందించేందుకు వీలుగా గ్రామాల్లో విలేజీ క్లినిక్,పట్టణాలు,నగరాల్లో అర్భన్‌క్లినిక్‌లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతికేంద్రంలో ల్యాబ్స్ ఉంటాయన్నారు. ఇక్కడనుంచి క్యాన్సర్ స్క్రినింగ్‌కు చర్యలు తీసుకుంటామన్నారు.ఆరోగ్యశ్రీ ≫2



- బోధనాస్పత్రిల్లో కేన్సర్ బాధిత పిల్లల కోసం ప్రత్యేక వైద్యవిభాగం
- ఆరోగ్యశ్రీ పథకంలో అపరిమిత సేవలు
- ఆరోగ్య సురక్షలోనూ తక్షణ వైద్యసేవలు: సిఎం జగన్



## డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

### -మంత్రి చెల్లుబోయిన

**విజయవాడ,నవంబరు24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కులగణన కార్యక్రమం డిసెంబరు నెల 9నుంచి ప్రక్రియ మొదలవుతుందని స్పష్టం చేసారు. ప్రతిపక్షాలకు కులగణన అనగానే వెన్నులో చలిపుడుతుందన్నారు.సామాజిక కోణంలోనే కులగణన జరుగుతుందన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన సమాచారపత్రంలో దాదాపు వందేళ్ల తరువాత కులాల వారీగా లెక్కల సేకరణ రాష్ట్రంలో జరుగనుందన్నారు. పేదవాడి జీవితానికి సమగ్రత కులగణన భద్రత కల్పిస్తుందన్నారు.సామాజిక సాధికారితకు చిరుమామాగా సీఎంజగన్ ఉన్నారన్నారు. ప్రస్తుతం కులగణన కోసం కులసంఘాల నాయకుల అభిప్రాయాలు సేకరిస్తున్నామన్నారు. విజయవాడ, తిరుపతి, కర్నూలు విశాఖ, రాజమహేంద్రవరం నగరాల్లో కులగణనన అంశంపై అన్ని పక్షాలతో రౌండ్ టెబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు.బీసీ సంఘాల నుంచి సలహాలు స్వీకరిస్తామన్నారు. యాప్, మెయిల్ ద్వారా కూడా సూచనలు తీసుకుంటామన్నారు. కులగణన అంశంపై బడ్జెట్ సమావేశాల్లోనే ప్రభుత్వం ≫2

### 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర'తో

## ప్రజలకు మెరుగైన సేవలు

### కేంద్రపథకాల ప్రయోజనాలు అందరికి అందించడమే లక్ష్యం: గవర్నర్ నజీర్

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ అందించటమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్యఉద్దేశ్యమని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరుకు సమీపంలోని లాల్‌పురంలోని ఎఎస్ఆర్



శుక్రవారం గుంటూరులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న గవర్నర్ నజీర్

కన్వెన్షన్‌లో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎపి గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల నజీర్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభరి అధికారి పియూష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు రేంజ్ ఐజి పాల రాజు, రాజ్యసభ సభ్యుడు, అయోధ్య రామిరెడ్డి, జడ్పీ చైర్స్‌పర్సన్ హెనీ క్రిస్టినా. జెసి రాజకుమారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సుచరిత, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరి, జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను గవర్నర్ సందర్శించారు. పంట పొలాల్లో రసాయనాలు వెదజల్లేందుకు ఉపయోగించే అత్యాధునిక డ్రోన్ ప్రదర్శనలను పరిశీలించారు. వికసిత్ సంకల్ప యాత్ర ఐఈసీ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించారు.. అనంతరం గవర్నర్ మాట్లాడారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రజల సంతృప్తిస్థాయిని పెంచే ప్రధాన ఉద్దేశనయంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర దేశవ్యాపనతంగా అన్ని గ్రామ పంచాయతీలు, నగర పంచాయతీలు , పట్టణ స్థానిక సంస్థల్లో ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించేలా నిర్వహించటం జరుగుతోందన్నారు. అర్హత ఉండి పథకాల ప్రయోజనాలు పొందని వారికి లబ్దిని అందించటం, పథకాల గురించి వివరించటం, యాత్ర సమయంలో గుర్తించిన అర్హులకు పథకాలు అమలుకు నమోదు చేయటం ప్రధాన లక్ష్యాలని తెలిపారు. భారత ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి, గ్రామీణ, పట్టణ నగరపాంతాల్లో నివసించే ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలను సంతృప్తి స్థాయిలో అమలు చేస్తోందన్నారు. భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని ప్రధాన కార్యక్రామల్లో పేదకుటుంబాలకు ఉచిత ఆరోగ్య సంరక్షణకు సంవత్సరానికి రూ. 5లక్షలు ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా అందిస్తోందన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన,అర్బన్ హౌసింగ్‌స్కీమ్, స్వచ్ఛభారత్ ≫2

## వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

### ఇక్కడికి ప్రభుత్వ కార్యాలయాల తరలింపు ఎందుకు వద్దంటున్నారు?

### మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్న

**విశాఖపట్నం, నవంబరు 24, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్ర ప్రాంతం ఈ రాష్ట్రంలో లేదా? ఈ ప్రాంతం అభివృద్ధి చెందాల్సిన అవసరం లేదా అని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ అన్నారు. శుక్రవారం సర్క్యూట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం పై ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారు. గ్రాఫిక్స్‌లో చూసిన అమరావతిలోనే ప్రభుత్వం ఉండాలా? అని ప్రశ్నించారు. సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నుంచైనా పరిపాలించవచ్చు ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించడం సరికాదు విశాఖ పట్నం ఎంతో శక్తివంతమైన నగరం నగరానికి ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉంది ఎగ్జిక్యూటివ్ క్యాపలిటల్ వల్ల ఇక్కడ ఎంతో పురోగతి ఉందని మంత్రి సృష్టీకరించారు. పొలిటికల్ టూరిస్టులుగా చంద్రబాబు ఆయన పుత్రులు ప్రభుత్వ నిర్ణయాన్ని అదే పనిగా తప్పుపడుతున్నారు. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌ను ప్రజలు హర్షిస్తున్నారు. ఇకనైనా చంద్రబాబు వాస్తవాలు గుర్తించాలి



అని వైఖరి మార్చుకోవాలని కోరారు.

**ఎందుకంత అక్కసు?:** విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపునకు సంబందించి నిన్న ప్రభుత్వం జీఓ జారీ చేసింది శాఖలకు నగరంలో భవనాల కేటాయింపును అందులో వివరించారు. దీనిపై ఉత్తరాంధ్రబిడ్డగా ఈ ప్రాంత ≫2

## రెండు ఘోర ప్రమాదాల్లో

### ఏడుగురు మృతి

**తిరుపతి జిల్లాలో కాలేజీ బస్సు-కారు ఢీ: నలుగురు దుర్మరణం**

**మరొక మహిళ పరిస్థితి విషమం, 10మంది విద్యార్థులకు గాయాలు**



కాలేజీ బస్సు-కారు ఢీకొన్న దృశ్యం

**నారాయణవనం(తిరుపతి జిల్లా), నవంబర్ 24 ప్రభాతవార్త :**తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని పుత్తూరు-చెన్నై జాతీయ రహదారిలోని నారాయణవనం మండలం స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పుత్తూరు నుంచి పిచ్చాటూరు వైపుగా వెలుతున్న పుత్తూరు డిగ్రీ కళాశాలకు సంబందించిన బస్సు, చెన్నై నుంచి పుత్తూరు మండలం పరమేశ్వరమంగళం గ్రామానికి చెందిన రమేష్‌నాయుడుతో పాటు కుటుంబసభ్యులు ప్రయాణిస్తున్న కారు ఢీకొనడంతో కారులోని నలుగురు అక్కడక్కడే దుర్మరణం చెందారు. కారులోని మరో మహిళలకు తీవ్రగాయాలు ఏర్పడింది. ఈ ఘనటలో కాలేజీ బస్సులో ప్రయాణిస్తున్న ≫2

### కావలి జాతీయ రహదారిపై మరో ముగ్గురు దుర్మరణం

**కావలి(నెల్లూరు), నవంబరు 24 ప్రభాతవార్త:** తిరుమల వెంకన్న దర్శనం చేసుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి రూరల్‌మండలం రుద్రకోట సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. విజయవాడకు చెందిన వస్త్రవ్యాపారి ≫2



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన కారు





శుక్రవారం పాలకొండ మండలం చినమంగళాపురంలో జరిగిన సాధికారిత సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం రాజన్న దొర. బస్సు యాత్రలో పాల్గొన్న అశేష జనసందోహం

# అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

- బడుగు, బలహీనవర్గాలకు అనేక పథకాలు
- అగ్రవర్ణపేదల సంక్షేమానికీ ప్రాధాన్యం
- పాలకొండ ప్రజాసాధికారత యాత్రలో డిప్యూటీ సిఎం రాజన్న దొర

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి అమలుచేయలేని పథకాలు అవలంభించి తమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రజాహృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, పేద, గిరిజన, బడుగు బలహీన వర్గాలు, అగ్రవర్ణాల పేదలకు కూడా సమ న్యాయం, సామాజిక న్యాయం చేశారని గిరిజన శాఖామాత్యులు, డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర వ్యాఖ్యానించారు. పాలకొండ మండలం చినమంగళాపురంలో శుక్రవారం సామాజిక సాధికారత యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర పాలకొండ ఎంఎల్ఎ విశ్వసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అతిధిగా వ్యవహరించిన రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటీ సిఎం పీడిక రాజన్న దొర మాట్లాడుతూ నిరుపేద బడుగు, బలహీన వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే చెల్లిందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పార్టీలతో విబేధం లేకుండా సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారన్నారు. దేశంలో ఎక్కడా చేయలేని సంక్షేమాలను అమలు చేసి ఎటువంటి అవినీతి జరగకుండా నేరుగా నిరుపేదలకు బ్యాంకు అకౌంట్లలో జమచేసే విధానం అమలు చేశారన్నారు. గత ప్రభుత్వంతో సరిపోల్చుకోవాలన్నారు. గత టిడిపి ప్రభుత్వం ≫2

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

### కేంద్ర కేబినెట్ కార్యదర్శికి ప్రధాని మోడీ ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్24:** ఎస్సీ రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ కేంద్ర కేబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా,ఇతర అధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఎన్నికల నేపథ్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎంర్‌పిఎస్) నిర్వహించిన సభలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌కు సంబంధించి త్వరలో ఓ కమిటీ ఏర్పాటు ≫2



శుక్రవారం న్యూఢిల్లీలోని జాతీయవార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న బ్రిటన్ రక్షణమంత్రి కార్యదర్శి డేవిడ్ విలియమ్స్

# విచారణ 29కి వాయిదా

కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని వాదించారు. ఇరుపక్షాల వాదనను విన్న తరువాత హైకోర్టు ధర్మాసనం కేసును ఈ నెల 29కి వాయిదా వేసింది. ఆయనపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. సీఐడీ ఆపాదించిన మరో కేసు ఇసుక కుంభకోణంలో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ గురువారం జరిగింది. ఈ కేసు తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది. ఈ కేసులో చంద్రబాబు ప్రభుత్వ హయంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి ఆయన విధానాల కారణంగా తీవ్ర నష్టం జరిగిందని సీఐడీ ఆరోపించారు. చంద్రబాబు తన అనుచరులకు, పార్టీ నేతలకు ఇసుకలో భారీగా సంపాదించుకునేందుకు అవకాశం కల్పించారని ఆరోపించారు.

# ఎస్సీ వర్గీకరణపై త్వరగా కమిటీ

చేయనున్నట్లు ప్రకటించారు. రిజర్వేషన్ల ఫలాలు తమకు అందడం లేదంటూ ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాల నుంచి చేస్తున్న ప్రతి పోరాటంలో బిజెపి వారికిఅండగా నిలిచిందని మోదీ చెప్పారు. ఈ అన్యాయానికి వీలైనంత త్వరగా ముగింపు పలికేందుకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఎస్సీలకు సాధికారత కల్పించడానికి సాధ్యమైన అన్నిమార్గాలను అనుసరించే కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో త్వరగా కమిటీని ఏర్పాటు చేయాలని అధికారులకు ప్రధాని సూచించినట్లు తెలుస్తోంది.

## బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎకె గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం తనిఖీలు

**హైదరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో గల విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో శుక్రవారం రాత్రి ఎన్నికల సంఘం అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. గోయల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచి వుంచారని అందిన సమాచారం మేరకు పోలీసుల సహాయంతో ఎన్నికల సంఘం అధికారులు ఈ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా గోయల్ ఇంటి బయట జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవిల నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళనకు దిగడంతో పాటు ఇం ట్లోకి చొచ్చుకు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో గోయల్ ఇంటి వద్ద కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న వేళ అక్రమ నగదు తరలింపు విషయంలో, డబ్బులు దాచివుంచిన అంశంలో పోలీసులతో పాటు ఎన్నికల సంఘం అధికారులు తీవ్రంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకచోట్ల దాడులు, సోదాలు చేసిన పోలీసులు 600 కోట్ల రూపాయల నగదు, నగలు, ఇతర విలువైన వస్తువులను జప్తు చేశారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 22లో వుంటున్న విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ మాజీ సలహాదారు ఎ.కె గో యల్ ఇంట్లో బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు దాచివుంచారని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. ఇదే సమయంలో ఇందులో నిజం వుందని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రాత్రి ఏడు గంటల ప్రాంతంలో ఎన్నికల సంఘం అధికారులు టాస్క్‌ఫోర్స్, శాంతి భద్రతల పోలీసులతో కలిసి సర్చ్ వారంట్‌తో ఆకస్మికంగా తనిఖీలు చేబట్టారు.

# కేన్సర్ పరీక్షలు

పథకం పరిధిలో క్యాన్సర్ వైద్యసేవలతో పాటుగా కుష్టు వ్యాధిగ్రస్తులకు,బోదకాలు వారికి నెలవారి సామాజిక పెన్షన్‌ను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చర్యలు చేపట్టారు.ఆ దిశలో కార్యచరణను ఆరంభించారు. వీరికి ప్రభుత్వం నెలకు రూ.మూడువేలు నుంచి ఐయిదువేల వరకు పెన్షనుగా అందిస్తోంది.డయాలసిస్ బాధితులకు రూ.10వేల వరకు పెన్షన్ ఇచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ఇదే సందర్భంలో ప్రభుత్వం బోన్‌మారోవంటి శస్త్ర చికిత్సలను ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది.పిల్లల్లో కన్పిస్తున్న అనేక క్యాన్సర్ సమస్యలను నియంత్రించే క్రమంలో రక్తశాల సంఖ్యను గణనీయంగా పెంచే దిశలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది.పిల్లల్లో క్యాన్సర్‌ను నియంత్రించేందుకు వీలుగా బోధనాస్పత్రుల్లో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పెంచుతుంది.అవసరమైన బెడ్ల వారికి పోషకులు వలతో కూడిన ఆహారాన్ని ఇస్తూ వైద్యసేవలను విస్తృతం చేయాలనే దిశలోను ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది.కేసీనం ప్రతిజిల్లా స్థాయి ఆస్పత్రులలోను.జీజీహెచ్‌లోను ఒక ఆంకాలజీ వైద్యనిపుణుడు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నిర్ణయించింది.వీటితో పాటు కేంద్ర ఆరోగ్యమిషన్ సహకారంతో క్యాన్సర్ తీవ్ర స్థాయిలో ఉండి మంచానికి పరిమితమైన వారికి, వృద్ధులకు జిల్లా,ఆపేస్థాయి ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా పాలియేటివ్ వార్డులను ఏర్పాటు చేస్తారు. ఇక్కడి వ్యాధిగ్రస్తులకు జనరల్ ఫిజీషియన్స్‌ద్వారా వైద్యం అందిస్తారు.క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అవసరమైన అన్ని చికిత్సలను అందించేందుకు వీలుగా మొత్తం వైద్య వ్యవస్థలో మౌలికమైన మార్పులను చేపట్టాలని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్యఆరోగ్యశాఖ అధికారులతో పలు పర్యాయాలు నిర్వహించిన క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు అపరిమిత వైద్య సేవలను అందించాలని ఆదేశించారు..ప్రతి కమ్యూనిటీ.ఏరియా.జిల్లా ఆస్పత్రుల్లో క్యాన్సర్ స్క్రీనింగ్‌ను అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ముఖ్యమంత్రి జగన్ తన ఆదేశాల్లో స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వెల్లడించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ తదనుగుణంగా కార్యచరణను చేపట్టింది. మెడికల్ అంకాలజీ(క్యాన్సర్‌కు మందులవరమైన చికిత్స)ను అందించే విభాగం(లో 26 వైద్యసేవలను అదనంగా అందుబాటులోకి తీసుకుని వచ్చారు.రేడియేషన్ విభాగంలో అదనంగా రెండు సేవలను,సర్జికల్ అంకాలజీ(శస్త్రచికిత్స) వరంగా క్యాన్సర్ నివారణకు సేవలు అందించే విభాగం(లో 16 సేవలను విస్తరించారు.

# డిసెంబరు 9నుంచి కులగణన మొదలు

కీలక నిర్ణయంగా తీసుకుందన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపైన తీర్మానం చేసి కేంద్రానికి పంపా మన్నారు. అక్కడనుంచి ఇందుకు అనుకూల స్పందన రాకపోవడంతోను,కులగణనలో జాప్యత ఎక్కువ అవుతుందని గుర్తించామన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వమే కులగణన చేయాలని నిర్ణయించిందన్నారు. 25వేల జనాభా ఉన్న కులాలకు ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు. బీసీ సంక్షేమానికి సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. కులగణన అంశంలో గ్రామ,సచివాలయ వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటామని తెలిపారు. కులగణనలోవిషయంలో ప్రతిఅంశాన్ని ప్రామాణికంగా తీసుకుంటామన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు

అభియాన్ అర్బన్ వంటి పథకాలతో పాటు, జాతీయగ్రామీణ జీవనోపాధి మిషన్ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు, పిఎం స్వానిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు ఆర్థికసాయాన్ని అందించటం, ఇతర కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభరి అధికారి పీయూష్ కుమార్, రాష్ట్ర గ్రామ, వార్డు సచివాలయాలు, హౌసింగ్ ప్రత్యేక ప్రధానకార్యదర్శి అజయ్ జైన్, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, రాజ్యసభసభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ క్రిస్టినా ప్రసంగించారు. అడిషనల్‌ఎస్పీ సుప్రజా, డ్వామా పీడీ వెంకట రామిరెడ్డి, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, సాంఘిక సంక్షేమ శాఖఉపసంచాలకులు మధుసూధనరావు, జిల్లా ఏఓఎస్.వెంకటేశ్వర్లు పలువురుజిల్లా అధికారులు పాల్గొన్నారు.


శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్-యుకె రక్షణ సలహాబృందం సమావేశ దృశ్యం

# రెండు ఘోర ప్రమాదాల్లో ఏడుగురు మృతి

సుమారు 10మంది విద్యార్థులకు స్వల్పగాయాలతో బయటపడ్డారు. ఈ ఘనటకు సంబందించి పూర్తి వివరాలు ఇలా వున్నాయి. పుత్తూరు మండలం పరమేశ్వరమం గళం గ్రామానికి చెందిన వి రమేష్‌నాయుడు కుటుంబసభ్యులు శుక్రవారం ఉదయం చెన్నైలోని బందువుల వివాహానికి సంబందించి పెళ్లి పత్రికలు కొట్టడానికి బయలుదేరి వెళ్లారు. సాయంత్రం తిరుగు ప్రయాణంలో సరిగ్గా 5.30గంటల ప్రాంతంలో నారాయణ వనం పోలీస్‌స్టేషన్ సమీపంలోకి రాగానే పుత్తూరు శ్రీవిద్య డిగ్రీ కళాశాలకు చెందిన కాలేజీ బస్సు ఢీకొనడంతో కారులోని వి. రమేష్‌నాయుడు (63), అతని భార్య వి.పుష్ప(62), కుమార్తె ఎస్ భాను(52), వి వనజాక్షమ్మ(65)లు అక్కడకక్కడే మృతి చెందారు. ఇదే కారులో ప్రయాణించిన రమేష్‌నాయుడు బందువు అయిన శివమ్మ(69)కి తీవ్రగాయాలు ఏర్పడడంతో పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందించిన తర్వాత మెరుగైన వైద్యసేవల కోసం ఆమె తరలించారు. ఇదే ఘటనలో శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు మౌనిక, సంతోష్, అబినయ్‌లతో పాటు మరో కొంత మంది విద్యార్థులకు స్వల్పగాయాలు ఏర్పడినది. గాయపడ్డ విద్యార్థులు కొంతమంది పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలను అందుకున్నారు. స్థానిక పోలీసులు జరిగిన ప్రమాదానికి సంబందించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కావలి జాతీయ రహదారిపై

బైసాని జీవన్ కుమార్ రెండు కార్లలో తిరుమల దర్శనానికి వెళ్లారు. జీవన్ కుమారుడు వివాహం కావడంతో దైవదర్శనానికి వెళ్లారు. పెళ్లికొడుకు, పెళ్లికూతురు ఒక కారులో, కుటుంబ సభ్యులు మరో కారులో విజయవాడకు వెళ్తున్నారు. మార్గమ ధ్యంలోని కావలి జాతీయ రహదారిపై రుద్రకోట సమీపంలో రోడ్డు దాటుతున్న మద్దూరుపాడుకు చెందిన కనకమెట్ల సుబ్బమ్మ(60)ను బైసాని జీవన్‌కుమార్ కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అతివేగంగా వెళ్తున్న ఈ కారు లారీని ఢీకొట్టింది. కారు నుజ్జునుజ్జు అయింది. ఈ సంఘటనలో బైసాని జీవన్‌కుమార్(55), మహంకాళి సునీత (50)లు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న బైసాని నీలిమ,మహంకాళి లక్ష్మీనరసింహారావులు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. పెళ్లి కూతురు, పెళ్లి కుమారుడు పయనిస్తున్న కారు ముందుగా వెళ్లిపోవడంతో వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. రూరల్ ఎస్ఐ సుమన్,పోలీస్ సిబ్బంది సంఘటన ప్రదేశానికి తరలివెళ్లారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వైజాగ్ మీకు చేసిన అన్యాయం ఏమిటి?

ప్రజలందరి తరపున సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అయితే దీనిపై ఎల్లో మీడియా మాత్రం నిన్నటి నుంచి విషం కక్కుతోంది ఉత్తరాంధ్ర అసలు ఈ రాష్ట్రంలో లేనట్లు, ఈ ప్రాంతంపై అక్కసు వెళ్లగక్కుతోంది. రాష్ట్రానికి పొలిటికల్ టూరిస్టుగా వచ్చి పోతున్న చంద్రబాబు కానీ ఆయన కుమారుడు కానీ దత్తపుత్రుడు కానీ, టీడీపీ అనుకూల మీడియా కానీ అందరూ ఈ ప్రాంతానికి ప్రభుత్వ కార్యాలయాలు ఎలా తరలిస్తారని బాధ పడుతున్నారు. ఈ ప్రాంతంపై కోపం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు రాజమండ్రి జైలులో ఉన్నప్పుడు తప్ప ఈ నాలుగున్నర ఏళ్లలో ఏనాడైనా 50రోజుల రాష్ట్రంలో ఉన్నారా? అదే కదా మీ భయం? చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కానీ ఓడిపోయిన తర్వాత కూడా ఇక్కడ కేవలం గెస్టుగానే ఉన్నారు. తప్ప ఏనాడు ఈ ప్రాంతాన్ని ఓన్ చేసుకోలేదు. ఆయన సొంత ఇల్లు కూడా హైదరాబాద్ లోనే ఉంది ఓడిపోయిన తర్వాత మొత్తం ఆయన అక్కడే ఉంటున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా తీసుకున్న నిర్ణయాన్ని చంద్రబాబుకానీ, ఆయన అనుకూల మీడియా కానీ ఒప్పుకోవడం లేదు. కేవలం గ్రాఫిక్స్ లో చూపిన అమరావతి నుంచే పరిపాలన సాగాలని చంద్రబాబు కోరుకుంటున్నారు ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ విశాఖకు తరలిస్తే అమరావతిలో తమ భూములను విలువ పడిపోతుందని చంద్రబాబు భయం ఆందోళన తమ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నష్టపోతామని భయం. అదే వారిలో బాధ అదే కనిపిస్తోంది.

**ఇక్కడి వారు మిమ్మల్ని క్షమించరు:** ప్రభుత్వ నిర్ణయం వల్ల ఈ ప్రాంతం బాగా వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్ర కూడా బాగు పడుతుందని కానీ శక్తివంతమైన నగరంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని కనీస ఆలోచన చేయడం లేదు ఇది బాధాకరం విశాఖ పేరు ఎత్తినా, అక్కడి నుంచి పరిపాలన చేస్తామని చెప్పినా సరే, ఈ ప్రాంతంపై చంద్రబాబు ఆయన కుమార్డు ఈ ప్రాంతంపై విషం కక్కుతున్నారు. చివరకు ఇదే ప్రాంతానికి చెందిన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు కూడా ప్రభుత్వం నిర్ణయాన్ని తప్పు పట్టడం సరికాదు దీనిని ఇక్కడి ప్రజలు క్షమించరు. సీఎం నిర్ణయం ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేస్తుంది. అయినా వారు వ్యతిరేకించడంఏమాత్రం సరికాదు నిజానికి ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడి ప్రజలంతా ఆమో దిస్తున్నారు. అయినా ఇక్కడ విశాఖలో కార్యాలయాలు ఎలా పెడతారని ప్రధాన విపక్షం ప్రశ్నిస్తోంది.

**ప్రశ్నంచే వాక్కు మీకు లేదా:** మీ మాదిరగా జగన్ హైదరాబాద్ లో ఉండడం లేదు కదా? రాష్ట్రంలోనే ఉంటున్నారు. విజయవాడ నుంచి విశాఖ వస్తామని చెబుతున్నారు. కాబట్టి ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించే హక్కు మీకు లేదా సీఎం ఎక్కడి నుంచైనా పరిపాలించవచ్చు దాన్ని ఆపే శక్తి ఎవరికి లేదు. దీన్ని అందరూ గుర్తించాలి కాబట్టి ఎల్లో మీడియాలో దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. నిజానికి ఉత్తరాంధ్రతో పాటు ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాలకు విశాఖ సెంటర్ హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో విశాఖ కు గుర్తింపు ఉంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైయస్సార్ విశాఖను ఎంతో అభివృద్ధి చేశారు.

**అవి ప్రభుత్వ భవనాలు తప్పేమిటి:** నగరంలోని మిలేనియం టవర్స్‌లో ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు కేటాయిస్తే అక్కడ ఐటీ పరిశ్రమలు రావని రాయడం దారుణం అది 2లక్షల చదరపు అడుగుల్లో కట్టిన భవనం అది ప్రభుత్వానిది అక్కడ ప్రభుత్వ కారా ్యలయాలు పెడితే తప్పేమిటి? ప్రభుత్వ నిర్ణయం వల్ల, విశాఖకు ఐటీ పరిశ్రమల రావా? ఏమిటా రాతలు? విశాఖ మీకు ఏం అన్యాయం చేసింది? ఎందుకా విమర్శలు అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. మీరు మాత్రం అదే పనిగా విషం చిమ్ముతున్నారు.

**వాటిని మేనిఫెస్టోలో పెట్టగలరా?** ప్రజలకు మరింత చేరువలో సేవలందించేందుకు గ్రామ వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశాం పరిపాలన సౌలభ్యం కోసం 13జిల్లాలను 26జిల్లాలు చేశాం దానికి అనుగుణంగా అధికారులు పెరిగారు దీనివల్ల ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైంది. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలంతా స్వాగతిస్తున్నారు. ఇకనైనా వాస్తవాలు గుర్తించండి 72గంటల్లోనే ఆదుకున్నాం: ఎక్కడ ఏం జిరిగినా వేగంగా స్పందిస్తున్నాం ఇక్కడ ఫిషింగ హార్బర్‌లో బోట్లు తగలబడితే మూడు రోజుల్లోనే చొరవ చూపి దాదాపు రూ. 7.5కోట్లు ఇచ్చాం దాదాపు 49మంది పడవల యజమానులు, వాటిపై ఆధారపడిన మరో 450మందికి కూడా ఆర్థిక సాయం చేశాం.

**మత్స్యకారులకు భరోసా అండ:** ఇవాళ దత్తపుత్రుడు వస్తున్నాడు ఆయన రూ. 50వేలు ఇస్తాడట, మళ్లీ టీడీపీ వారొచ్చి లక్ష ఇస్తారట నిజానికి బోట్లు తగలబడితే పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అండగా నిలబడిన సీఎం వారు ఊహించిన దాని కంటే ఎక్కువగా ఇచ్చారు.

| SINGAM KUIL ORANGE FRIDAY | DrawDate on:24/11/23 |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:214 | DAY - KUIL SERIES Dr No:214 |
| 1st Prize Rs.100000/- 783158 | 1st Prize Rs.100000/- 588589 |
| 2nd Prize Rs.7000/- 42021 | 2nd Prize Rs.7000/- 47427 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00468 23463 29144 36227 48405 | 06329 16676 26039 34616 47035 |
| 61165 61560 72941 78950 93590 | 50397 58606 72226 85869 91814 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0535 1867 3935 5532 5672 6593 6748 | 1379 2752 2910 2935 3099 4315 6408 |
| 7770 7898 9397 | 8041 9143 9797 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0070 1857 3908 4739 6058 6819 7643 | 1056 1237 2056 4340 4846 5687 6787 |
| 8618 8632 9017 | 8128 8342 9304 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 1025 2448 4410 5461 6952 8873 | 0022 1768 3163 4968 6172 7369 8817 |
| 0098 1178 2614 4455 5480 7070 9113 | 0101 1786 3386 5012 6189 7479 8901 |
| 0116 1224 2785 4469 5625 7380 9605 | 0184 1791 3412 5056 6302 7573 8965 |
| 0206 1286 2810 4512 5662 7381 9621 | 0300 1918 3451 5162 6320 7725 8971 |
| 0216 1320 2825 4577 5848 7591 9632 | 0434 1955 3762 5202 6341 7802 8978 |
| 0345 1380 3002 4599 5851 7680 9715 | 0552 1996 3834 5224 6373 7855 9376 |
| 0359 1598 3062 4623 5854 7707 9798 | 0560 2112 3911 5295 6531 7970 9463 |
| 0481 1672 3126 4633 5886 7715 9828 | 0896 2343 3998 5501 6653 8022 9555 |
| 0492 1896 3170 4648 6018 7762 9848 | 0914 2618 4345 5727 6822 8088 9602 |
| 0516 2007 3399 4679 6185 7878 9945 | 1101 2620 4482 5818 7115 8213 9710 |
| 0517 2126 3455 4786 6193 7982 | 1180 2627 4555 5886 7178 8456 |
| 0566 2129 3469 4897 6286 8199 | 1187 2661 4580 5920 7197 8497 |
| 0666 2150 3588 5186 6334 8432 | 1479 2727 4782 5931 7232 8543 |
| 0748 2305 3704 5217 6530 8612 | 1679 2815 4812 6010 7316 8714 |
| 0837 2315 4170 5257 6844 8872 | 1710 2994 4920 6045 7335 8718 |

| ROSA DEAR GOLD FRIDAY | DrawDate on:24/11/23 |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:214 | DAY - DEAR SERIES Dr No:214 |
| 1st Prize Rs.100000/- 772943 | 1st Prize Rs.100000/- 133187 |
| 2nd Prize Rs.7000/- 73599 | 2nd Prize Rs.7000/- 60041 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07838 18878 42747 57176 61830 | 10235 26286 27232 38599 58459 |
| 65717 66618 93076 93631 95525 | 60386 64264 67174 69930 72932 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0863 1271 3072 5449 6433 7856 8001 | 1491 2176 3253 3504 3745 5418 6432 |
| 8558 8786 8864 | 7026 7667 9655 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0338 0721 1798 3619 5691 5951 6502 | 1813 3016 3742 4198 5749 6911 8164 |
| 6717 7528 9757 | 9020 9062 9547 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 1892 3181 4720 6296 7754 9192 | 0004 1769 2961 4603 5895 7557 8897 |
| 0517 1971 3199 4908 6297 7910 9254 | 0316 1810 3009 4639 5990 7634 9088 |
| 0615 2073 3209 4940 6319 7969 9268 | 0343 2047 3239 4668 6083 7647 9307 |
| 0796 2174 3238 4971 6432 8019 9421 | 0368 2083 3370 4845 6223 7864 9395 |
| 0888 2198 3289 5235 6504 8515 9431 | 0540 2100 3376 4923 6393 7892 9464 |
| 0935 2405 3445 5244 6655 8575 9474 | 0665 2219 3379 4974 6480 7898 9544 |
| 0987 2434 3503 5299 6724 8664 9617 | 0688 2232 3390 4986 6633 7941 9574 |
| 1293 2437 3695 5341 7105 8714 9840 | 0816 2349 3438 5379 6877 7989 9613 |
| 1307 2445 3702 5355 7218 8715 9855 | 0867 2417 3757 5405 6967 8194 9637 |
| 1383 2680 4032 5651 7219 8808 9919 | 1119 2424 3803 5417 7007 8219 9714 |
| 1566 2799 4122 5671 7225 8879 | 1283 2573 4019 5420 7201 8352 |
| 1587 2895 4156 5685 7399 8961 | 1445 2661 4233 5428 7203 8408 |
| 1682 2904 4203 5715 7540 9036 | 1451 2744 4373 5455 7336 8585 |
| 1868 2948 4243 5738 7591 9081 | 1618 2810 4435 5753 7353 8742 |
| 1881 3109 4470 5908 7631 9124 | 1726 2868 4474 5772 7476 8761 |

| THANGAM VAIRAM CHARM FRIDAY | DrawDate on:24/11/23 |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:214 | DAY - VAIRAM SERIES Dr No:73 |
| 1st Prize Rs.100000/- 762136 | 1st Prize Rs.50000/- 583682 |
| 2nd Prize Rs.7000/- 79525 | 2nd Prize Rs.7000/- 08180 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20483 22320 25620 27689 58150 | 04329 07409 32767 58407 59627 |
| 70861 89042 94064 97095 97755 | 60103 61094 76359 87906 92248 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0399 3257 3706 4304 6663 6968 9079 | 1569 1701 1868 2652 3092 4076 6569 |
| 9286 9657 9751 | 7359 7923 9205 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0651 2399 2738 3047 3406 4508 5768 | 1188 2406 2910 3477 4342 5475 6620 |
| 5868 7796 7952 | 7104 7961 8748 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0093 2188 3297 5089 6395 7996 9350 | 0197 1681 2489 4293 5544 7264 9178 |
| 0133 2226 3315 5129 6416 8062 9473 | 0327 1682 2574 4557 5676 7547 9192 |
| 0183 2285 3502 5293 6818 8130 9579 | 0826 1695 2616 4567 5688 7550 9232 |
| 0341 2298 3506 5310 6836 8135 9589 | 0870 1742 2718 4711 5962 7600 9271 |
| 0401 2303 4050 5402 7037 8282 9644 | 0989 1847 2949 4712 6142 7664 9486 |
| 0458 2330 4062 5417 7116 8604 9753 | 1005 2022 3058 4821 6160 7867 9502 |
| 0500 2367 4365 5426 7152 8605 9801 | 1073 2036 3163 4940 6422 7933 9669 |
| 0605 2459 4373 5448 7170 8725 9898 | 1202 2045 3378 5014 6428 7964 9764 |
| 0797 2519 4398 5460 7173 8791 9988 | 1207 2101 3665 5064 6437 8049 9883 |
| 1154 2573 4567 5576 7212 9041 9996 | 1239 2116 3795 5067 6469 8188 9918 |
| 1155 3014 4706 5881 7548 9137 | 1276 2140 3847 5104 6500 8196 |
| 1363 3055 4811 5963 7616 9190 | 1281 2159 3956 5117 7050 8334 |
| 1610 3151 4812 6055 7721 9199 | 1421 2285 3960 5200 7087 8454 |
| 1867 3181 5074 6130 7802 9268 | 1568 2290 4181 5400 7143 8493 |
| 1888 3209 5084 6168 7819 9302 | 1677 2302 4194 5424 7185 8997 |

| NALLANERAM MANI CHARM FRIDAY | DrawDate on:24/11/23 |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:214 | DAY - MANI SERIES Dr No:73 |
| 1st Prize Rs.50000/- 829311 | 1st Prize Rs.50000/- 948188 |
| 2nd Prize Rs.7000/- 83668 | 2nd Prize Rs.7000/- 28381 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17719 43227 55221 57412 57732 | 27804 33676 37052 37077 37830 |
| 63556 71764 71998 79876 98779 | 67119 79462 83470 91967 92063 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0506 0890 3601 4737 5310 5759 5951 | 0249 1684 2425 2990 3365 5214 5733 |
| 7015 7043 7070 | 6208 7332 8509 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 1889 2260 2643 4015 4920 6699 | 0056 3411 3526 5212 5587 8212 8376 |
| 7121 7434 9391 | 8724 9760 9849 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0126 1863 3476 5011 6552 7904 9209 | 0145 1671 2881 4430 6349 7582 9153 |
| 0144 1913 3560 5062 6553 7928 9222 | 0236 1743 2887 4518 6433 7683 9245 |
| 0188 2206 3615 5068 6632 7969 9284 | 0272 1810 2962 4700 6580 7904 9246 |
| 0203 2262 3647 5399 6712 8028 9416 | 0287 1917 3161 5018 6596 8195 9288 |
| 0219 2263 3817 5626 7125 8187 9514 | 0424 2081 3327 5022 6630 8306 9317 |
| 0235 2309 3880 5647 7163 8317 9675 | 0453 2100 3392 5027 6768 8429 9333 |
| 0390 2362 4011 5669 7310 8331 9686 | 0631 2145 3396 5092 6773 8545 9469 |
| 0421 2373 4110 5690 7374 8514 9698 | 0685 2148 3456 5137 7006 8582 9498 |
| 0483 2515 4114 5745 7386 8605 9788 | 0765 2186 3553 5285 7073 8597 9657 |
| 0646 2572 4343 5773 7392 8771 9912 | 0811 2195 3588 5480 7096 8712 9775 |
| 1033 2868 4377 5979 7499 9030 | 0913 2407 3640 5551 7211 8837 |
| 1235 2872 4454 6054 7504 9057 | 1226 2438 3771 5755 7300 8920 |
| 1723 3110 4502 6233 7705 9068 | 1289 2572 4053 5966 7323 8940 |
| 1762 3355 4511 6297 7826 9096 | 1565 2714 4324 6186 7326 8966 |
| 1858 3358 4543 6433 7873 9195 | 1656 2804 4427 6339 7547 8998 |

| KUMARAN VISHNU STORM FRIDAY | DrawDate on:24/11/23 |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:214 | DAY - VISHNU SERIES Dr No:214 |
| 1st Prize Rs.50000/- 156300 | 1st Prize Rs.50000/- 768633 |
| 2nd Prize Rs.7000/- 34459 | 2nd Prize Rs.7000/- 57924 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03623 12336 12758 26285 39692 | 05157 11875 40059 50035 55143 |
| 46022 62818 80528 83622 98971 | 72568 81544 86051 86562 97053 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1021 1809 3493 4267 5458 6473 6764 | 0764 3974 4942 5838 6407 6770 6987 |
| 7255 7824 9278 | 7057 9015 9476 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0889 2824 3137 3154 6072 6235 6392 | 0821 2792 3346 3639 6046 7440 7599 |
| 6436 9930 9946 | 7784 7794 7902 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0051 2105 3595 4866 6717 8235 9496 | 0025 1315 2850 4483 5634 6872 8580 |
| 0565 2135 3643 4877 6794 8384 9515 | 0051 1397 2914 4564 5663 7154 8711 |
| 0630 2387 3745 5317 7145 8603 9576 | 0123 1446 2964 4638 5690 7200 8765 |
| 0723 2437 3826 5705 7297 8611 9656 | 0244 1493 2975 4647 5707 7808 8774 |
| 0853 2463 3845 5766 7366 8701 9674 | 0402 1710 3156 4780 5731 7919 8814 |
| 1072 2469 3976 6044 7487 8843 9780 | 0484 1842 3266 4801 5919 8051 8912 |
| 1074 2501 4079 6045 7516 8853 9786 | 0552 1949 3281 4813 5966 8163 9226 |
| 1300 2516 4209 6116 7555 8867 9799 | 0819 1977 3422 4842 6044 8237 9442 |
| 1331 2752 4404 6119 7820 8871 9809 | 0825 1980 3658 5070 6169 8242 9743 |
| 1516 2807 4449 6360 7848 9131 9829 | 0863 2075 3973 5224 6344 8269 9861 |
| 1557 2828 4651 6427 7890 9155 | 0984 2267 4042 5343 6408 8329 |
| 1580 3034 4708 6441 7998 9257 | 1067 2372 4063 5361 6561 8338 |
| 1707 3148 4714 6590 8004 9309 | 1101 2378 4292 5419 6757 8346 |
| 1714 3383 4798 6620 8061 9430 | 1139 2531 4322 5521 6795 8413 |
| 2019 3398 4848 6703 8166 9438 | 1143 2662 4435 5537 6805 8574 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY | DrawDate on:24/11/23 |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:214 | DAY - LION SERIES Dr No:73 |
| 1st Prize Rs.50000/- 638818 | 1st Prize Rs.50000/- 672796 |
| 2nd Prize Rs.7000/- 51317 | 2nd Prize Rs.7000/- 37312 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16337 27573 49352 51767 62581 | 15970 26466 37592 48825 59793 |
| 73168 73798 84241 95424 95881 | 61467 72290 83381 83670 94545 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0149 2566 2639 2677 7291 8516 8728 | 0801 2020 2372 3147 3435 6826 6922 |
| 8807 8808 8966 | 7652 7677 8901 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0390 1383 1995 2925 6748 6831 7207 | 0463 0931 1592 2140 4643 5305 5461 |
| 7383 8171 9222 | 6333 7038 7845 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0123 1569 2817 4792 6497 7508 8864 | 0023 1738 3267 4112 5296 7407 9163 |
| 0182 1589 2934 4831 6558 7591 8968 | 0036 1909 3344 4114 5326 7437 9169 |
| 0300 1759 3057 4925 6587 7687 8998 | 0110 2227 3352 4191 5487 7450 9318 |
| 0461 1812 3139 4927 6588 8157 9369 | 0149 2304 3404 4209 5595 7653 9426 |
| 0496 1858 3285 4973 6604 8197 9590 | 0223 2377 3465 4226 5602 7816 9440 |
| 0612 1966 3364 5109 6723 8214 9659 | 0290 2414 3469 4350 5814 7955 9445 |
| 0657 2178 3388 5628 6768 8251 9798 | 0514 2441 3570 4359 5829 8084 9585 |
| 0971 2301 3422 5656 6799 8377 9829 | 0633 2565 3571 4479 5899 8111 9671 |
| 1019 2311 3455 5823 6951 8378 9832 | 0760 2759 3675 4494 5997 8127 9814 |
| 1088 2413 3740 5870 6985 8441 9834 | 0829 2789 3683 4847 6308 8158 9958 |
| 1229 2636 3821 6028 7066 8487 | 1241 2791 3826 4864 6703 8300 |
| 1249 2658 4281 6077 7125 8560 | 1348 2797 3948 4875 6894 8365 |
| 1424 2768 4400 6363 7146 8646 | 1562 2875 4072 5171 7277 8435 |
| 1433 2773 4611 6421 7180 8661 | 1563 3089 4085 5244 7336 8559 |
| 1443 2799 4740 6489 7365 8707 | 1620 3199 4102 5267 7357 8781 |

# అందరికి సమన్యాయం జగన్ లక్ష్యం

రైతులకు రుణమాఫీ చేస్తామని, మహిళలకు పొదుపు, డ్వాక్రా లోన్లు రుణమాఫీ చేస్తామని చెప్పి కళ్లబొల్లి కబుర్లు చెప్పి మోసం చేశారని, కానీ జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులకు, మహిళలకు ఎటువంటి ప్రయోజనం కలిగిందో ఇప్పటికే తెలిసిందన్నారు కుల, మత, రాజకీయ సంబంధాలు లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేశారన్నారు. అట్టడుగన వున్న బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. తాము చేస్తున్న సామాజిక సాధికారిక యాత్ర అనేది ప్రతి నియోజకవర్గంలో ఎంతో స్పందన లభిస్తుందని ప్రజలు కూడా ఒక జాతరలా, యాత్రలా భావించి తమకు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. టిడిపి ప్రభుత్వం మద్యంపై చేస్తున్న వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. మద్యం బ్రాండ్లు తాము తెచ్చినవి కావని, గత ప్రభుత్వం అమలు చేసినవేనని, తప్పులన్నీ ఆ ప్రభుత్వం చేసి తమపై రుద్ది ప్రజల్లో అభూత కల్పన చేస్తున్నారని విమర్శించారు. బెల్ట్ షాపులను తమ ప్రభుత్వం నిర్మూలించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిరుపేదలకు వివిధ సంక్షేమ పథకాల రూపేనా వారి బ్యాంకు అకౌంట్లకు నేరుగా జమచేసి రుజువు చేసుకున్నామన్నారు. తమ నేత జగన్మోహనరెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను దాదాపు 90 శాతం నెరవేర్చాని, ఇలాంటి ముఖ్యమంత్రి కావాలా లేక బాబు వస్తాడు జాబు ఇస్తాడని అబద్దాలతో చెప్పిన ఇతర ప్రభుత్వం కావాలా నిర్ణయించుకోవాలన్నారు. అనంతరం ఎంఎల్‌సి, విప్ పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల వారికి సంక్షేమ రూపేనా సహాయ సహకాలు చేశామన్నారు. నిరుపేదలకు 1010 కోట్లు రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలు, అలాగే నాన్‌డిబిటి కేడర్‌లో మరో 200 కోట్లు సంక్షేమ రూపేనా జమచేయడం జరిగిందన్నారు. గతంలో ఏ పరిపాలకులు చేయనటువంటి సాహసోపేతర నిర్ణయం ముఖ్యమంత్రి తీసుకున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం గొప్ప విషయమన్నారు. ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో ఒక పండగ ఈ సాధికారిత యాత్ర అన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్ఏ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెల మల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాన్ని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్ఎలు కళావతి, జోగులు ప్రారంభించారు.

## వారం - వర్జ్యం

తేది : 25-11-2023, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
త్రయోదశి సా.5.22, అశ్విని మ.2.55,
వ.ఉ.11.06-12.38,
2) రా.12.11-1.44, దు.సా.6.17-7.02
శుభసమయం ఉ.5.10-5.40 అనురాధ కార్తె
రాహుకాలం మ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** మాట తీరులో కొద్దిపాటి మార్పులను చేయడం వలన అధికంగా లాభపడతారు.

**వృషభం :** సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను స్వీకరిస్తారు.

**మిథునం :** స్వయం ఉపాధి పథకాలకు గాను ప్రభుత్వ సహాయం లభిస్తుంది.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు విస్తృత పరచుకోగలుగుతారు. పెండింగ్ బిల్స్ ఓ దరికి వస్తాయి.

**సింహం :** అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు మెదులుతాయి. ప్రయాణాలు అనుకూలిస్తాయి.

**కన్య :** నిష్ణాతుల నుండి తీసుకునే సూచనల వలన లాభపడతారు. సందర్భోచితంగా వ్యవహరిస్తారు.

**తుల :** మొదట కొంత నిరాశాదిగా పనులు సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

**వృశ్చికం :** సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. సిఫార్సు పత్రాలు చేతికందివస్తాయి.

**ధనుస్సు :** బంధువర్గంతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి. విద్యార్థులకు అనుకూలం.

**మకరం :** క్రయవిక్రయాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి. అధికంగా శ్రమిస్తారు.

**కుంభం :** మీ మాటలకు వక్రభాష్యాలు చెప్పే వారు అధికమవుతారు. వాహన యోగం.

**మీనం :** ఆత్మస్థైర్యం, వ్యక్తిగత విషయాలకన్నా, వృత్తిఉద్యోగాలకు ప్రాముఖ్యత నిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ఎసిబి వలలో ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్

### రూ.40వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఆర్థిక శాఖలో పనిచేస్తున్న ఓ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు . వివరాలిలా ఉన్నాయి. రాష్ట్ర సచివాలయంలోశుక్రవారం ఎసిబి దాడులు కలకలం సృష్టించాయి.. సచివాలయంలోని బస్‌షెల్టర్ వద్ద నాటకీయంగా ఆర్థికశాఖ సెక్షన్ ఆఫీసర్ లంచం తీసుకుంటూ ఎసిబి కళ్లకు చిక్కారు. విదేశీ విద్యోన్నత నిధులు మంజూరుకు సంబంధించిన ఫైలు విషయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఒంటెద్దు నాగభూషణరెడ్డి రూ.40వేలు లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కర్నూలు పట్టణం బలాజీనగర్‌కు చెందిన మహమ్మద్ సదీమ్ హుస్సేన్ కుమారుడు అజంతుల్లా షరీఫ్‌కు విదేశీ విద్య స్కాలర్‌షిప్ మొత్తం విడుదలకు సంబంధించిన ఫైల్‌ను ప్రాసెస్ చేయటానికి గానూ నాగభూషణరెడ్డి లంచం తీసుకుంటూ ఉండగా, ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఈమేరకు కేసు నమోదుచేశారు.

## భక్తులకు 26న కోటి దీపోత్సవ ఆహ్వానాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 24, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో 26న కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవం నిర్వహించనున్నామని, ఈ దీపోత్సవం సాయంత్రం నుండి అమ్మవారి ప్రధానాలయం, ఉపాలయాలు, ఘాట్‌రోడ్డు, కనకదుర్గా నగర్ ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంగణముల్లో అత్యంత వైభవంగా కోటి దీపోత్సవ, 27న సోమవారం ఉదయం ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించబడు తుందని, భక్తకోటి ఈ దీపోత్సవంలో పాల్గొన వలసినదిగా ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్ర కీలాద్రిపై కొలువైన శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కార్తీక సోమవారం సహస్ర మృతిక లింగాలతో ఏకలింగం చేసి ఏకరూపితమైన సహస్ర లింగాలకు చేసి ధూప, దీప నివేదనలు అందించారు.

# సమన్యాయం చేసిన వ్యక్తి జగన్

## సంక్షేమ పథకాల ఆలోచన అనిర్వచనీయం పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

**పాలకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త** పేద, ధనిక నిరుపేద, బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం చేసిన వ్యక్తి వైస్ జగన్మోహన రెడ్డి అని , సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత చూపి, పార్టీలకు అతీతంగా సమన్యాయం చేసిన వ్యక్తిగా కీర్తి గడించారని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పాలకొండ సామాజికి సాధికారిత యాత్రల భాగంగా స్థానిక దుర్గ గుడి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం స్థానిక ఎంఎల్ఎ విశ్వాసరాయి కళావతి అధ్యక్షతన జరిగింది. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు ఎంతో మంది ప్రజలకు నచ్చాయని, అందుకే ప్రతి కార్యక్రమంలో ప్రజలు పట్ట కడుతున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి, నిరుపేతలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి ఎంతో మందికి నేరుగా మధ్యవర్తిత్వలేకుండా ప్రభుత్వ ఫళాలు అందేలా చూసారన్నారు. స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ఇటువంటి ముఖ్యమంత్రి మరలా రారని. ప్రజలు, పేద ప్రజలకోసం ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి వారి అభివృద్ధికి పాటుపడిన సిఎం ఒక్కరే జగన్ అని



సభలో మాట్లాడుతున్న సీదిరి అప్పలరాజు

అభిభాషించారు. పలువురు నాయకులు వైసిపి అభివృద్ధి కోసం పాటు పడ్డారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి వస్తే ప్రజలు మరింత అభివృద్ధిబాటన పడతారన్నారు. కార్యక్రమంలో టిటిడి చైర్మన్, రాష్ట్ర వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి గొట్టేటి మాధవి, పార్వతీపురం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్, ఎంఎల్‌సి పి.సురేష్‌బాబు, రాజాం ఎంఎల్‌ఎ కంబాల జోగులు, సాంఘిక సంక్షేమం తరుపున ఎం.నాగార్జున, జిసిసి చైర్మన్ భోభాస్వాతిరాణి, డిసిఎంఎస్ చైర్మన్ గొండు క్రిష్ణమూర్తి, స్థానిక నాయకులు ఎంపిపి బొమ్మాళి భాను, వైస్ ఎంపిపిలు కనపాక సూర్య ప్రకాష్, వాకముడి అనిల్, పట్టణ అధ్యక్షులు వెలమల మన్మధరావు, సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావు, మంగళవాపురం వైసిపి నాయకులు బంకి లక్ష్మణమూర్తి, సర్పంచ్ గోగుల, పాలకొండ కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం సుమారు 200 మంది కార్యకర్తలు, అభిమానులు బైక్ ర్యాలీగా మంగళవాపురం నుండి పాలకొండ వరకు నిర్వహించారు. జైజగన్, జైజై జగన్ అంటూ నినదాలు చేస్తూ పాలకొండను మారుమ్రోగించారు. అనంతరం మంగళాపురంలో నూతనంగా నిర్మాణం చేసిన రైతు భరోసా కేంద్రాన్ని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర, ఎంఎల్‌సి విక్రాంత్, ఎంఎల్ఎలు కళావతి, జోగులు ప్రారంభించారు.

## నరేంద్ర బెయిల్ విషయం కోర్టు విచారణలో ఉండగానే అరెస్టు కోసం పోలీసుల వెంపర్లాట ఎందుకో?

### - మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నేతలపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులకు పాల్పడుతూ, కొందరు పోలీసు అధికారులు విచ్చలవిడిగా బరితెగిస్తున్నారని, అందుకు ప్రధాన కారణం జగన్‌రెడ్డే అని టిడిపి సీనియర్ నేత అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ధ్వజమెత్తారు. జగన్ తాయిలాలు, బెదిరింపులకు భయపడి కొందరు పోలీసులు చట్టాలను తుంగలో తొక్కుతూ మితిమీరిన స్వామిభక్తితో ప్రవర్తిస్తూ,, సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని మాణిక్యరావు అన్నారు. శుక్రవారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి తన స్వార్థం కోసం పోలీసులను, అధికారులను వాడుకుని వదిలేస్తారనే వాస్తవాన్ని రెచ్చిపోతున్న కొందరు పోలీసు అధికారులు గ్రహించాలన్నారు.. పోలీసుశాఖతో తెలుగుదేశం పార్టీకి, ఆపార్టీ నేతలకు ఎలాంటి రాజకీయ వైరుధ్యాలు లేవన్నారు.. ఎపి పోలీసు శాఖ, దాని అనుబంధ విభాగాల్లోని కొందరు అధికారులు, కొద్దిమంది సిబ్బంది బరితెగించి ఎందుకు వ్యవహరిస్తున్నారన్నదే తమ ప్రశ్న అన్నారు. టిడిపి ప్రభుత్వంలో రౌడీయిజం, ఫ్యాక్షనిజం, గూండాయిజం, సంఘవిద్రోహ శక్తుల కట్టడిలో సమర్థవంతంగా వ్యవహరించి, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజారక్షణలో దేశస్థాయిలో ప్రశంసలు పొందిన ఎపి పోలీసుశాఖ నేడు ఇలా దిగజారిపోవటానికి కారణం ముమ్మాటికీ జగన్‌రెడ్డే అని పేర్కొన్నారు. తన స్వార్థం కోసం, తన పనులు చక్కబెట్టుకోవటానికి జగన్‌రెడ్డి పోలీసుల్ని , ఇతర అధికారులను బాగా వాడుకుని తర్వాత విసిరి అవతల పడేస్తారనే వాస్తవాన్ని ఇపుడు రెచ్చిపోయి పనిచేస్తున్న పోలీసులు గుర్తించాలన్నారు. గతంలో డిజిపిగా ఉన్న గౌతమ్ సవాంగ్‌ను చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఎల్‌వి సుబ్రహ్మణ్యంను, గతంలో సిఐడి బాస్‌గా వెలగబెట్టిన సునీల్‌కుమార్ పరిస్థితి ఇపుడెలా ఉందో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు.. శాంతి భద్రతలు, ప్రజారక్షణలో విఫలమై, ప్రతిపక్ష నేతలు, ప్రజలపై తప్పుడు కేసులకు సమాధానం చెప్పుకోవటానికి కొందరు పోలీసు అధికారులు చేతులు కట్టుకుని కోర్టుల్లో



కూడ నిలబడ్డారని అన్నారు. పోలీసులు ఆయన అరెస్టు కోసం వెంపర్లాడాల్సిన అవసరం ఏమొచ్చింది? తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అరెస్టు కోసమని పోలీసులు నేడు పరిధి దాటి వ్యవహరించారని తప్పుబట్టారు. నరేంద్రను అరెస్టు చేయటానికి పోలీసులు ప్రొక్లెయిన్లు తీసుకుని మరీ సంగండెయిరీ ప్రధాన కార్యాలయం వద్ద శుక్రవారం వీరంగం చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

## హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్‌పై అంతర్జాతీయ సదస్సు



అంతర్జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ ,రెక్టార్, డాక్టర్ నాగరాజులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు24, ప్రభాతవార్త:** వర్సిటీలోని ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం యూజిసి సహకారంతో ' ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ ' అనే అంశంపై వచ్చేఏడాది మార్చి15,16,17 తేదీల్లో అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ బట్టు నాగరాజు తెలిపారు. ఈమేరకు శుక్రవారం సదస్సు పోస్టర్‌ను వర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుతం అంతర్జాతీయంగా, దేశంలోనూ వైద్య రంగంలో విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిని అధ్యయనం చేస్తూ వైద్య, ఆరోగ్య రంగాల్లో పరిశోధన, ఆసుపత్రుల నిర్వహణలో యాజమాన్య పాత్ర, మార్పులు-అవకాశాలుపై సదస్సులో విస్తృతంగా చర్చ జరుగనుందన్నారు.

ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి ప్రముఖవైద్య నిపుణులు, పరిశోధకులు, ఫార్మాసూటికల్ రంగ నిపుణులు, వివిధ కార్పోరేట్ హాస్పటల్స్ నిర్వాహకులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, విభాగం అధ్యాపకులు డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ చుండి ప్రసాద్, డాక్టర్ సాధిఖ్, డాక్టర్ బి. శ్రీధర్ రెడ్డి, జి. డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 'అనకొండ' అవినీతి బాగోతం బహిర్గతం

### కోర్టు నోటీసులపై స్పందించే ధైర్యం జగన్‌కు ఉందా?

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు వెనకేసుకున్న జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక మరో రూ.2లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.. జగన్ తన సహ నిందితులకు లక్షల కోట్లు ప్రభుత్వ సొమ్ము దోచిపెడుతున్న విషయం ఒకొక్కక్కటీ బట్టబయలవుతున్నాయని అన్నారు. కలుగులోంచి ఎలుకలు బయటకొచ్చినట్టు... జగన్‌రెడినడ అవినీతి కార్యక్రమాలు ఒక్కొక్కటీనేడు కోర్టు ఆదేశాలతో బయటకొస్తోందన్నారు. మైకు దొరికితే చాలు.. నీతులు వల్లించే జగన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల,పెద్దిరెడ్డి, వాసుదేవరెడ్డి సహా 41 మందికి కోర్టు నోటీసులు ఇవ్వటంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ప్రభుత్వ ప్రకటనలన్నీ ఏకపక్షంగా జగన్‌రెడ్డి పత్రికకు కట్టబెట్టారన్నారు. ప్రభుత్వ పనుల కోసం సిమెంట్ సరఫరాకాంట్రాక్టుల్ని భారతి సిమెంట్స్, దాల్మియా సిమెంట్స్, పెన్నా సిమెంట్స్‌కు ఇచ్చారన్నారు. 104, 108 అంబులెన్సుల నిర్వహణ బాధ్యతలు, రామాయపట్నం, కాకినాడ పోర్టుల్ని తన అవినీతి కేసుల్లోని అరబిందోకు ఇచ్చారన్నారు.. ఇలా జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ..తీసుకున్న నిర్ణయాలన్నీ క్విడ్ ప్రోక్షో-2లో భాగమేనని హైకోర్టు నోటీసులతో బహిర్గతమైందన్నారు. శుభం పలికే బల్లి..కుడితలో పడి చచ్చినట్టు.. నోరు తెరిస్తే పచ్చి అబద్ధాలు వల్లించే జగన్‌ముఠా నేడు కోర్టు ఆదేశాలతో కుడితిలో పడ్డ ఎలుకలా తయారైందన్నారు. తన బినామీలకు, తన అవినీతి సహ నిందితులకు ప్రభుత్వ ఆస్తులు ధారాదత్తం చేస్తూ అడ్డంగా దొరికిపోయారన్నారు. జగన్‌రెడ్డి చేసిన పాపాలన్నీ ఇప్పటిఏ బట్టబయలయ్యాయని, త్వరలోనే మిగిలిన నిజాలన్నీ బయటకొచ్చి అటు నుంచి తీహార్ జైలుకు పోవటం తథ్యమని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.



మీడియా సమావేశంలో మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం

## ఇటు ప్రజల ఛీత్కారాలు, అటు కోర్టు నోటీసులు జగన్ అండ్ కో బెంబేలు

### - మీడియా సమావేశంలో టిడిపి సీనియర్ నేతలు మొహమ్మద్ షరీఫ్, పరసా రత్నం

**అమరావతి, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రస్తుతం జగన్‌రెడ్డి పరిస్థితి కుడితిలో పడిన ఎలుకలా తయారైందని, ఒకవైపు ప్రజల ఛీత్కారాలు మరోవైపు వెంటాడుతున్న తన అవినీతి కేసులతో సిఎం స్థానంలో ఉండీ భయంభయంగా నిద్రలేని రాత్రుళ్లతో నరకయాతన అనుభవిస్తున్నారని, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసన మండలి మాజీ చైర్మన్ మొహమ్మద్ షరీఫ్, మాజీ మంత్రి పరసా రత్నం పేర్కొన్నారు . శుక్రవారం తెదేపా జాతీయ కార్యాయలంలోమీడియా సమావేశంలో సంయుక్తంగా మాట్లాడారు. జగన్ కేసులకు సంబంధించి తాజాగా వచ్చిన కోర్టు నోటీసులతో జగన్‌రెడ్డి అండ్ కో బెంబేలెత్తుతున్నారని అన్నారు. గతంలోతండ్రి అధికారంతో లక్షల కోట్ల ప్రజల సొమ్మును కొల్లగొట్టిన జగన్‌రరెడ్డి , సిబిఐ, ఈడీ విభాగాల దర్యాప్తులో దోషిగా నిరూపించబడి, 16నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయటకు వచ్చారన్నారు. తన తప్పుల్ని , అవినీతిని కప్పి పుచ్చుకోవటానికి తగుదునమ్మా అంటూ ప్రజల్లోకి వచ్చి. ఒక్కచాన్స్ అని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు.

నాలుగున్నరేళ్ల పాలనలో తన సహచరులు, గతంలో తనదోపిడీకి సహ కరించిన వారితో కలిసి దాదాపు రూ.2లక్షల కోట్లకు పైగా ప్రజల సొమ్మును కొల్లగొట్టారన్నారు. తెలం గాణ హైకోర్టు తనతోపాటు,తన సహచరులు దోపిడీ భాగస్వాములైన 41 మందికి ఇచ్చిన నోటీ సులపై జగన్‌రెడ్డి నోరు విప్పాలన్నారు.

## వన్యప్రాణుల వేటగాళ్లు హాల్చల్!

### నాటు తుపాకులు, కారు స్వాధీనం - ఫారెస్ట్ అధికారుల అదుపులో వేటగాళ్లు - నిందితులను తప్పించేందుకు రంగంలో దిగిన ప్రజాప్రతినిధులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 24, ప్రభాతవార్త :** గోకవరం అటవీ ప్రాంతంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో వన్యప్రాణుల వేటగాళ్ల హాల్చల్ చేశారు. ఎర్రపాలెం గ్రామ సమీపంలో రెండు షూటింగ్ రైఫిల్స్‌తో వన్యప్రాణులను వేటాడుతున్న ముగ్గురిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి రెండు రెండు షూటింగ్ రైఫిల్స్ తుపాకులతో పాటు నల్లరంగు ఫోర్డ్ ఎండీవర్ ఏపి39 ఎఫ్ డబ్ల్యూ 1 నెంబరు కారుని స్వాధీనం చేసుకుని, గురువారం తెల్లవారుజామున రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయానికి తరలించారు. నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న కారులో అడవి పంది లేదా జింక మాంసంను గుర్తి ంచినట్లు సమాచారం. నిందితుల్లో ఒకరు రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌గా పనిచేస్తున్న నేషనల్ షూటింగ్ క్రీడాకారుడు ప్రవీణ్, అతని స్నేహితులు సాయి, కరుణాకర్‌లు ఉన్నట్లు సమాచారం. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకూ రాజమహేంద్రవరం ప్రాంతీయ అటవీ సంరక్షణ అధికారి కార్యాలయంలో నిందితులపై కేసు నమోదు కాకుండా అటవీశాఖ అధికారులపై ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లు తేవడంతో ఫారెస్ట్ అధికారులు వెనక్కు తగ్గారని తెలుస్తోంది. మీడియాకు సమాచారం ఇవ్వకుండా గోప్యంగా ఆరు లక్షలకు నిందితులతో బేరసారాలు జరిపినటు తెలుస్తోంది. తీవ్రమైన కేసుగా పరిగణించే వన్యప్రాణులను వేట కేసును నామమాత్రపు పూచికత్తుతో వదిలేశారంటూ అటవీశాఖ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలస్యంగా వెలుగు చూసిన ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నత స్థాయి అధికారులు ఏవిధమైన చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# తిరుమల సమాచారం



## రేపు కొండలరాయుడికి కార్తీకదీపోత్సవం -27న పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పౌర్ణమిఘడియలు పురస్కరించుకుని ఆదివారం తిరుమలలో కార్తీకదీపోత్సవం వేడకగా నిర్వహించనున్నారు. ప్రతి ఏటా తిరుమలలో కార్తీకపౌర్ణమి దీపాలు వెలిగించడం ఆనవాయితీ. సాయంత్రం స్వామివారికి కైంకర్యాలు, నివేదనలు పూర్తయిన తరువాత దీపోత్సవం జరుగుతుంది. సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణంచేస్తూ ఆనందనిలయంలో వేంకటేశ్వరునికి హారతి ఇస్తారు

.ఆ తరువాత గర్భాలయంలో, అఖండం, కుల శేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి ఇలా మహద్వారం, స్వామి పుష్కరిణి ఆలయం వెలుపల అంతటా దీపాలు వెలిగిస్తారు. సాయంత్రం జరిగే సహస్ర దీపాలంకరణ సేవ రద్దు చేశారు. 27వతేదీ సోమవారం సాయంత్రం పౌర్ణమిగరుడసేవ వేడుకగా జరిపిస్తారు.

## బాలలు పాఠశాలలో ఉండేలా చూస్తున్నాం

### - బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** 14ఏళ్ళలోపు బాలలు బడిలో ఉండి చదువుకునేలా చూస్తున్నామని,ఇందుకు అన్ని శాఖల అధికారులతో పటిష్టంగా చర్యలు తీసుకుంటున్నామని బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. శుక్రవారం వేకువజామున తిరుమలకు చేరుకుని, శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి అభిషేకసేవలో దర్శనం చేయించారు. అనంతరం వేదాశీర్వచనం అందుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## శ్రీనివాసుడి చెంత చక్రతీర్థముక్కోటి పూజలు



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని సప్తగిరుల్లో చక్రతీర్థంలో శుక్రవారం ఉదయం చక్రతీర్థముక్కోటి వేడుకలు విశేషంగా నిర్వహించారు. కార్తీకమాసంలో ద్వాదశిరోజు చక్రతీర్థముక్కోటి పూజలు జరిపిస్తారు. శుక్రవారం ఉదయం వెంకటేశ్వరస్వామి ఆలయం నుండి అర్చకులు, పరిచారకులు, భక్తులు మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ చక్రత్తాళ్వార్‌కు, నరసింహస్వామికి, ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం, పుష్పాలంకరణ చేపట్టి హారతిఇచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. శేషగిరుల్లోని 60వేలకోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైన చక్రతీర్థంలో భక్తులు పుణ్యస్నానాలాచరించారు. ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

## వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి కటాక్షం - కైశిక ద్వాదశిన వేడుకగా ఉత్సవం



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో కైశికద్వాదశి పర్వదినాన శుక్రవారం వేకువజామున 4.45 గంటలకు శ్రీదేవిభూదేవిసమేత ఉగ్రశ్రీనివాసమూర్తి భక్తులకు కటాక్షించారు. ప్రతి ఏటా కైశిక ద్వాదశిన మాత్రమే సూర్యోదయానికి ముందు ఉగ్రశ్రీనివాసమూర్తి ఉత్సవర్లు ఆలయంలోపల సన్నిధి నుండి వెలుపలకు వచ్చి భక్తులను అనుగ్రహించారు. అనంతరం కైశికద్వాదశి ఆస్థానం వేడుకగా జరిగింది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాసమూర్తి అమ్మవార్లు ఊరేగింపు అనంతరం ఉదయం 6గంటల నుండి 7.30గంటల వరకు బంగారువాకిలిలో వేంచేపుచేసి అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథమ్, బోర్డు సభ్యులు సుబ్బరాజు, యానాదయ్య, సౌరభ్‌బోరా, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా తులసీదామోదర పూజ



**తిరుమల,నవంబర్ 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో ద్వాదశిపర్వదినాన శుక్రవారం సాయంత్రం తిరుమలలోని వసంతమండపంలో తులసీదామోదర పూజ శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు సాయంత్రం 3గంటల నుండి 4.30గంటలవరకు నిర్వహించారు. అంతకుముందు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను వసంత మండపానికి వేంచేపుచేశారు. ఎదురుగా తులసి, ఉసిరి వృక్షాలను కొలువుదీర్చారు. పురాణ పండితు రామకృష్ణశేషసాయి తులసీదామోదర పూజ విశిష్టతను తెలిపారు. కార్తీకమాసంలో ఈ పూజ చేయడం వల్ల పితృదేవతలు విష్ణు సాన్నిధ్యాన్ని చేరుతారని, కోటి జన్మల పుణ్యం లభిస్తుందని చెప్పారు. అనంతరం విష్ణుపూజా సంకల్పం,బ్రహ్మాది దేవతలకు ఆరాధన చేశారు. పండితులు కృష్ణఅష్టోత్తర శతనామావళిని పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పాల్గొన్నారు.

వార్త


ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.

-రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# కాటేస్తున్న కాలుష్యం!

కాలుష్య నివారణకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో, ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పాలకులు కాలుష్యనివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధులబారిన పడి మంచానికి పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది. ముఖ్యంగా దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. మొన్న దీపావళి పండుగ సందర్భంగా విధించిన నిబంధనలను కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఫలితంగా పది రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఢిల్లీలోనే కాదు దేశంలోని అనేక నగరాల్లో కాలుష్య పరిస్థితి ప్రమాదకరస్థాయికి చేరుకుంటున్నదని వార్తలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబాయి నగరాలతోపాటు దక్షిణాది బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలలో వాయునాణ్యత క్షీణిస్తుంది. ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా రోగధూళి విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. దేశంలో ఆరుమెట్రో నగరాలు ముంబయి, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, ఢిల్లీలలో జరిపిన సర్వేల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, నీటి, గాలి, నాణ్యత వాతావరణంలో మార్పులు అటవీ విస్తీర్ణం, చెత్త నిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయుకాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లు పొడుస్తుందన్న విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం తీవ్రంగా ఉన్నట్లు వెల్లడయింది. మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతోపాటు నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడం, ఒక క్రమపద్ధతి, ప్రణాళిక లేకుండా కాలనీలు వెలుస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటున్నా మరొకపక్క ఈ వలసలతో అవి ఎక్కడికక్కడే పెరిగిపోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతంకాలేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102 నగరాల్లో ధూళికణాల ముప్పును 20 నుండి30 శాతం మేర తగ్గించడానికి జాతీయ వాయుశుద్ధి కార్యక్రమం ఆరంభించారు. ఆ తర్వాత క్రమేపీ మరో 30 నగరాలకు విస్తరించారు. 2025-26 నాటికి సూక్ష్మకణాలను నలభై శాతం దాకా నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయల వరకు వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పంజాబ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, యుపి, తదితర రాష్ట్రాల్లో నిబంధనలను ఏమీపట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. కాలుష్యాలకు మూలమైన దాదాపు ఐదువందలకుపైగా కారుమోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది. అడవుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించింది. మనదేశంలో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాల సంఖ్య కోట్లల్లోనే ఉండొచ్చు. వాటిని నియంత్రించేందుకు ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలు విధించారు. జరిమానాలు వేస్తున్నారు. అన్ని కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్‌ఆక్సైడ్, దుమ్ముధూళి పెరుగుతున్నది. పెట్రోలు, డీజిల్‌లో జరుగుతున్న కల్తీ కూడా ఈ కాలుష్యాన్ని మరింత పెంచుతున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. మొత్తం మీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న విషవాయువుల వల్ల పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. గతంలో ఒక విశ్వవిద్యాలయం పర్యావరణ పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో 132 దేశాల కంటే భారత్ అట్టడుగునున్నట్లు వెల్లడయింది. భారత్‌లో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక వ్యాధులకు కారణమవుతున్నాయని ఆ నివేదిక వెల్లడించింది. ప్రత్యేకించి భావితరం బాలికల బతుకు దీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు బయటపడింది. వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు కారణమవుతూ, పక్షవాతానికి, ఊపిరితిత్తులకు, కేన్సర్‌కు మూలమవుతుందనే విషయాన్ని ఆ పరిశోధనలో బయటపడింది. ప్రజల ఆరోగ్యంపైతీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమస్య తీవ్రతను గుర్తించి నివారణకు ఆచరణయోగ్యమైన విధానాలను ప్రకటించడమే కాదు అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### రేషన్ బియ్యం ఇబ్బందులు

ఆహార భద్రత కార్డులలో చాలాసంవత్సరాల నుంచి అందులో మరణించిన కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో తొలగించకపోవడంవల్ల ప్రతినెల అదనంగా బియ్యం పంపిణీ జరుగుతుంది. దీనికి అడ్డుకట్టవేయడానికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఆహారభద్రత కార్డులు ఉన్నవారందరు చౌక ధరలకు దుకాణాల్లో వేలిముద్రలు వేసి ఈ-కేవైసీ చేయించుకోవాలని చెప్పడంతో ప్రజలందరూ రేషన్ దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. కొన్నిచోట్ల కుటుంబ సభ్యుల వేలిముద్రలు సరిగా పడడం లేదు. కొన్ని సాంకేతికసమస్యలవల్ల సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయి. అలాగే ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలని లేకపోతే రేషన్ కార్డుల్లోపేరు ఉండదని, తద్వారా బియ్యం రావనే ప్రచారం జరుగుతుండడంతో ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారు. ఆధార్‌కార్డుల అప్డేట్ కోసం జనాలు మీ-సేవ కేంద్రాలకు వెళ్తున్నారు. దీన్ని అదునుగా చేసుకొని మీ-సేవ నిర్వాహకులు కొంతమంది నిర్ణీత రుసుము కంటే ఎక్కువ డబ్బులను వసూలు చేస్తున్నారు.

-కొలిపాక శ్రావణ్, కొండాపూర్

### ఆకలి కేకలు

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023 నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి. 125 దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం 96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆ తర్వాతి యేడాది 107కి, తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. వంద పాయింట్లు స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తేవారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకు అనుకూలంగా వచ్చేలాచేసుకోవడం, ప్రభుత్వాధినేతల అండదండలతో కేసుల నుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి.

-జి.రమేష్, హైదరాబాద్

### డబ్బులున్న వారిదే గెలుపు

డబ్బులున్న ధనవంతులేరాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతిపనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు. అధికారంలోకి రాగలుగుతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండదం లేదు. ఎంతో మంది ఏకమయినా ఎన్నిపార్టీలు పోటీచేస్తున్నా గెలుపు వారినే వరిస్తోంది. ఉప ఎన్నికల్లో కూడా వీరిని ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమే లేదని తమని ఎవరూ కదిలించలేరని కొన్ని దశాబ్దాల పాటు అధికారం మాదేనని మంత్రులుగా మేమే ఉంటామని చెప్పుకుంటున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికీ అలాంటి పరిస్థితే రాక మానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించక వదలరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### యువతను మార్చాలి

అతిచిన్న వయసులోనే మత్తు మందులకు బానిసలూ అవుతూ అటు అనారోగ్యం బారినపడుతూ ఇటు ఇంటిని గుల్ల చేస్తూ తమ బంగారు భవిష్యత్తును చేజేతులారా నాశనం చేసుకుంటున్న యువతను సరైన దారిలో నడిపించే వారెవరు? క్షణికావేశంలో విచక్షణజ్ఞానం కోల్పోయిచెడుస్నేహాల బారినపడి ఇటు ధుమపానం అటు మధుపానం(మద్యపానం) చేస్తూ వారి మీద ఎన్నో గంపెడు ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకుపుట్టెడు దుఃఖాన్ని మిగులుస్తూ వారి పాలిట యమధర్మరాజులా మారుతున్న నేటియువత తీరుతెన్నులు తీవ్ర ఆందోళనకరం, ఆవేదన కలిగించే విషయం. ఏదిఏమైనా మద్యపానం, ధూమపానం అనే ఈఅత్యంత ప్రమాదకరమైన విషసర్పాల వంటి దురలవాట్లు యువత భవిష్యత్తుకు ఒక శనిలా పట్టిన చీడపురుగులు.

-బి.మధుపాళి, నంద్యాలజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

తెలుగురాష్ట్రాల్లో పండుగలసందర్భంగా పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులుఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాల రవాణాశాఖ కట్టడి చేయాలి. వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి.

-ఎన్.రాము, యాదాద్రిజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యాన్ని వెక్కిరిస్తున్న మేనిఫెస్టోలు!

**మేనిఫెస్టో ప్రకటించడమంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధానంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజకీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

ఆచరణయోగ్యమైనవే చెప్పాలి. చెప్పిన తర్వాత ఎంతటి కష్టనష్టాలనైనా భరించి ఆచరించాలి. అంతేకానీ ముందు, వెనుక ఆలోచించకుండా తాత్కాలిక అవసరాల కోసమో, ఆవేశంతోనో ప్రకటించడం ఆ తర్వాత మాట తప్పడం ప్రజాభిమానం ఉన్న నేతలకు ఏమాత్రం మంచిది కాదు. అందులోనూ కీలక పదవుల్లో ఉన్ననేతలు అన్ని కోణాల్లో ఆలోచించి, సాధ్యాసాధ్యాలు పరిగణనలోకి తీసుకొని పెదవి విప్పాలి. ప్రధానంగా ఇతర రంగాలేమోకానీ రాజకీయాల్లో ప్రజలకు ఆదర్శణీయంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు వ్యవహరిస్తున్న తీరు, చేస్తున్న వాగ్దానాలు చూస్తుంటే ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యం పాలవుతున్నదో అర్థమవుతున్నది. ఎన్నికల్లో ఓట్ల కోసం, సీట్లకోసం, అధికారం కోసం చేస్తున్న వాగ్దానాలు, మొక్కుతున్న ఆపదమొక్కులు చూస్తుంటే విస్మయం కలుగుతుంది. పదవుల్లో ఉన్నన్ని రోజులు అటువైపు చూడని, ఎండపొడ సోకని కొందరు నేతలు ఎన్నికలు వచ్చేసరికి సూర్యోదయాని కంటే ముందే దండాలు పెడుతూ ప్రచారం ప్రారంభించి సూర్యుడు అస్తమించిన రెండు, మూడు గంటల తర్వాత కానీ ఇంటికి చేరుకోవడం లేదు. నిత్యం ప్రజలను ఎలా ఆకట్టుకోవాలనే లక్ష్యం తప్ప మరొకటి కన్పించదు. అందుకోసం వారు చేయని విన్యాసాలు లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే చలికాలంలో కూడా చెమటలు పట్టే శ్రమే చేస్తున్నారు. గతంలో ప్రచారం చేసిన ఆనాటి నేతలు ఎంతో హుందాగా వ్యవహరించేవారు. తాము, తమపార్టీ ఆగ్రామానికి, ఆ నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించేవారు. వారి వేషభాషల్లో, వ్యవహార శైలిలో ఎంతో హుందాతనం ఉండేది. విమర్శలు, ప్రతివిమర్శలు అన్నీ నిర్మాణాత్మకంగా, సిద్ధాంతపరంగా ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. కొందరు డప్పులు, బాజా బజంత్రీలు రకరకాల వేషగాళ్లను చుట్టూపెట్టుకుంటూ ఊరేగింపుగా వెళ్తున్నారు. మధ్యమధ్యలో ఆగి మంగళహారతులు తీసుకుంటారు. రోడ్లపక్కన ఉన్న చిరుహోటళ్లలో తామే తినుబండారాలు తయారు చేస్తారు. మరికొందరు చీపురు పట్టుకొని ఊడుస్తారు. చెప్పులు కుడుతున్నారు. హెయిర్ కట్టింగ్ షాపుకు వెళ్లి క్రాప్ చేస్తున్నట్లు గడ్డం చేయడం లాంటి విన్యాసాలు చేస్తూ ఫొటోలు దిగి ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. ఈ విన్యాసాలతో ఆయా వర్గాలకు దగ్గరై ఓట్లు సంపాదించుకోవాలనే ఆలోచన ఆశతో ఈ కళలు ప్రదర్శిస్తున్నారనేది అందరికి తెలిసిందే. ఇక ఉపన్యాసాల్లో చివరకు అగ్రనేతలు కూడా తాము ఇంతవరకు చేసిన పనులు, చేయబోయే కార్యక్రమాల కంటే ప్రత్యర్థులపై విమర్శలు, వ్యక్తిగత దూషణలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పత్రికల్లో రాయలేని, వినలేని భాషను కూడా ప్రయోగిస్తున్నారు. అలాంటి భాష వాడినప్పుడు సభలో చప్పట్లు మోగవచ్చు. ఎందుకు కొడుతున్నారో, ఎవరికి ప్రోద్బలంతో కొడుతున్నారో ఆ సమావేశాలు పరిశీలించి చూస్తే వేదికమీద ఉన్నవారి సంకేతాలకు అనుగుణంగా ఈ చప్పట్లు మోగుతున్నాయనేది తెలియనివారు ఉండరు. ఇదంతా ఒకఎత్తు అయితే పార్టీలు ప్రకటిస్తున్న మేనిఫెస్టోలు ఒక మిథ్యగా మారిపోతున్నాయి. పోటీలుపడి వరాల జల్లు కురిపిస్తున్నారు. ప్రజలు అడిగినవేకావు అడగనివి కూడా ఎన్నో మేనిఫెస్టోలో పొందుపరుస్తున్నారు. పోని గతఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఏమేరకు పట్టించుకున్నారు? వాటిలో ఎన్ని అమలు చేశారు? అమలు కాకపోతే ఎందుకు చేయలేకపోయారు? అనే ప్రశ్నలకు సమాధానం సంగతి దేవుడెరుగు. కనీస ప్రస్తావన కూడా చేయరు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. అన్ని పార్టీల్లోనూ ఈ సంప్రదాయం ఎన్నికలకు ఎన్నికలకు పెరిగిపోతున్నది. తాజాగా ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ప్రధానంగా తెలంగాణలో ప్రధాన పార్టీలు మూడు ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను పరిశీలిస్తే విస్మయం కలుగుతుంది. అవి పూర్తిచేయడానికి ఎన్నేళ్లు పడుతుంది? ఎన్ని లక్షల రూపాయలు ఖర్చు అవుతాయి? నిపుణుల అంచనాలకే అందడంలేదు. ప్రజలు కూడా అలవాటుపడిపోయారు. ఎన్నికల వాగ్దానాలపై ప్రజల్లో నమ్మకాలు సన్నగిల్లుతు

ఒక్క మాట

న్నాయి. ఇవి అయ్యేవా? పోయేవా? ఏదో ఓట్లకోసం చెబుతున్నారని ప్రజలుకూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. అంతెందుకు పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీలు కూడా అమలు చేయకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? తెలుగు రాష్ట్రాల్లో విభజన సందర్భంగా పార్లమెంటులో ఇచ్చిన హామీలు దాదాపు దశాబ్దం కాలం గడుస్తున్నా నేటికీ కొన్ని అమలుకు నోచుకోలేదంటే ఇక మేనిఫెస్టోల గురించి ఎవరు పట్టించుకుంటారు. అలా ప్రకటించిన అన్ని వాగ్దానాలు పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడం లేదు. అనుకూలమైనవి, చేయగలిగిన వాటిలో కొన్నింటిని మాత్రమే కొంత వరకే చేస్తున్నారు. అసలు మేనిఫెస్టోలో ప్రకటించిన అంచనాలు పూర్తిచేయాలంటే డబ్బు ఎంత అవుతుంది? ఎలా ఎక్కడి నుంచి సేకరిస్తారు? పర్యవేక్షణకు అవసరమైన మేరకు సిబ్బంది ఉందా? తదితర అంశాల జోలికి వెళ్లడంలేదు. అసలు ఆచరణలో సాధ్యాసాధ్యాల జోలికి వెళ్లడంలేదు. పోనిమిగులు బడ్జెట్ అంటే అదీ లేదు. ఇప్పటికే లక్షలాది కోట్ల రూపాయలు అప్పు చేశారు. వేలాది కోట్ల రూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. 'పిట్టను కొట్టా పొయ్యిలో పెట్టా'న్నట్లుగా ఉంది ఆర్థిక పరిస్థితి. అప్పులు సేకరించడానికి కార్పొరేషన్లు అంటూ రకరకాల మార్గాలను నిత్యం అన్వేషణ చేస్తుంటారు. ప్రజాసొమ్ముకు కాపలాదారులమనే విషయాన్ని విస్మరించి ఇష్టానుసారంగా వెచ్చించడంతో ఆర్థిక పరిస్థితి దిగజారిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. అప్పులు పుట్టని పరిస్థితివస్తే మిగిలింది పన్నులే. ఇప్పటికే అటు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వేసిన పన్నులతో పెరిగిన ధరలు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఈ హామీలన్నింటిని పూర్తి చేయాలంటే పన్నులు పెంచక తప్పదు. అప్పులు చేసినా, పన్నులు పెంచినా ఎన్ని వంకలు తిరిగినా కావడి ఇంటికి పోక తప్పదు అన్నట్టు ఈ భారం అంతా ప్రజలపై పడకతప్పదు. ఏ వస్తువు ధర ఎంత పెరిగినా డబ్బు ఎలా ఖర్చుపెట్టాలో తెలియని నల్లధనస్వాములకు ఇబ్బంది ఏమీలేదు కానీ రెక్కాడితే డొక్కాడని బడుగు జీవులు, మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి మనసు పెట్టి ఆలోచించాలి. పన్నులు వేయక, అప్పులు దొరకని పరిస్థితులు ఏర్పడితే ఈవాగ్దానాలను అమలు చేయలేరనేది వాస్తవం. ఎన్నో పథకాలు నిధుల కొరత కారణంగా ఏళ్లతరబడి నత్తనడక నడుస్తున్న విషయం ప్రత్యక్షంగానే చూస్తున్నాం. మనది సంక్షేమ ప్రభుత్వమే. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న లక్షలాది బడుగు, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారం అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. ఆదాయాన్నిదృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగానే అడుగులువేయాలి. ఈ ఆర్థిక సూత్రాన్ని విస్మరించి అధోగతిపాలైన రాజులగూర్చి విన్నాం, సంస్థలను చూశాం, చూస్తున్నాం. ఇటీవల పొరుగునున్న శ్రీలంక పరిస్థితిని తిలకించాం. రెండు దశాబ్దాల క్రితంవరకు వారికి ఆర్థిక సమస్యలు లేవు. దశాబ్దాల తరబడి నడిచిన ఎల్‌టిటిఇ సమస్య ఆ దేశపు ఆర్థికవ్యవస్థపై అంతగా ప్రభావం చూపలేకపోయింది. ఎగుమతులు, పర్యాటకం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునేవారు. కానీ రాజపక్స కుటుంబం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆదాయాన్ని పట్టించుకోకుండా ఆలోచనారహితంగా నిర్ణయాలు, ప్రకృతి వ్యవసాయంపేరుతో ఒక్కసారి కూడా ముందువెనుక ఆలోచించకుండా రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను నిషేధించడంతో దిగుబడులు తగ్గి ఎగుమతులు పడిపోయి రాబడి దిగజారిపోవడం లాంటి కారణాలతో ఆర్థికవ్యవస్థ పతనావస్థకు చేరుకున్నది. ఆ దేశ ప్రజలు ఎంతటి ఇబ్బందులపాలైనారో తెలియందికాదు. ఇక ఆ సంగతి అలా ఉంచితే మేనిఫెస్టోలకు ఎలాంటి చట్టభద్రత, జవా బుదారీతనం లేకపోవడం కూడా ఇష్టానుసారంగా హామీలు పొందుపరుస్తున్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు కచ్చితంగా నెరవేర్చి తీరాలని రాజ్యాంగ నిబంధనల్లో కానీ, పార్లమెంటుచట్టంలో కానీ లేకపోవడంవల్లనే న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేకపోతున్నాయి. మేనిఫెస్టో ప్రకటించడ మంటే తాము చేస్తున్న వాగ్దానాలు త్రికరణశుద్ధిగా నిబద్ధతతో నెరవేరుస్తామని కోట్లాది మంది ప్రజలకు తిరుగులేని ప్రమాణం చేయడమే. ఇలా కోట్లాది ప్రజల ముందు పెట్టిన ప్రమాణ పత్రంలోని అంశాలను పట్టించుకోకపోతే ఏమనుకోవాలి? ఎవరికి చెప్పుకోవాలి? అందుకే ఎన్నికల విధా నంలో సమగ్ర మార్పులు తీసుకురావాల్సిన సమయం ఆసన్న మైంది. ప్రజాస్వామ్యానికి ఎన్నికలు అత్యంత కీలకమైనవి. రాజ కీయ పార్టీలకు మేనిఫెస్టోలు ఊపిరి. ఆ ఎన్నికల్లో ఏపార్టీఅయినా తమ మేనిఫెస్టోలతోనే ఎన్నికల రణక్షేత్రంలో పోరాడుతాయి. అందుకే మేనిఫెస్టోలకు చట్టబద్ధత, జవాబుదారీతనం ఉండాలి. రాజకీయాలకు అతీతంగా పార్టీల నేతలు ప్రజాస్వామ్యవాదులు అందరూ ఆలోచించాల్సిన తరుణమిది. ●

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

ఎస్.కిష్టయ్య

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. కానీ ఈ మధ్యకాలంలో ఎక్కడపడితే అక్కడ అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు, ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్నిప్రమాదం సమయంలో ప్రతిక్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపకశాఖకు సమాచారం అందించగలిగితే ఎక్కువ నష్టం కలుగకుండా నివారించవచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుద్ఘాతం, ఎండవేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కనపెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండాకాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్ద పెద్ద అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్టవచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడుకంగారు, అయోమయానికి గురికాకుండా ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆస్పత్రులు, హోటళ్లు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టూ ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాల చుట్టూ, ముందుభాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాల ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ల తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించడానికి మరో స్టెయిర్‌కేసు సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యాసంస్థలు, ఫ్యాక్టరీలు, ఆస్పత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్నిప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంటగ్యాస్ కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయోగించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన్ దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం, వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయబడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. అగ్నిప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలి. అగ్నిప్రమాదం జరిగినప్పుడు కంగారుపడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. గందరగోళానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలి. ●

# చట్టాల అమలు ద్వారానే మహిళలకు భద్రత!

ఐ.ప్రసాదరావు

ప్రపంచ జనాభాలో దాదాపు సగం మంది మహిళలుఅనగా 403 కోట్లు పైబడి (మొత్తం ప్రపంచ జనాభాలో 49.5శాతం) ఉన్న నేటి తరుణంలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, ఆసియా ఖండాల్లో బాలికలు మహిళలు తీవ్రమైన శారీరక, మానసిక, గృహహింసలకు లోనవుతూ జీవితాలు జీవచ్ఛవంలా గడుపుతూ ఉండటంపట్ల అందరం దృష్టి సారించాల్సిన అవసరం ఏర్పడింది. మహిళలను దైవసమానంగా చూసే మనదేశంలో కూడా ప్రతి 16 నిమిషాలకు ఒక మహిళ అత్యాచారానికి గురవుతున్నట్లు గణాంకాలుచెబుతున్నాయి. భారత దేశంలో రోజుకు సగటున 77మానభంగాలు (రేప్స్) జరుగుతున్నాయి. 2022లో మొత్తం మహిళలకు సంబంధించి నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్ (యన్.సి.డబ్ల్యూ)కు అందిన ఫిర్యాదులు 31వేలు. వీటిలో ప్రత్యేకించి గృహహింసకు సంబంధించిన కేసులు 6,100. వీటిలో 55శాతం బాధితులు ఉత్తరప్రదేశ్ మహిళలవి. పది శాతం ఢిల్లీ, ఐదు శాతం మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు సమాచారం. ప్రపంచంలో ఎక్కువగా గృహహింసకు గురవుతున్న మహిళలు అమెరికా దేశంలోని 'ఒక్లహోమా' రాష్ట్రానికి చెందిన వారు. 2023తాజా సమాచారం ప్రకారం 40.7శాతం గృహహింస బారినపడినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇక మనదేశంలో 2022లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 6,900 గృహహింస కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మహిళాభద్రతలో డెన్మార్క్ మొదటిస్థానంలో ఉండగా, భారతదేశం మహిళా రక్షణ సూచిలో 22స్థానంలో ఉండుట గమనార్హం. జెండర్ ఈక్వాలిటీలో భారత్ 126వ స్థానంలో ఉండుట శోచనీయం. ప్రపంచవ్యాప్తంగా మహిళల పరిస్థితిని 'యూరో స్టాట్' సర్వే కొన్ని విషయాలు బహిర్గతం చేశారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక ఫిజికల్ సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారు అని. ప్రతి 20 మందిలో ఒకరు మానభంగానికి గురవుతున్నట్లు, ప్రతి ఐదుగురిలో తన భాగస్వామితో వేధింపులకు గురవుతున్నారు అని, ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు శారీరక హింసకు గురవుతున్నారు అని దాదాపు 55 శాతం మహిళలు సెక్సువల్ వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి ఐదుగురిలో ఒకరిని 'వెంబడించడం (స్టాకింగ్) చేయడం జరుగుతుంది అని తెలిపారు. అంగవైకల్యం కలవారు, లెస్బియన్లు, ట్రాన్స్‌జెండర్ మహిళలు మరింత ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారు అనిపేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా లింగ వివక్షత కొనసాగుతూనే ఉంది. మహిళలు అంటే చులకన భావం. తక్కువగా చూస్తూ అనేకరకాలుగా అవమానాలు, దోపిడీ చేస్తూ పురుషాధిక్యత ప్రదర్శిస్తూ, నేటికీ అనేక దేశాల్లో పిల్లలు కనేయంత్రంగా, మగవాడికి సేవలు అందించే బానిసగా చూడడం మన కళ్లముందే కదలాడుతూ ఉండే సజీవ సాక్ష్యం. ఉద్యోగాలు చేసే మహిళలు, చదువుకున్న మహిళలు, రాజకీయ పదవుల్లో ఉన్న మహిళలు కూడా పురుషుల ఆధిపత్యం నీడనే



ఉంటున్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితిని నుంచి బయటపడినప్పుడే మహిళా సాధికారత సాధించినట్లు. ప్రతి స్త్రీవిద్య నేరవేరాలి. ధైర్యంగాఉండాలి. ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలి. చట్టాలపై అవగాహన ఉండాలి. అప్పుడు మాత్రమే వారికి జరిగే దోపిడీలు, అవమానాలు నుంచి బయటపడి ప్రపంచ పటంలో ప్రముఖపాత్ర పోషించగలరు. మనదేశంలో మహిళా క్రీడాకారిణిలపై జరుగుతున్న వేధింపులు ఇటీవల రెజ్లింగ్ క్రీడాకారిణులు న్యూఢిల్లీలో చేసిన పోరాటం ద్వారా బహిర్గతం అయింది. అయినా పాలకులు తగు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. 52 శాతం మహిళలు మాత్రమే నేటికీ వారికి నచ్చినరీతిలో వివాహాలు జరుగుతున్నాయి. అక్రమ రవాణా కేసుల్లో 71 శాతం మహిళలు, బాలికలే. వీరిలో ప్రతి నలుగురిలో ముగ్గురు అఘాయిత్యాలకు గురవుతున్నారు. గర్భంలో ఉన్నప్పుడే భ్రూణహత్యలు 20 శాతం జరుగుతున్నాయి. అంటే ఎంత దారుణ పరిస్థితులు విస్తరించి ఉన్నాయో అర్థం అవుతుంది. ముఖ్యంగా మూడు రకాలుగా సెక్సువల్, ఫిజికల్, సైకలాజికల్ హింసలకు గురవుతున్నట్లు గుర్తించారు. ఈ రోజుకి 49దేశాల్లో మహిళలు గృహహింస నుంచి రక్షించేందుకు చట్టాలే లేవు అంటే ఎంత పురుషాధిక్యత కొనసాగుతుందో మిలిగిన ప్రపంచం ప్రజానీకం అవగాహన చేసుకొనుట సముచితం. ప్రస్తుత పాలస్తీనా, అఫ్ఘానిస్థాన్, ఇరాన్, మహిళల పరిస్థితులు, సిరియాలో శరణార్థుల ఆక్రందనలు తాజా ఉదాహరణలు. 20 ఏళ్లలోపు 120 మిలియన్ల మహిళల్లో పదిలో ఒకటో వంతు సెక్స్, ఇతర లైంగిక చర్యల్లో బలవంతంగా పాల్గొనేటట్లు చేశారు. 30దేశాల్లో 200 మిలియన్ల 5-15 వయస్సు కలిగిన బాలికల జ్ఞానేంద్రియాలు కత్తిరించబడ్డాయి అని యునిసెఫ్ వంటి సంస్థలు చెబుతున్నాయి. ఎంత ఘోరం. ప్రపంచవ్యాప్తంగా చిన్నతనంలోనే వివాహాలు చేయడం వల్ల ప్రతి యేటా 22వేల మంది జీవితాలు ఛిద్రం అవుతున్నాయి. దక్షిణ ఆసియాలో రెండువేల మంది మరణిస్తున్నారు. పశ్చిమ, మధ్యఆఫ్రికాలో 9600 మంది బాలికలు బలైపోయారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలపై హింస నిరోధించే విధంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 1979, 1999, 2008 వివిధ తీర్మానాలు చేసి, మహిళలకు కనీస రక్షణ, హక్కులు కల్పించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే 1981 నుంచి నవంబర్ 25వ తేదీన మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం జరుపుతూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారు. ఈ ఆధునీకరణ ప్రపంచంలో అందరూ సమానమే అనే భావన అందరిలోనూ కలగాలి. సాటి మనిషిగా మహిళలను గౌరవించాలి. స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని గ్రహించాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ తీసుకోవాలి. వారుచూసే పలు ఇంటర్నెట్ వెబ్‌సైట్‌లు, చేసే స్నేహాలు పరిశీలన చేయాలి. నైతిక విలువలు, కుటుంబ సంబంధాలు తెలపాలి. ప్రభుత్వాలు కూడా మహిళలకు పలుచట్టాలు నిర్భయ, దిశ, దిశయాప్, షీటీం వంటివి ఏర్పాటుచేసి రక్షణ అందిస్తున్నాయి. బాలికల పాఠశాలలుఏర్పాటు చేస్తున్నాయి. మహిళలు కూడా ఈ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. చదువు, ఉద్యోగం, ఉపాధి పొందుట ద్వారానే మహిళలు ఈ నవీన కాలంలో సమాజంలో సగౌరవంగా బతుకగలరు అనే భావన వచ్చినప్పుడే మహిళల సాధికారత కలసాకారం అవుతుంది. ●

# రాజస్థాన్‌లో పోలింగ్ నేడే

## మొత్తం 199 నియోజకవర్గాలకు ఒకే విడతలో ఎన్నికలు



**జైపూర్, నవంబర్ 24:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలో గురువారం సాయంత్రంతో ప్రచార పర్వం ముగిసింది. గత నెలన్నర రోజులుగా హోరెత్తిన మైకులు మూతపడ్డాయి. రాజస్థాన్‌లో 200 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా కరన్‌పూర్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ ఇటీవల మరణించారు. దీంతో మిగిలిన 199 నియోజవర్గాలకు ఒకే విడతగా శనివారం పోలింగ్ జరగనున్నది. దాదాపు 5.25 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రాష్ట్రంలో శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రాష్ట్రం లో ప్రధాన పార్టీ లుగా ఉన్న అధి కార కాంగ్రెస్, ప్రతిపక్ష బిజెపి ప్రచారంతో హోరె త్తించాయి. ఆయా పార్టీల అగ్రనేతలు విస్తృతంగా ప్రచారం చేపట్టా రు. తమ ప్రభుత్వ పని తీరు, పథకాలతో కాంగ్రెస్ ప్రచారం చేపట్టింది. ఇక రా ష్ట్ర ం లో మహిళలపై పెరిగిన నేరాలు, అవినీతి, పేపర్ లీకులను లక్ష్యంగా చేసుకుని కమలంపార్టీ పెద్దఎత్తున ప్రచారం చేసింది. రాజ స్థాన్‌లో 2018లో అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ వ్యవహారం మొదటి నుంచి కలహాల కాపురంగానే సాగింది. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతున్నది. సిఎం అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్ పైలట్ మధ్య విభేదాలు హస్తంపార్టీకి తలనొప్పిగా మారాయి. వీరిద్దరి వైరం పార్టీని దెబ్బకొట్టే అవకాశం లేకపోలేదని విశ్లేషకులు అంటున్నారు. ఇండియా కూటమిలోని ఆప్ వంటి పార్టీలు విడిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఇది కాంగ్రెస్ గెలుపోటములపై ప్రభావం చూపుతుందని అంటున్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కాంగ్రెస్ సర్కార్ తూట్లు పొడించింది. అయిదేండ్లు అధికారంలో ఉన్నా హామీల అమలులో హస్తం పార్టీ ఘోరంగా విఫలమైందని, ఏ ఒక్కదాన్ని సంపూర్ణంగా నెరవేర్చలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, యువతులకు ఉచిత విద్య, రూ.3,500 నిరోద్యగభృతి, రూపాయికే కిలో గోధుమలు, పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు, ప్రతి పంచాయతీకి ఇంటర్నెట్ సదుపాయం తదితర హామీలిచ్చిన ఆ పార్టీ అమలులో చేతులెత్తేసింది. ఉచిత విద్యుత్ విషయం అటుంచితే గృహ వినియోగ విద్యుత్ బిల్లులను పెంచేసింది. రాష్ట్ర బిజెపి పూర్తిగా ప్రధాని మోడీ చరిష్మానే నమ్ముకొన్నది. ఇందుకు అనుగుణంగా ఆయన రాజస్థాన్‌లో పెద్దఎత్తున ప్రచార సభల్లో పాల్గొన్నారు. రోడ్‌షోలు చేపట్టారు. మరోవైపు పార్టీలో నెలకొన్న అసంతృప్తి బిజెపిని కలవరపరుస్తున్నది. మాజీ సిఎం వసుంధరరాజే వర్గీయులకు టికెట్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని ఆమె వర్గం తీవ్ర ఆగ్రహంతో ఉన్నది. టికెట్ రాని పలువురు నేతలు, వారి అనుచరులు ఏకంగా పార్టీ కార్యాలయాలపైనే దాడులు చేశారు. కొన్ని చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ టికెట్ ఇవ్వడంపై నిరసనలు వ్యక్తం చేశారు.

# టన్నెల్ వద్ద రెస్క్యూకు అంతాసిద్ధం

### సొరంగం నుండి కార్మికులను బయటకు రప్పించే పైప్ ఏర్పాటు

### రోలింగ్ స్ట్రెచర్లను రెడీగా ఉంచిన అధికారులు




**డెహ్రాడూన్, నవంబర్24:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో సిల్క్యారా సొరంగం ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను బయటకు తీసే పనులు నేటితో చివరి రోజుకు చేరుకున్నాయి. ఈ కూలీలందరినీ తరలించేందుకు ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రెస్క్యూ పైపు కార్మికుల వద్దకు చేరిన వెంటనే ఎన్‌డిఆర్ఎఫ్ బృందం కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తుంది. ఇందుకోసం రోలింగ్ స్ట్రెచర్లను కూడా సిద్ధంగా ఉంచామని, వాటిపై కార్మికులను సురక్షితంగా తరలిస్తామన్నారు. కార్మికులంతా ఆరోగ్యంగా ఉన్నారని నోడల్ అధికారి నీరజ్‌ఖైర్వాల్ తెలిపారు. మానసిక ఆరోగ్య నిపుణులు అతనితో నిరంతరం టచ్‌లో ఉన్నారు. 41 అంబులెన్స్‌లను బయట సిద్ధంగా ఉంచారు. కార్మికులను తరలించిన వెంటనే గ్రీన్ కారిడార్ ద్వారా నేరుగా ఆసుపత్రికి తరలిస్తారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికులకు 80 సెంటీమీటర్ల వ్యాసార్థంలో రెస్క్యూ పైపును అందించారు. చివరి పైపును అమర్చే పనులు చివరి దశలో ఉన్నాయని ఖైర్వాల్ తెలిపారు. దీని తరవాత పైప్ ద్వారా కార్మికులను ఒక్కొక్కరిగా బయటకు తీస్తారు. 21 మంది సభ్యులతో కూడిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం బయట మోహరించబడుతుంది. బయటకు వచ్చిన కార్మికులకు ఆక్సిజన్ ప్యాక్ మాస్క్, రోలింగ్ స్ట్రెచర్ ఉంది. ముందుగా రెస్క్యూ పైపును ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందం శుభ్రపరుస్తుంది. అందులో మట్టి, రాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులను బయటకు తీయడానికి రెస్క్యూ పైపు సరిపోతుందని ఎన్‌డిఆర్ఎఫ్ డిజి అతుల్ కర్వాల్ తెలిపారు.టీమ్ కూడా రిహార్సల్ చేసిందన్నారు. యంత్రంతో మొత్తం 60 మీటర్ల సొరంగం వేయాల్సి ఉంది. ఇది మరింత స్థలాన్ని పొందడానికి సహాయపడుతుంది. చాలా వరకు పనులు జరిగాయి. కేవలం ఆరు మీటర్ల పొడవునా స్టీల్ పైప్ వేయాల్సి ఉంది. కార్మికులను రోలింగ్ స్ట్రెచర్‌పై పడుకోబెట్టి బయటి నుంచి తాడుతో లాగాల్సి వస్తుందని పిఎంవో మాజీ సలహాదారు భాస్కర్ ఖుల్బే అన్నారు.

కార్మికులను ఒక్కక్కరుగా బయటకు వస్తారు. కార్మికులందరినీ తరలించడానికి ఈ ప్రక్రి య కనీసం మూడు గంటల సమయం పడు తుంది. కార్మికులు 41 అంబులెన్స్‌లలో బయ టకు రాగానే చిన్యాలీసౌర్‌లోని కమ్యూనిటీ సెం టర్‌లో 41 పడకలతో కూడిన ప్రత్యేక వార్డులో ఉంచుతారు. ఆరోగ్యం మరింత క్షీణించిన కార్మికులను రిషికేశ్ ఎయిమ్స్‌కు తరలిస్తారు. సొరంగంలోని కార్మికులకు పైపును పంపిణీ చేయడానికి 46.8మీటర్ల తవ్వకం పని పూర్తయింది. తవ్వకాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసేందుకు డ్రోన్ల సాయం తీసుకుంటున్నారు. సహాయక చర్యలు చివరి దశలో ఉన్నాయని ఎన్డీఆర్ఎఫ్ తెలిపింది. త్వరలోనే పనులు పూర్తి కాగలవు.

# అమల్లోకి వచ్చిన ఇజ్రాయెల్-హామాస్ కాల్పుల విరమణ

### విడుదల కానున్న 13 మంది బందీలు




**జెరూసలేం, నవంబరు 24:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ మొదలైంది. శుక్రవారం ఉదయం నుంచి రెండు వర్గాల మధ్య కుదిరిన సంధి అమల్లోకి వచ్చింది. సాయంత్రానికి బందీల మార్పిడి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ఖతార్ ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. బందీల విడుదల, కాల్పుల విరమణ కోసం కొంతకాలంగా అంతర్జాతీయ సమాజం చేస్తున్న ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించడంతో నాలుగురోజుల కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ అంగీకరించింది. ఆ ఒప్పందం శుక్రవారం ఉదయం నుంచి అమలులోకి వచ్చింది. ఇందుకు ప్రతిగా తన చెరలో ఉన్న 240 మంది బందీల్లో 50 మందిని హమాస్ విడిచిపెట్టనున్నది. అటు ఇజ్రాయెల్ కూడా తమ వద్ద జైళ్లలో ఉన్న పాలస్తీనా మహిళలు, చిన్నారులను విడుదల చేస్తుందని గతంలో ఖతార్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంతో గాజాకు మరింత మానవతా సాయం అందించేందుకు వీలు కలుగనున్నది. ఇదిలా ఉంటే శుక్రవారం హమాస్ 13 మందిని విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఆ బందీల పేర్ల జాబితా ప్రస్తుతం ఇజ్రాయెల్ ప్రభుత్వం వద్దఉంది. ఈ క్రమంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం సమాచారం ఇచ్చింది. అదే సమయంలో ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలు కూడా విడుదల కానున్నారని ఖతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి వెల్లడిం చారు. అయితే ఎంతమంది విడు దల చేస్తున్నారనన్న దానిపై స్పష్టత లేదు.

**ఒప్పందం ప్రారంభమైన నిమిషాల్లోనే వైమానిక దాడి సైరన్లు:** శుక్రవారం ఉదయం గాజాకు సమీ పంలోని రెండు గ్రామాల్లో ఇజ్రాయెల్ వైమానిక దాడి సైరన్లు మోగాయి. హమాస్ ఉగ్ర వాదులు రాకెట్ దాడి చేయొచ్చని హెచ్చరించింది. కాల్పుల విరమణ అమలులోకి వచ్చిన నిమిషాల వ్యవధి లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది. అయితే, ఇజ్రాయెల్ హెచ్చరించినట్లుగా రాకెట్ దాడి జరిగిందా?లేదా? అనేది తెలియాల్సి ఉంది.



## ఏడేళ్ల తర్వాత తండ్రిని కలుసుకున్న ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, నవంబరు 24:** అమెరికన్ బిజినెస్ టైకూన్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కరలేదు. ప్రముఖ మైక్రో బ్లాగింగ్ సైట్ ట్విట్టర్ (ఎక్స్)ను కొనుగోలు చేసినప్పటి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఏం చేసినా సంచలనంగానే మారుతోంది. ఈ క్రమంలో మస్క్‌కు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. అదేంటంటే మస్క్ చాలా ఏళ్ల తర్వాత తన తండ్రిని కలుసుకున్నాడట. ఎలన్ మస్క్‌కు తన తండ్రి ఎరోల్ మస్క్‌తో విభేదాలు ఉన్న విషయం తెలిసిందే. తండ్రంటే మస్క్‌కు ఇష్టం ఉండదు. 'మా నాన్న దుర్మార్గానికి ప్రతిరూపం. ఒక మనిషి ఎంత దారుణానికి ఒడిగట్టగలడో, అంతా తను చేయగలడు' అని ఓ సందర్భంలో మస్క్ భారంగా వెల్లడించాడు. అయితే, చాలా యేళ్ల తర్వాత తాజాగా మస్క్ తన తండ్రిని కలుసుకోవడం విశేషం. టెక్సాస్‌లోని బోకా చికాలో మస్క్ తన తండ్రిని కలుసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. దాదాపు ఏడేళ్ల తర్వాత మస్క్ తన తండ్రి ఎరోల్ మస్క్‌ను కలుసుకోవడం ఇదే మొదటిసారని తెలిపింది. చివరిసారిగా మస్క్ తన తండ్రిని 2016లో కలుసుకున్నట్లు తెలిపింది. మరోవైపు తండ్రీకొడుకులు చాలా యేళ్ల తర్వాత కలుసుకోవడంతో కుటుంబసభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈసమావేశంలో ఇద్దరూ తమ సమయాన్ని సరదాగా గడిపినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇద్దరు పక్కపక్కనే కూర్చొని మధ్యాహ్న భోజనం చేసినట్లు వివరించింది.

### ఎనిమిది మంది భారతీయులకు మరణశిక్ష కేసు..

## భారత్ అప్పీల్‌ను స్వీకరించిన ఖతార్ కోర్టు



**దోహా, నవంబరు 24:** గూఢచర్యం ఆరోపణలపై కొన్ని నెలలుగా ఖతార్ నిర్బంధంలో ఉన్న భారత్‌కు చెందిన ఎనిమిది నౌకాదళ మాజీ అధికారులకు అక్కడి కోర్టు ఇటీవల మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాల్ చేస్తూ భారత ప్రభుత్వం చేసిన అప్పీల్‌ను విచారించేందుకు తాజాగా ఖతార్ కోర్టు అంగీకరించింది. అప్పీల్‌ను పరిశీలిస్తున్నామని, త్వరలో దీనిపై విచారణ ఉంటుందని న్యాయస్థానం తెలిపింది. గూఢచర్యానికి పాల్పడుతున్నారన్న అభియోగాలపై ప్రైవేటు భద్రతా సంస్థ అల్ దహ్రాలో పనిచేస్తున్న 8 మంది భారత నౌకాదళ మాజీ అధికారులను గతేడాది ఆగస్టులో అక్కడి నిఘా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఇజ్రాయెల్‌కు గూఢచర్యం చేస్తున్నారంటూ వారిపై అభియోగాలు మోపినట్లు అక్కడి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అల్-జజీరా పత్రిక వెల్లడించింది. ఈ క్రమంలోనే ఎనిమిది మంది భారతీయులకు అక్కడి న్యాయస్థానం అక్టోబరు చివరి వారంలో మరణశిక్ష విధించింది. దీనిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం.. అత్యంత ప్రాముఖ్యత గల ఈ కేసుపై న్యాయపోరాటం చేస్తామని ప్రకటించింది. దానిలో భాగంగానే కొద్దిరోజుల క్రితం ఖతార్‌లో అప్పీల్ దాఖలు చేసింది. వారి విడుదలకు అవసరమైన చట్టపరమైన మార్గాలపై మన విదేశాంగ శాఖ దృష్టి సారించినట్లు చెప్పింది. వాస్తవానికి మన నౌకాదళ మాజీ అధికారులను రక్షించుకోవడానికి పరిమిత మార్గాలున్నాయి. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకోవడం వీటిల్లో ఒకటి. ప్రస్తుతం విదేశాంగ శాఖ, న్యాయనిపుణులు దీనిపైనే పనిచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ న్యాయస్థానంలో పోరాటం చేసే అవకాశాలు కూడా ఉన్నాయి. అయితే ఇది చివరి మార్గంగా ఎంచుకోవచ్చనే వాదనలున్నాయి. పాక్‌లో చిక్కుకుపోయిన కుల్‌భూషణ్ జాదవ్ కేసులో భారత్ ఈ మార్గంలోనే పోరాడింది. ఇక దౌత్యమార్గం అన్నిటికంటే ఉత్తమమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మన దేశ ఉన్నత నాయకత్వం ఖతార్ పాలకుడి వద్ద ఈ కేసును ప్రస్తావించి క్షమాభిక్ష ఇప్పించడం ప్రధానమైంది. రంజాన్, ఖతార్ నేషనల్ డే (డిసెంబరు 18) వంటి ప్రత్యేక రోజుల్లో ఆ దేశ పాలకుడు వివిధ కేసుల్లో నిందితులకు శిక్ష తగ్గింపు, క్షమాభిక్ష వంటివి చేస్తుంటారు. ఖతార్‌లో విదేశీయులకు అధికంగా మృత్యుదండన విధిస్తున్నట్లు గత యేడాది ఓ సర్వేవెల్లడించింది కూడా. 2016-21 మధ్యలో 21మందికి ఈ శిక్ష విధించగా వారిలో హత్యలు, మాదకద్రవ్యాల కేసుల్లో అరెస్టయిన 18 మంది విదేశీయులున్నారు.

### చైనాలో భారీగా న్యుమోనియా కేసులు..

## కొత్త వైరస్‌తో మనకు ముప్పు తక్కువే: కేంద్ర ఆరోగ్య శాఖ



**న్యూఢిల్లీ, నవంబరు 24:** చైనాలో వెలుగు చూస్తున్న శ్వాసకోశ సమస్యల కేసులపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. వాటి వల్ల మనకు ముప్పు తక్కువేనని వెల్లడిచింది. చైనాలో పాఠశాలలకు వెళ్తోన్న చిన్నారులు అంతుచిక్కని న్యుమోనియా లక్షణాల బారిన పడుతున్నారంటూ వచ్చిన కథనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటిపై భారత ప్రభుత్వం స్పందించింది. ఈ శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖ వెల్లడించింది. శ్వాసకోశ వ్యాధులు, ఏవియన్ ఇన్‌ఫ్లుయెంజాల నుంచి నుంచి మనకు ముప్పు తక్కువే ఉందని తెలిపింది. 'పిల్లల్లో శ్వాసకోశ అనారోగ్యానికి సంబంధించి సాధారణమైన కారణాలో కనిపించాయి. అంతుచిక్కని వ్యాధికారకాలు, అసాధారణ లక్షణాలు వెలుగులోకి రాలేదు. అలాగే ఎలాంటి అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉంది' అని కేంద్ర ఆరోగ్య శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అలాగే వైద్య సదుపాయాల పరంగా గణనీయమైన మార్పు ఉందని పేర్కొంది. కాగా, చైనాలో చిన్నారులు అంతుచిక్కని న్యుమోనియా లక్షణాల బారిన పడుతున్న తరుణంలో ప్రపంచ వ్యాప్తంగా వ్యాధుల వ్యాప్తిని పరిశీలించే ప్రోమెడ్ సంస్థ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టింది. 'దగ్గు లేకపోయినా ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, శ్వాస సంబంధ ఇబ్బందులు, జ్వరం వంటి లక్షణాలతో చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారు. దీంతో అంతుచిక్కని న్యుమోనియా రకం వ్యాప్తి చెంద కుండా పాఠశాలలను యాజమాన్యాలు తాత్కా లికంగా మూసివేశాయి' అని పేర్కొంది. చైనా వైద్య వర్గాలు వెల్లడించిన వివరాలను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) వెల్లడించింది.

అయితే, ఈ లక్షణాల వెనక అంతుచిక్కని, కొత్త వ్యాధికారకాలు ఏవీ లేవని, ఇప్పటికే వెలుగులో ఉన్న వ్యాధికారకాల వల్లే శ్వాసకోశ కేసుల్లో సాధారణ పెరుగుదల ఉందని చైనా నుంచి స్పందన వచ్చినట్లు తెలిపింది. అయితే చైనా ఈ న్యుమోనియా కేసులపై బహిరంగంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అలాగే ఆ దేశానికి వెళ్లే ప్రయాణికుల విషయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి ప్రత్యేక హెచ్చరికలు చేయలేదు.

## అసోంలో 7.25 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్

**దిస్పూర్, నవంబర్ 24:** అస్సాంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గువాహటిలోని కటాహ్‌బారీ ప్రాంతంలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు. ఈ క్రమంలో పోలీసులు మత్తుమందు సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారిని 7.25 కోట్ల విలువైన 29వేల యాబా ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. వారిని ముజక్కిర్ హుస్సెయిన్, సైఫుల్ ఇస్లాంగా గుర్తించారు. ఈ నెల 18న కరీంగంజ్‌లో రూ.50 లక్షల విలువైన మాదక ద్రవ్యాలను పోలీసులు పట్టుకున్నారు. సర్గోల ప్రాంతంలో ఆటోలో తరలిస్తున్న 1060 కిలోల బరువున్న 96 వేల యాబా ట్యాబ్లెట్లను పోలీసులు గుర్తించారు. దీంతో వాటిని సీజ్ చేశారు.



## చట్టాలు రూపొందించకుండా అడ్డుకునే అధికారం గవర్నర్‌కు లేదు: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, నవంబర్ 24:** రాష్ట్ర శాసనసభలు రూపొందించిన చట్టాలను అడ్డుకునేందుకు గవర్నర్‌లు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకూడదని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యా నించింది. ఇలాంటి చర్యలు ప్రజలు ఎన్నుకొన్న శాసనసభ్యుల అధికారాన్ని తగ్గించే విధంగా ఉన్నాయని పేర్కొంది. ఈ యేడాది జూన్ 19,20 తేదీల్లో పంజాబ్ శాసనసభ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని పంజాబ్ గవర్నర్ భన్వర్‌లాల్ పురోహిత్‌ను ఆదేశించింది. ఈ మేరకు పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై నంబరు 10వ తేదీన సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రతి గురువారం రాత్రి వెబ్‌సైట్‌లో ఉంచారు. శాసనసభ ఆమోదించిన బిల్లులలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా వాటిని పెండింగ్‌లో ఉంచే స్వేచ్ఛ గవర్నర్‌కు ఉండదు. ఎన్నికల ప్రక్రియ ద్వారా గవర్నర్ ఎన్నిక కానప్పటికీ రాజ్యాంగబద్ధంగా ఆయనకు కొన్ని అధికారాలు ఉంటాయి. వాటిని శాసనసభ చట్టాలు రూపొందించకుండా అడ్డుకునేందుకు ఉపయోగించే అధికారం గవర్నర్‌కు లేదు. పార్లమెంట్ ప్రకారం అధికారం అనేది ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులకే ఉంటుంది. రాష్ట్రపతి నియమించిన గవర్నర్ రాష్ట్రానికి నామమాత్రపు అధిపతిగా మాత్రమే వ్యవహరిస్తారు. రాష్ట్రం లేదా దేశానికి సంబంధించి పాలనాపరమైన నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రజలు ఎన్నుకొన్న ప్రభుత్వాలకు మాత్రమే ఉంటుంది. ఈ విధానమే ప్రజాస్వామ్య సుస్థిరతకు పునాది. రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకునే రాజ్యాంగపరమైన నిర్ణయాలకు గవర్నర్ మార్గదర్శిలా మాత్రమే వ్యవహరించాలి అని సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం 27 పేజీల తీర్పులో పేర్కొంది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించిన బిల్లులను ఉద్దేశపూర్వకంగానే గవర్నర్‌లు ఆమోదించడంలేదని పంజాబ్ సహా తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం నవంబరు 10న పంజాబ్ గవర్నర్ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. గత వారం కేరళ, తమిళనాడు పిటిషన్లపై విచారణ సందర్భంగా మూడేళ్లుగా ఏం చేస్తున్నారని? తమిళనాడు గవర్నర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. మరోవైపు పెండింగ్ బిల్లులపై జాప్యానికి గల కారణాలు తెలియజేయాలని కేరళ గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.



# భారత్‌లోని అఫ్ఘాన్ ఎంబసీ మూసివేత



**న్యూఢిల్లీ, నవంబర్ 24:** భారత్‌లో తమ కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు అఫ్ఘనిస్తాన్ గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంబసీ ప్రకటించింది. దీంతో 2023 నవంబర్ 23 నుంచి దేశంలో తమ దౌత్య కార్యాకలాపాలు నిలిచిపోనున్నట్లు తెలిపింది. వాస్తవానికి సెప్టెంబర్ 30 నుంచే అఫ్ఘాన్ ఎంబసీ కార్యకలాపాలు భారత్‌లో నిలిచి పోయాయి. కానీ భారత ప్రభుత్వం నుంచి ఆశించిన సహకారం అందకపోవడంతో శాశ్వత మూసివేతకు నిర్ణ యం తీసుకున్నామని ఎంబసీ ప్రకటించింది. దౌత్య అధికారుల్లో కొంతమంది తాలిబన్ ప్రభుత్వానికి విధేయత ప్రకటించడంతో అంతర్గత కలహాలు తలెత్తినట్లు ఆరోపణలు వచ్చే అవకాశం ఉందని ఎంబసీ తమ ప్రకటనలో పేర్కొంది. ఇదే ఢిల్లీలో రాయబార కార్యాలయ మూసివేతకు కారణమనే వార్తలు రావచ్చని తెలిపింది. కానీ తమ విధానాల్లో విస్తృత మార్పుల వల్లే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పింది. భారత్‌లోని అఫ్ఘాన్ పౌరులకు ఎంబసీ కృతజ్ఞతలు తెలిపింది. తమను అర్థం చేసుకుని సహకరించారని ప్రకటనలో పేర్కొంది. కాబుల్‌లో చట్టబద్ధమైన ప్రభుత్వం లేకపోయినా పరిమిత వనరులు, అధికారాలతోనే వారి సంక్షేమానికి కృషి చేశామని వివరించింది. గత రెండేళ్ల నుంచి భారత్‌లో అఫ్ఘాన్ వాసుల సంఖ్య గణనీయంగా పడిపోయిందని వెల్లడించింది. శరణార్థులు, విద్యార్థులు, వ్యాపారులు దేశాన్ని వీడారని పేర్కొంది. అలాగే 2021 ఆగస్టు తర్వాత చాలా పరిమిత సంఖ్యలో కొత్త వీసాలను జారీ చేసినట్లు తెలిపింది. భారత్‌లో గత ఆఫ్ఘాన్ రిపబ్లిక్‌కు సంబంధించిన దౌత్య అధికారులు ప్రస్తుతం ఎవరూ లేరని ప్రకటనలో ఎంబసీ పేర్కొంది. వారంతా ఇతర దేశాలకు సురక్షితంగా చేరారని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో ఉన్న వ్యక్తులు తాలిబన్ ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్నారని పేర్కొంది. తమ కార్యకలాపాలను పూర్తిగా భారత ప్రభుత్వానికి అప్పగించామని తెలిపింది. తాలిబన్ దౌత్య అధికారులకు అనుమతి ఇవ్వడమా లేక ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడమా అనే అంశాన్ని ప్రభుత్వ నిర్ణయానికి వదిలేస్తున్నామని పేర్కొంది. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబన్ల ప్రభుత్వాన్ని భారత్ ఇంకా గుర్తించేలదు. ఈ క్రమంలోనే ఆ దేశ రాయబార కార్యాలయానికి సంబంధించి భారత్ నిర్ణయాలు తీసుకోవడం లేదు. దీంతో తమ పట్ల భారత్ నిర్లక్ష్యం వహిస్తోందంటూ ఎంబసీ తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. 2021 ఆగస్టులో అఫ్ఘనిస్తాన్‌లో తాలిబన్లు అధికారం చేజిక్కుంచుకున్నారు.

## ముంబయి ఎయిర్‌పోర్ట్‌కు బెదరింపు మెయిల్, మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్!



**ముంబయి, నవంబర్ 24:** మహారాష్ట్రలోని ముంబయి విమానాశ్రయానికి బెదిరింపు మెయిల్ రావడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. వచ్చే 48 గంటల్లో ఒక మిలియన్ డాలర్లు బిట్‌కాయిన్ల రూపంలో చెల్లించకపోతే విమానాశ్రయంలోని టర్మినల్ నెం.2 పేల్చేస్తామని ఆగంతకులు బెదిరించారు. ఈ మేరకు ఎయిర్‌పోర్టు ఫీడ్‌బ్యాక్‌కు గురువారం మెయిల్ పంపించారు. 24 గంటల తరువాత మరో మెయిల్ పంపిస్తామని కూడా నిందితులు తెలిపారు. దీంతో విమానాశ్రయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్‌అంబానీకి కూడా ఇటీవల బెదిరింపు మెయిల్ వచ్చిన విషయం తెలిసిందే. రూ.20కోట్లు ఇవ్వకపోతే అంబానీని హత్య చేస్తానంటూ ఓవ్యక్తి మెయిల్ పంపించాడు. ఆ తరువాత రూ.200 కోట్లు, రూ.400కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు తెలంగాణకు చెందిన ఓ యువకుడిని అరెస్టు చేశారు.

# మిడిల్ ఈస్ట్‌లో జిపిఎస్ సిగ్నల్స్ కోల్పోతున్న విమానాలు: డిజిసిఎ ఆందోళన

**న్యూఢిల్లీ, నవంబర్ 24:** మధ్యప్రాచ్యం ప్రాంతాలపై ఎగురుతున్న పౌరవిమానాలు జిపిఎస్ సిగ్నల్స్‌ను కోల్పోతున్నాయి. ముఖ్యంగా ఇరాన్ సమీపంలో ఈ సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ దీనిపై ఆందోళన వ్యక్తం చేసింది. గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సిగ్నల్స్ జామింగ్, స్ఫూఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలను అలర్ట్ చేసింది. అలాగే దీనిని నివారండంతోపాటు విమానాలకు వాటిల్లే ముప్పును ఎదుర్కొనేందుకు తగిన సూచనలు జారీ చేసింది. జిపిఎస్ వ్యవస్థల పర్యవేక్షణ, విశ్లేషణ నెట్‌వర్క్‌ను రూపొదించాలని కోరింది. కాగా, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం నేపథ్యంలో మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో పలు దేశాలు మిలిటరీ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్‌లను యాక్టివేట్ చేశాయి. దీనివల్ల ఆ ప్రాంతం మీదుగా వెళ్లే విమానాల్లోని జిపిఎస్ వ్యవస్థలు సరిగా పనిచేయడంలేదు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ నెలాఖరులో ఇరాన్‌కు సమీపంలో ప్రయాణించిన పలు వాణిజ్య విమానాలు దారి తప్పాయి. స్ఫూఫింగ్‌కు గురైన ఒక విమానం అనుమతి లేకుండా ఇరాన్ గగనతలంలోకి ప్రవేశించింది. మరోవైపు రద్దీగా ఉండే వాయు మార్గమైన ఉత్తర ఇరాక్, అజర్‌బైజాన్, ఎర్బిల్ సమీపంలో చాలా విమానాలు జిపిఎస్‌నుకోల్పోయాయి. సెప్టెంబర్‌లో 12 సంఘటనలు నమోదయ్యాయి. తాజాగా నవంబర్ 20న టర్కీ రాజధాని అంకారా సమీపంలో ఒక విమానంలో ఈ సమస్య తలెత్తింది. ఈ నేపథ్యంలో పౌరవిమానాలు జిపిఎస్ సిగ్నల్స్ కోల్పోవడంపై డిజిసిఎ ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ మార్గదర్శకాల మేరకు భారతీయ ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలను దీని గురించి అప్రమత్తం చేసింది.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# ప్రజల ఆశీర్వాదమే కొండంత బలం : ఆళ్ల నాని

## -14వ డివిజన్ లో గడప గడపకు వెల్లువెత్తిన అభిమానం



**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రజల ఆశీర్వాదమే తమకు కొండంత బలమని ఆళ్ళ నాని పేర్కొన్నారు. 127వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం 14వ డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో, ప్రస్తుతం వైయస్. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో ఏలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్నామని అన్నారు. విలీన గ్రామాల అభివృద్ధికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, గోదావరి జలాలను మళ్లించి విలీన గ్రామాల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ప్రజలను పలు విధాలుగా వేధించి దోచుకున్నాయని, నేడు వైసీపీ ప్రభుత్వంలో వివక్షకు తావులేకుండా అర్హతే ప్రమాణికంగా పథకాలు అందిస్తున్నామని అన్నారు. గత టిడిపి ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్ఆర్ సీపీ ప్రజా ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని గమనించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గత నాలుగున్నర నెలల కాలంలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, ఆయా కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించే బ్రోచర్లను అందజేశారు. తొలుత స్థానిక కూడలి లోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దారపు అనూష తేజ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ఎంఆర్ పెదబాబు, డిప్యూటీ మేయర్ లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస రావు,నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, ఏఎంసి చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, పలువురు కార్పొరేటర్లు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేషన్ల చైర్మన్లు, సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గుండెల్లో తుఫాన్

## - గత 2రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆందోళన
## - మిర్చి ,పొగాకు,పత్తి రైతులకు అపార నష్టం





నూజివీడు, నవంబరు24 ప్రభాతవార్త: తుఫాను ప్రభావంతో నూజివీడు డివిజన్లో పలు ప్రాంతాలలో రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. మరో రెండు రోజులపాటు తుఫాను ప్రభావం కొనసాగుతున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది. దీంతో రైతుల గుండెల్లో ఆందోళన కొనసాగుతుంది మిర్చి, పొగాకు, పత్తి, మినుము, మొక్కజొన్న వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. వర్షం ఎక్కువగా ఉంటే ఈ పంటలు తడిసి పాడైపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తి పంట చేతికి అంద వచ్చినందున వర్షం కారణంగా పంట నాణ్యత దెబ్బతింటుందని వారు ఆందోళన చెందుతున్నారు. పొగాకు పంట మొక్క దశలోనే ఉండని వర్షంలో తడవడం వేరు కుళ్ళు తెగులు వ్యాపించి పంటలు పాడైపోతున్నాయని రైతులు లబోదిబోమంటున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ అంతంత మాత్రం వర్షాలు లేక పంట పండించడానికి రైతులు రాత్రి పగళ్ళు నిద్రాహారాలు మాని చెరువులు , బావుల ద్వారా మోటర్లు ద్వారా చేతికొచ్చిన పంటను పండించటానికి నానా కష్టాలు పడి, అధిక పెట్టుబడులు పెట్టి తినటానికి తిండి గింజలు పండించారు . పంట చేతికొచ్చే సమయానికి ఈ అకాల వర్షాలతో పండిన పంట చేతికి వస్తుందో, రాదో తెలియక రైతులు మానసిక వేదన చెందుతున్నారు. రూ. 20 వేల నుంచి, రూ 30 వేల వరకు పెట్టుబడి ఖర్చు కాగా కౌలు రైతులకు అదనంగా మరో రూ .30 వేలు ఖర్చవుతుంది. వర్షం అధికంగా ఉంటే రైతులకు నష్టం భారీగా ఉంటుందని వారు ఆందోళన చెందుతున్నారు. నూజివీడు డివిజన్లో చింతలపూడి, లింగపాలెం చాట్రాయి, ముసునూరు,పెదవేగి మండలాలు ఉ న్నాయి. ఈ ప్రాంతంలో బోరు బావుల ద్వారానే అధికంగా సాగు కొనసాగుతుంది. రైతులు సాగు ఖర్చులు కూడా రెట్టింపుగా ఉన్నాయి. కోవిడ్ అనంతరం ఎరువులు ,పురుగుల మందుల ధరలకు రెక్కలు వచ్చాయి. వ్యవసాయ ఖర్చులు భారీగా పెరగటంతో రైతులకు అధికంగా నష్టాలు వస్తున్నాయి. అయినప్పటికీ రైతుకు తెలిసింది వ్యవసాయం మాత్రమే కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో నష్టాల్లో కొనసాగుతూ జీవనాన్ని ముందుకు సాగిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వివిధ పథకాల ద్వారా రాయితీలు అందజేస్తున్నప్పటికీ రైతులకు అది సరిపోవటం లేదు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉంది. డెల్టా సాగులో కంటే మెట్ట ప్రాంతమైన నూజివీడు పరిసర ప్రాంతాల్లో రైతులు కాంప్లెక్స్ ఎరువులను అధికంగా వినియోగించాల్సి ఉంది. దీనిని ఆసరాగా చేసుకుని చాలామంది ఎరువుల వ్యాపారస్తులు అధిక ధరలకు విక్రయిస్తున్నప్పటికీ రైతుల గోడు పట్టించుకునే నాధుడు కరువయ్యారు.



# ఓటర్ల జాబితాలో అర్హులందరు ఉంటారు:కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 24 (ప్రభాతవార్త : అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరును ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరగదని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి. ప్రశాంతి రాజకీయ పార్టీల ప్రతినిధులకు స్పష్టంచేశారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రశాంతి ఓటర్ల జాబితా సవరణ అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో ముఖ్యమైనదని అర్హులైన ఏ ఒక్కరి ఓటును ఓటర్ల జాబితా నుండి తొలగించడం జరగదని చెప్పారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 6, 7,8 దరఖాస్తులకు సంబంధించి ఫారం 9, 10, 11 ఏ, బి ల జాబితాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రతి వారం నియోజకవర్గ స్థాయిలో జరిగే సమావేశాల్లో సంబంధిత ఈఆర్ఓల ద్వారా అందజేస్తున్నామన్నారు. అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. ఇప్పటివరకు ఫారం 6,7,8 కు 43,700 దరఖాస్తులు అందాయని వాటిలో 28,136 పరిష్కరించామని మిగిలిన 15,564 దరఖాస్తులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. క్లెయిమ్స్ అండ్ ఆబ్జెక్షన్స్ కు డిసెంబర్ 9 వరకు మాత్రమే సమయం ఉందన్నారు. యువ ఓటరు నమోదుకు స్వీప్ యాక్టివిటీ పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు తెలిపారు. మరణించిన ఓటర్ల తొలగింపు, చేర్పులు ఎన్నికల కమిషన్ సూచించిన రేషియో ప్రకారం సమానంగా ఉన్నాయన్నారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠినమైన క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలిపారు. వైఎస్ఆర్సిపి, టిడిపి ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ వివరణ ఇచ్చారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కోరిక మేరకు అందరికీ మృత చెందిన ఓటర్ల జాబితాను, ఏ పోలింగ్ కేంద్రము ఏ ప్రాంతంలో ఉన్నదో వాటి వివరాలను కూడా వారికి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిసెంబరు 2, 3 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఓటరు దరఖాస్తులను బూత్ లెవెల్ అధికారులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆ రోజుల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి బూతు సాయి ఏజెంట్లను పంపి సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులు కామన నాగేశ్వర రావు వైఎస్ఆర్సిపి, మరువాడ త్యాంబాబు టిడిపి, కోమటి రవికుమార్ బిజెపి, కాటూరి కరుణాకర్ బియస్పీ, బి ఎస్ సి వంశి రెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ టి ఎల్ ఎస్ ఎస్ ప్రసాద్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఎం సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన ఓటరు జాబితా సాధనపై రాష్ట్ర కమీషన్ మార్గదర్శకాలను తప్పకుండా పాటించండి : కలెక్టర్ వెంకటేష్

**ప్రభాతవార్త-ఏలూరు :** జిల్లా ఓటరు జాబితా సాధనపై రాష్ట్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలునందు రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏలూరు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ హాజరై జిల్లాకు సంబంధించిన డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు మరియు ఎస్ఎస్ఆర్- 2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్ పై రిపోర్ట్ లు, ఎపిక్ కార్డుల జనరేషన్ %డ% పంపిణీ, పీఎస్ఈలు, డీఎస్ఈలు, తదితర అంశాలపై ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఎన్నికల అధికారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటరు నమోదు కార్యక్రమంపై డిశంబరు 2,3 ప్రత్యేత ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లా అంతటా నిర్వహించి ఇంకా అర్హత కలిగివున్న ఓటర్లను గుర్తించి నమోదు చేయించి నాణ్యమైన ఓటరు జాబితాను చేపట్టాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమానికి బూత్ లెవల్ ఆఫీసర్స్ తమ బూత్ లలో ఆతేదీల్లో ఉండి నమోదు ప్రక్రియను చేపట్టాలని విధులలో నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, నూజివీడు సబ్ కలెక్టర్ అదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ. ఎం.వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ఈఆర్ఓలు కె.బాబ్జీ, సత్యనారాయణ మూర్తి, గీతాంజలి, తహశీల్దారు సోమశేఖర్, సి పి ఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.



# 356 మంది రైతులకు భూమిపై హక్కు కల్పిస్తూ పట్టాలు పంపిణీ



ప్రభాతవార్త నరసాపురం : నియోజకవర్గంలోని దీర్ఘకాలికంగా సమస్యల్లో ఉన్న భూములను భూ యజమానులకు సర్వహక్కులు కల్పించి అందించటం శుభ పరిణామం అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు ఆసైన్డ్ భూముల లబ్ధిదారులకు పూర్తి యాజమాన్యం శుక్రవారం ఆర్డీవో దాక్టర్ అచ్యుత్ అంబరీష్ అధ్యక్షతన నరసాపురం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షణ పథకం ద్వారా భూమిపై సర్వహక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం అసైన్డ్ నిషేధిత సెక్షన్ 22.. ఇనామ్ తదితర భూముల పై యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం ద్వారా నరసాపురం నియోజకవర్గంలో 144.5 ఎకరాలకు చెందిన 356 రైతులకు ఒరిజినల్ ఎస్సైని వారు వారసులకు పూర్తి హక్కుదారులను కల్పించడం జరిగినది అన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ అసైన్మెంట్ భూములకు సంబంధించి ఉన్న భూ యజమానులకు ఫ్రీ ఓల్డ్ రైట్స్ కల్పిస్తూ పూర్తి సర్వ హక్కులు కల్పించడం శుభ పరిణామం అని ఆయన అన్నారు. ఆ సెంట్ భూములపై హక్కుదారులకు పూర్తి స్థాయిలో సర్వ హక్కులు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డికి అభినందనీయమని ఆయన అన్నారు. గతంలో అసైన్డ్ భూములు పొందిన వారు వాటిని అనుభవించడమే తప్ప అమ్ముకునేందుకు కొనుగోలు బ్యాంకుల్లో రుణాలు పొందే అవకాశం ఉ ండేది కాదు అని ఆయన అన్నారు. అలాంటి భూములకు సర్వహక్కులు కల్పిస్తూ జిరాయితీ భూమిగా అందిస్తున్నామని ఆయన అన్నారు. సహజంగా భూములు కలవారికి ఆ భూమి యొక్క విలువలు తెలుస్తాయని ఆయన అన్నారు. ఇలాంటి నిర్ణయాలు గతంలో ఊహించని విధంగా ఇప్పటివరకు ప్రభుత్వం భూమిగా ఉన్న ఆ భూమి ఎవరి పేరున ఉన్నదో వారికి భూమి అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇది ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నరసాపురం మొగల్తూరు మండలాలు తీర ప్రాంతం అవడం వలన ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉంటాయి అన్నారు. గతంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో భూ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం వలన జిరాయితీ భూములను రిజిస్ట్రేషన్ భూములుగా ఇవ్వటం జరిగిందని అన్నారు. ఈరోజు అందిస్తున్న పట్టాలు తో సంబంధిత భూ యజమానులు భూమిపై పూర్తి సర్వహక్కులు కలిగి ఉంటారని భూమి అమ్ముకొనుటకు బ్యాంకు లోన్లు పొందుటకు అదేవిధంగా పసుపు కుంకుమలు ఇచ్చుకొనుటకు పూర్తి సర్వ హక్కులు ప్రభుత్వం కల్పించిందని ఆయన అన్నారు. అలాగే ప్రతి గ్రామంలోనూ స్మశాన వాటిక కొరకు ప్రభుత్వ భూమి ఇవ్వడం ప్రభుత్వ భూమి లేని చోట కొని ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు. కాలీపట్నం జమీందారీ భూములకు కూడా త్వరలో ఒక పరిష్కారం తీసుకురావడం జరుగుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గ లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒక చరిత్ర ఆత్మకళ%ఈ మని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు ఐదు లక్షల ఎకరాలు లాండివి ఉంటే నరసాపురం నియోజకవర్గం తీర ప్రాంతం కావడం వలన పదివేల ఎకరాలు భూములు పేదలకు ఇలా అందించడం మంచి శుభ పరిణామం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎకరాల భూమిని 356 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో డాక్టర్ అచ్యుత అంబరీష్ పాలకొల్లు నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి పార్టీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ( గోపి) నరసాపురం జడ్పిటిసి బొక్కాధా కృష్ణ ఎంపీపీ మైల ఐత్తుల సోని , తాసిల్దార్లు ఎస్ ఎం పాజిల్, జి అనిత కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కొల్లేరు అభయారణ్యాకై సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 23 ప్రభాతవార్త :కొల్లేరు సరస్సు కాంటూర్లు, అభయారణ్య నిర్ధారించడానికి సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి సంబంధిత సర్వే టీంకు తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి లాడర్ సర్వే టీం, రెవిన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖల అధికారులతో సమావేశమై కొల్లేరు కాంటూర్లు, అభయారణ్యాల నిర్ధారణకు చేస్తున్న సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐదో కాంటూరు, పదో కాంటూరు మ్యాపులను త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం కాంటూరులు నిర్ధారించడానికి వచ్చిన హెలికాప్టర్ లిక్విడ్ సిబ్బందితో ఎన్ని రోజుల్లో ఈ సర్వే పూర్తి చేస్తారు, డేటా ఎప్పుడు ఇస్తారు అనే విషయంపై చర్చించారు. అదేవిధంగా కొల్లేరు ప్రాంతాన్ని పరిరక్షించుటకు ఎన్ని కిలోమీటర్లు నిర్ణయించాలి, గణపవరం, కాళ్ళ, ఉండి మండలాల్లో ఏక్కడ వరకు గుర్తించాలి అనేది పరిశీలించాలన్నారు. లాడర్ సర్వే త్వరితగతిన పూర్తి చేయడానికి సర్వే, రెవెన్యూ డిపార్ట్మెంట్లు సహకారం తీసుకోవాలన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నిబంధనల ప్రకారం జోన్ల ఏర్పాటుకు ఖచ్చితంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో లాడర్ సర్వే బృందం, సర్వే, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఆళ్ళ నాని




ప్రభాతవార్త-ఏలూరు : పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. ఏలూరులోని సాయి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రథమ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ సమాజ అభ్యున్నతికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఏలూరు జిల్లాకు సంబంధించి పాత్రికేయుల అక్రిడేషన్ పెండింగ్ సమస్యను జటిలేవ పరిష్కరించామని, పాత్రికేయ సంఘాల విజ్ఞప్తి మేరకు వారి ఇళ్ల స్థలాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల సవరణ కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. దెందులూరు శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి, ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి, పలువురు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదిచేతల ప్రభుత్వం:రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్




భీమవరం నవంబర్ 24 ప్రభాతవార్త : మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ప్రజలు ఇప్పటికే గుర్తించారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో11, 12వ వార్డులలో 66 లక్షల నిధులతో చేపట్టే సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్ళ కాలంలో భీమవరం పట్టణం లో జరిగిన అభివృద్ధి ప్రజల కళ్లకు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ప్రతి వార్డులో కూడా ప్రజల కోరిక, సూచనల మేరకు అభివృద్ధి పనులు జరిగాయని ఆయన వెల్లడించారు. భీమవరం పట్టణాన్ని ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగానే భవిష్యత్తులో కూడా ప్రజలకు డ్రైనేజీ ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం అందిస్తున్న కోటి లీటర్ల మంచినీటి కెపాసిటీని పెంచుతున్నామని ఆయన అన్నారు. అమృత పథకంలో పట్టణంలో మూడు రిజర్వాయర్లను నిర్మించుకోవడం జరిగిందని త్వరలోనే వాటిని ప్రజా వినియోగంలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. రెండో విడతా టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. మరో ప్రక్క వార్డులలో పూర్తిస్థాయిలో సిసి రోడ్లు, డ్రైనేజీ సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఈ ప్రభుత్వం లో ప్రజలు అధికారులను అతి చేరువకు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, ఎం ఇ త్రినాధరావు, పార్టీ నాయకులు తోట భోగయ్య, యర్రం శెట్టి చందు, కామన నాగేశ్వరరావు, నల్లం రాంబాబు, ఏఎస్ రాజు, కండిబిల్లి వెంకట్, వారర్ల ప్రవీణ్, గంటా సుందర్ కుమార్ , దాయం ప్రకాష్, కొండేటి సుధాకర్, పోతుల శేఖర్, బొబ్బ సునీల్, పోతుల యేసు రాజు, బొప్పన గ్రేస్, పాలపర్తి నిర్మల, గద్దం షర్మిల, సాల అశోక్ కుమార్, గుల్లంకి రాజు, సందమూరి అంజనేయులు, చింతాడ శ్రీనివాస్, కాట్రగడ్డ జయకర్, కట్టెడ్డి వెంకటేశ్వరరావు, తాటిపాక ఉదయ్, పోతుల నిరూప, గుల్లంకి వర్థిత్ కుమార్, మేడమాల రవికుమార్, పాలపర్తి జోనా మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులుగా వడ్డాది మధు, సంయుక్త కార్యదర్శిగా సురేష్ ఏకగ్రీవ ఎన్నిక



కైకలూరు, నవంబర్ 24 (ప్రభాతవార్త) : ప్రపంచంలో ఏలూరు జిల్లాకు జరిగిన ఏపీయూడబ్ల్యూజే ఎన్నికల్లో ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులుగా వార్త స్టాఫ్ రిపోర్టర్ వడ్డాది మధు సూర్య ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా జిల్లా సంయుక్త కార్యదర్శిగా కైకలూరు వార్త నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్ది సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో గల సారథి కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి మహాసభ మరియు నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. కార్యవర్గంలో ఐదవసారి పదవులు లభించడం పట్ల పలువురు పాత్రికేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేయడంతో పాటు, జిల్లాలో పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా పాత్రికేయుల సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మధు సూర్య ప్రకాష్ ను ప్రజా ప్రతినిధులు, అధికారులు అభినందించారు.





## చెత్తమీద పన్ను వేసిన ప్రభుత్వం : విడివాడ



అత్తిలి – నవంబర్ 24( ప్రభాత వార్త ):మీ అపార్ట్మెంట్ లో జనంలోకి జనసేన కార్యక్రమన్ని తణుకు నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు సజ్జపురం లోని హరిచంద్ర టవర్స్ , పలు అపార్టుమెంట్ లలో నిర్వహించారు. ఈసందర్భంగా అయనమాట్లాడుతూ చెత్త మీద పన్ను వేసిన చెత్త ప్రభుత్వాన్ని తొందరగా సాగనంపాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. జనసేన, తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి తణుకు నియోజకవర్గంలో జండా ఎగరవేయడం ఖాయమని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ చేసిన సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరికీ తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాసు,తణుకు యూత్ అధ్యక్షులు గర్రె తులసి రామ్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి పంతం నానాజీ, మరియు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు కొమ్మిరెడ్డి సూరి కుమారి, కామవరపు రూప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వాముల వారి కల్యాణం



అత్తిలి – నవంబర్ 24( ప్రభాత వార్త ): అత్తిలి విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. పట్నాల మోహన నాగరాజు భారతి దంపతుల కుమారుడు నాగరాజేష్ , సరోజ దంపతులచే కళ్యాణం ఘనంగా జరిపారు. ఉదయం పూజా కార్యక్రమం జరిపారు. క్రొవ్విడి వెంకన్నబాబు అర్చకత్వంతో పూజా కార్యక్రమాలు జరిగాయి .విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు పట్నాల బాబు , కార్యదర్శి అనుపోజు అప్పలస్వామి ,బల్లంకి ఆచారి. పట్నాల నాగరాజు , ముదపాక బ్రహ్మజీ , తదితరులు పాల్గొన్నారు.విశ్వకర్మ ప్రార్ధన, మహా గణపతి పూజ, గ్రామదేవత ఆవాహనం, అంకురార్పణ , ప్రధాన కలశారాధన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉపాధి కూలీల హాజరు ఫేస్ యాప్ రద్దు చేయాలి



అత్తిలి – నవంబర్ 24( ప్రభాత వార్త ):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీల ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు విధానాన్ని రద్దు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘ జిల్లా అధ్యక్షుడు శాంతి స్వరూప్ కోరారు. సాంకేతిక లోపాలతో పాటు వయసు పైబడిన కూలీలకు ఎన్నో సమస్యలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. . ఫీల్డ్ అసిస్టెంట్లకు సరైన మొబైల్ ఫోన్ సౌకర్యం లేకుండా పని భారం పెంచడం, ఫీల్డ్ అసిస్టెంట్ల వ్యవస్థను పంచాయతీలో విలీనం చేయడం ద్వారా ఉద్యోగులు ఎంతో మనోవేదన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల ఫేస్ యాప్ జీవోను రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కే రమేష్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముద్దాపురంలో జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



అత్తిలి – నవంబర్ 24( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ కి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తణుకు మండలం ముద్దాపురం గ్రామ సచివాలయం పరిధిలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బోడపాటి వీర్రాజు నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడపాటి వీర్రాజు జండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి గడపకు పథకాలను అందేలా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ఎప్పటికి ఇలానే ఉండాలని ప్రజలు మళ్ళీ సి యమ్ గా జగన్ ఉండాలని కోరుకుంటున్నారని తెలిపారు. రాత్రికి అక్కడే బసచేసి, ప్రజలతో మమేకవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ముళ్ళపూడి అన్నపూర్ణ దేవి , ఎంపీపీ రుద్ర ధనరాజు , గ్రామ సర్పంచ్ పద్మావతి , వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బుల్లి నాగు , కన్వీనర్లు, గృహ సారధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 25వ వార్డులో వై ఏపీ నీడ్స్ జగన్




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణం 25వ వార్డులో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సీఎం జగన్ పాలనపై ఆరా తీశారు. అలాగే, సంక్షేమ పథకాల గురించి వైసీపీ నాయకులు వివరించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, కౌన్సిలర్ ఉగ్గం దుర్గాప్రసాద్, నేకూరి కిషోర్, అయినాల వెంకటరమణమూర్తి, సంకు సురేష్, ఎల్వీఆర్, గోడపాటి రాధాకృష్ణ, గెద్దాడ శ్రీను, పెసరగంటి త్రిమూర్తులు, మేకా సుబ్రహ్మణ్యం, కంచుమర్తి ప్రకాష్, గుబ్బల అబ్బాస్, పంది రాజా, మహ్మద్ అఫీజ్, షేక్ అమీర్, ఉగ్గం సూరయ్య, నాగు,గ ఓపీ పాల్గొన్నారు.

## నిడదవోలు 1వ వార్డులో డిస్ప్లే బోర్డు ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ



నిడదవోలు నవంబర్ 24 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం ఫోటో వార్డులో ఆంధ్రప్రదేశ్కి జగనన్న ఎందుకు కావాలి అనే ప్రోగ్రాంలో భాగంగా ఒకటో వార్డు లో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలకు సంబంధించిన డిస్ప్లే బోర్డును మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆవిష్కరించారు.ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం లో భాగంగా సచివాలయం వద్ద ప్రజలతో సమావేశం నిర్వహించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం వార్డులో పార్టీ జెండాను ఆవిష్కరించారు .అనంతరం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వై.సి.పి అధ్యక్షులు ముంగండి కృపానందం , జిల్లా వై.ఆర్.సి.పి సెక్రటరీ మద్దిపాటి ఫణీంద్ర , మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగుల వెంకటలక్ష్మి , యలాగడ బాలరాజు , కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల ముకుందరావు షేక్ వజీరుద్దీన్ , షేక్ షాకీరా బేగం , మద్దిపాటి నాగశ్రీ , మానుపాటి లక్ష్మీ , ఆరుగొల్లు వెంకటేశ్వర్లు కొత్తపల్లి సుప్రియ , ఆలమూరి భారతి సచివాలయ కన్వీనర్లు %వీఁం% షఫీర్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ఆసుపత్రి మూతబడి ఆరేళ్లు



చాట్రాయి,నవంబర్24, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయుర్వేదం ఆసుపత్రి మూతబడి అరేళ్లకు దగ్గర పడింది. కేంద్ర ప్రభుత్వం నిధులతో ఈ ఆసుపత్రిని ఎంతో ఆర్భాటంగా ప్రారంభం చేయగా కొంతకాలం పాటు ఆయుర్వేద వైద్యుడుని నియమించారు. ఈ ప్రాంతంలో చాలామంది ఆయుర్వేద ఆసుపత్రి వైపు మొగ్గుచూపుతుండగా అంతలోనే మూతబడింది. నిత్యం తాళవేసి ఉండటం తప్ప మందులు ఇచ్చే నాధుడే కరువు కావడంతో ఆయుర్వేద మందులకు అలవాటు పడిన ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం నిధులు పుష్కలంగా కేటాయించి ఆసుపత్రులు ప్రారంభిస్తే ఎందుకు మూతపడ్డాయో సమాధానం చెప్పే నాధుడే కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయుర్వేద వైద్యాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆసుపత్రులను వెంటనే వైద్యుడుని నియమించి తెరిపించాలని పలువురు కోరుతున్నారు.

## ఆటోలకు వేగ నియంత్రణ అవసరం.



ఆగిరిపల్లి నవంబర్ 24 ప్రభాత వార్త. :గ్రామాల్లో పట్టణంలో ఆటోలకు వేగనియంత్రణ అవసరమని ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు అన్నారు. రహదారుల ప్రమాద నివారణ కొరకు స్కూల్ కళాశాల పిల్లలు తీసుకెళ్లే ఆటోడ్రైవర్లకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఆటోలో ఉండే విద్యార్థిని విద్యార్థులను సురక్షితముగా విద్యాసంస్థల నుండి వారి గమ్యస్థానాలకు చేర్చాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మీ మీద నమ్మకంతో ఆటోలలో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ సొంత బిడ్డల లాగా చూసుకొని ఇళ్ల వద్దకు చేర్చాలన్నారు. విద్యార్థులు ఆటోలో ప్రయాణించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## కార్గో ఆదాయవివరాలను సమీక్షించిన ఆర్టీసీ డైరెక్టర్



అత్తిలి – నవంబర్ 24( ప్రభాత వార్త ):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ బోర్డు డైరెక్టర్ ఏ.రాజారెడ్డి తణుకు డిపో కార్గో కార్యాలయం లో కార్గో ఆదాయ వివరాల పై సమీక్షించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మెప్పు పొందాలని అన్నారు. కార్గో ఆదాయం పెంచే అవకాశాలు మెరుగుపర్చుకోవాలని అందుకు తగిన సూచనలు చేశారు. అనంతరం గ్యారేజ్ ఆవరణలో మొక్కను నాటారు. ఇటీవల గాయపడ్డ డిపో మేనేజర్ సప్పా గిరిధర్ కుమార్‌ను పరామర్శించారు.

## దిశా చట్టంపై విద్యార్థులకు అవగాహన

అత్తిలి – నవంబర్ 24( ప్రభాత వార్త ):అత్తిలి డిగ్రీ కళాశాలలో దిశా చట్టంపై భీమవరం దిశా పోలీస్ స్టేషన్ ఎస్ ఐ జయలక్ష్మి హెచ్సి బి. శ్రీనివాసరావు , కానిస్టేబుల్ ప్రసాద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాక్సో చట్టం , దిశా చట్టం ద్వారా మహిళలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు దిశా యాప్ ను నమోదు చేసుకోవాలని కోరారు. . కళాశాల ప్రిన్సిపాల్ పి . రామశర్మ , ఎం.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ బిరా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. .

## కీచక ఉపాధ్యాయుడు సోమరాజు పై వేటు.....

ఉండి. నవంబర్24. ప్రభాత వార్త :కీచక ఉపాధ్యాయుడు పి .సోమరాజుపై విద్యాశాఖ వేటు వేసింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ఒక ప్రకటన విడుదల చేశారు. తాడేరు కు చెందిన సోమరాజు ఎండిగండి గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. పాఠశాలలోని మైనర్ బాలికను ప్రేమ, పెళ్లి, ఆపై అత్యాచారం వంటి చర్యలకు పాల్పడటంతో విద్యాశాఖ సోమరాజు పై శాఖాపరమైన చర్యలు తీసుకుంది. సోమరాజును విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే సోమరాజు ను ఫోక్ చట్టంపై కేసు నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించిన విషయం ఇదితమే.

## చినమల్లంలో జగనే ఎందుకు సీఎం కావాలనే కార్యక్రమం



పెనుమంట్ర, నవంబర్–24, ప్రభాతవార్త: పెనుగొండ మండలం చినమల్లంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు సీఎం కావాలంటే? కార్యక్రమం స్థానిక సచివాలయం వద్ద మాజీమంత్రి ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు ఆదేశాల మేరకు జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం వైసీపీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు పిల్లి రాంబాబు, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దంపనబోయిన బాబురావు, జేసియస్ మండల కన్వీనర్ సాక సుబ్రహ్మణ్యం, జిల్లా నాయకులు పోదూరు రామయ్య, మండల ఎస్సీ ,బీసీ సెల్ అధ్యక్షులు పలివెల శ్రీను, కాసాని శ్రీను, మండల లీగల్ సెల్ అధ్యక్షుడు సరిళ్ళ లాజర్, దంతులూరి రామచంద్ర రాజు, గంద్రౌతు అప్పారావు, గ్రామ నాయకులు, వాలంటీర్లు, గృహసారధులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పారిజాతగిరిలో ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీక శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, తోమల సేవ, అష్టదళ పాదపద్మారాధన, లక్ష్మీ సహస్రనామార్చన, ఏకాంత సేవ వంటి పూజలు జరిగాయి. ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు బ్రహ్మత్వంలో పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మాదాసు నాగ సుబ్బారావు దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. భక్తులు విరివిగా దర్శించుకున్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు.

## రహదారి నియమాలు పాటించాలి



నిడమర్రు, నవంబరు 24, ప్రభాతవార్త : ఆటోడ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించాలని నిడమర్రు ఎస్సై ఆర్.శ్రీను అన్నారు. శుక్రవారం నిడమర్రు పోలీస్ స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి బీమా తప్పనిసరిగా ఉండాలని ఎస్సై శ్రీను ఆటోడ్రైవర్లకు సూచించారు. డ్రైవర్ పక్కన ఎవరినీ కూర్చోబెట్టరాదని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన మూడవ హిందూ ధర్మ పాదయాత్ర



పెనుమంట్ర, నవంబర్–24, ప్రభాతవార్త: పెనుమంట్ర నుండి ఆలమూరు, మార్టేరు, నెగ్గిపూడి మీదగా ఆచంట వరకు హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 22 కిలోమీటర్లు మూడవ హిందూ ధర్మ పాదయాత్ర శనివారం చేపట్టినట్లు తేతలి సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ పాదయాత్రను తేతలి సుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ పాదయాత్రలో 150 మంది మహిళలు, యువకులు, పురుషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలమురులోని శివాలయం, మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ చిన బాబు, అల్లం భాస్కర రెడ్డి, అల్లం బుల్లిరెడ్డి, తేతలి సుధీర్ రెడ్డిని సన్మానించారు. ఇటువంటి పుణ్య కార్యక్రమలు మరిన్ని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామిరెడ్డి, గణపతి రెడ్డి, నర్సిరెడ్డి, జంపన శ్రీనివాసరాజు, తేతలి గోపిరెడ్డి, తాత రాజు, సాయి నారాయణ రెడ్డి, దాని రెడ్డి, గోపిరెడ్డి, ద్వారంపూడి రామకృష్ణారెడ్డి, కోణాల గణేష్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## దళిత శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



పెనుమంట్ర, నవంబర్–24, ప్రభాతవార్త: నేడు ఏలూరులో జరిగే దళిత శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ మరియు పశ్చిమగోదావరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కా సాయిబాబు పిలుపు ఇచ్చారు. శనివారం మండలం లోని ఓడూరు లో శుక్రవారం దళిత శంఖారావం పిలుపు భాగంగా దళితులపై జరుగుతున్న ధమనకాండ కు నిరసనగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ శంఖారావంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ దళిత నాయకులందరూ పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలమూరు రాజేష్, జంగం చిట్టిబాబు, పీతల బాబ్జి, వజ్రపు చంద్ర, గంటా శ్రీను, కటికిదల రవికుమార్, గండి రజినీకాంత్ పాలమూరు జీవరత్నం, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అదొగతి పాలు చేశారు



నూజివీడు– ప్రభాతవార్త : నూజివీడు నియోజకవర్గం టీటీపీ ఇంచార్జి ముద్దరబోయన చాట్రాయి, నవంబర్ 24, ప్రభాతవార్త ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని నూజివీడు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు గారు అన్నారు. బాబు ష్యూరిటీ– భవిషత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని తేదేపా నేతలతో కలిసి చాట్రాయి మండలం, చనుబండ పంచాయితీ లోని సురంపాలెం గ్రామంలో పర్యటించారు.రానున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉపాధ్యాయులను, నాలుగో తరగతి ఉద్యోగుల ను నియమించేందుకు నిర్ణయం తీసుకోవడంతో జగన్ వెన్నులో వణుకు పుట్టిందన్నారు. సచివాలయ, గ్రామ వలంటీర్లతో ఎన్నికలకు వెళ్దామనుకున్న జగన్‌కు ఈసీ దెబ్బకొట్టిందని తెలిపారు. చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ రావడం, లోకేష్ పాదయాత్ర పునః ప్రారంభం, ఈసీ నిర్ణయం, రాష్ట్ర ఆర్థిక విధానాలపై గురువారం హైకోర్టులో పిటీషన్ స్వీకరించి నోటీసులు ఇవ్వమనడంతో జగన్‌కు ఏమి చేయాలో పాలుపోలేదన్నారు. జగన్ రెడ్డి పతనం ఇక మొదలైందని పేర్కొన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించారని ఆరోపించారు. వందల కోట్ల రాయితీ రుణాలను గత ప్రభుత్వం అందించిందని గుర్తు చేసారు. వైకాపా ప్రభుత్వం 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఈ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ కావాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ముద్దరబోయిన అన్నారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, మరిడి చిట్టిబాబు,నక్కా రాము , పుచ్చకాయల నోబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పోటీల విజేతలు




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వివిధ పోటీల్లో స్థానిక సుబ్బారెడ్డి కాలనీ ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు ప్రతిభకనబర్చి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. చదరంగం సీనియర్స్‌లో ద్వితీయం, జూనియర్స్‌లో ద్వితీయ, తృతీయ, క్విజ్ పోటీలు సీనియర్‌లో ద్వితీయ, తృతీయ స్థానాలు, జూనియర్స్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, డ్రాయింగ్ సీనియర్స్‌లో ద్వితీయం, జూనియర్స్‌లో స్పెషల్ ప్రైజ్, వ్యాసరచన సీనియర్స్, జూనియర్స్‌లో ద్వితీయం, వక్తృత్వం సీనియర్స్‌లో ద్వితీయ, స్పెషల్ ప్రైజ్, జూనియర్స్‌లో ప్రథమం, లెమన్ అండ్ స్పూన్ సీనియర్స్, సీనియర్స్ ప్రథమ, ద్వితీయ స్థానాలు, సబ్ జూనియర్స్‌లో ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్కూలు ఆవరణలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజారెడ్డి, డైరెక్టర్లు సత్యనారాయణరెడ్డి, సుభాష్‌రెడ్డి, సింధూషా రెడ్డి పాల్గొన్నారు. కాగా, సత్యసాయి సేవా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో డివిజన్ ఫస్ట్ సాధించిన డింపుల్ సాయి సహస్రను సత్కరించారు.

## నూకాలమ్మ ఆలయానికి రూ.50,116లు విరాళం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీనూకాలమ్మ ఆలయ అభివృద్ధికి శుక్రవారం యార్లగడ్డ రత్నకుమార్ రూ. 50,116లను విరాళంగా అందజేశారు. తొలుత అమ్మవారికి శుక్రవారం కావడంతో నిత్య పూజలతో పాటు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు జరిపించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాత రత్నకుమార్‌ను ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ అభినందించారు. దాత రత్నకుమార్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించిన సమయంలో ఏదో తెలియని తన్మయత్వం కలుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధికి తాను సహకరించడం పూర్వజన్మసుకృతంగా పేర్కొన్నారు. కాగా, కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 26వ తేది సాయంత్రం 4 గంటల నుంచి 57వ చండీ హెూమం, 27న శివపార్వతుల కళ్యాణం, లక్ష దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ రాజాన పండు తెలిపారు. మనోజ్ శర్మ, నూకాంబిక సేవా బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారని ఆలయ మేనేజర్ చిటికెన రాంబాబు తెలిపారు.

## కార్మిక కర్షక సమస్యలపై మహాధర్నా



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే కార్యక్రమంతో దేశ వ్యాప్తంగా రైతాంగాన్ని మోడీ ప్రభుత్వం ఆందోళనకు గురి చేసిందని, దీనికి నిరసనగా ఈ నెల 27, 28వ తేదిల్లో కార్మిక కర్షఖ సమస్యలపై విజయవాడ నగరంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాధర్నాలో కార్మికులు, కర్షకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## స్మశాన వాటికలో బోరు వేయించిన రామకోటయ్య

### - ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నందుకు గ్రామస్తులు హర్షం



చాట్రాయి, నవంబర్ 24, ప్రభాతవార్త : స్మశాన వాటికలో బోరు వేయించడంపై చీపురుగూడెం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్యకు అభినందనలు తెలియచేశారు. ఇటీవల చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిన్నం రామకోటయ్యను ఆ గ్రామ ప్రజలు మరియు ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల చందు కలిసి మేకల బజార్ లో ఉన్న స్మశాన వాటికలో నీరు లేక ఇబ్బంది పడుతున్నామని విన్నవించారు. దీనిపై స్పందించిన రామకోటయ్య స్వంత నిధులతో బోరు వేయిస్తానని హామీ ఇవ్వడంతో పాటు శుక్రవారం బోరువెయ్యగా నీరు కూడా పుష్కలంగా పడటంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుండి ప్రజాప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ స్పందించకపోవడంతో ఇప్పటివరకు నానా ఇబ్బందులు పడ్డామని దాతృత్వం కలిగిన వ్యక్తి చిన్నం రామకోటయ్య మా గ్రామానికి రావటం హామీ ఇవ్వడం ఎంతో తృప్తినిచ్చిందని పలువురు కొని ఆడారు. చాలామంది ప్రజాప్రతినిధులు హామీలు ఇవ్వటమే తప్ప నెరవేర్చడం చేతకాని వారే ఎక్కువగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చిన్నం తీసుకున్న మంచి నిర్ణయం ఈ ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీపురుగూడెం మాజీ ఎంపీటీసీ మేకల చందు, గ్రామస్తులు విరివిగా పాల్గొన్నారు.

## కులగణనలో పంచవృత్తులను విశ్వబ్రాహ్మణగా నమోదుచెయ్యాలి




భీమవరం, నవంబరు 23 (ప్రభాతవార్త కులగణనలో పంచవృత్తులను విశ్వ బ్రాహ్మణగా నమోదుచెయ్యాలని పశ్చిమగోదావరి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కోరింది. శుక్రవారం రాయలం విశ్వబ్రాహ్మణకమ్యూనిటీ హాలు నందు కులగణనపై అవగాహన కొరకు ఉమ్మడిజిల్లా విశ్వబ్రాహ్మణసంఘ కార్యవర్గసమావేశం సంఘ అధ్యక్షులు సత్యావెత్తశ్రీనివాస్ అధ్యక్షతనజరిగింది సమావేశంలో ప్రభుత్వంచేయుచున్న కులగణన విధివిధానాలగురించి వివరిస్తూ కరపత్రాన్ని సంఘనాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 27న కుల గణన సందర్భంగా విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గానికి సంబంధించిన కొంత వివరణ ఇవ్వవలసిన ఆవశ్యకత ఉందన్నారు. విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గం ప్రత్యేకంగా వడ్రంగం, కమ్మరం, కంచరం, స్వర్ణం, శిల్పం, జ్యోతిష్య పౌరోహిత్యం మొదలైన కులవృత్తులు కలిగి ఉందన్నారు దానికి విశ్వ బ్రాహ్మణ వర్గం వారు చాలామందికి అవగాహన లోపం వల్ల తమ జాతి పేరు విశ్వబ్రాహ్మణులు, విశ్వ కర్మ అయినప్పటికీ వృత్తిని తమ కులం పేరుగా అంటే వడ్రంగులని, కంచరని, కమ్మరని కంసాలిని ఇలా అనేక పేర్లతో చెబుతున్నారన్నారు. జనాభా లెక్కల సేకరణ చేసే అధికారులు కూడా అదే విధంగా వ్రాస్తే జనాభా లెక్కలు వివిధ విభాగాలుగా విడిపోయి సమగ్రంగా లెక్కలు తెలనిపరిస్థితి ఏర్పడుతుందన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి అప్పల భక్తులశివకేశవరావు (శివశ్రీ) మాట్లాడుతూ కులగణన కోసం ఇంటింటికి వచ్చే శిబ్బందికి వృత్తిపేర్లుకాక విశ్వబ్రాహ్మణ విశ్వ బ్రాహ్మణ, విశ్వ కర్మ, కంసాలి, అగసాలి, కమ్మరి మొదలైన పేర్లతో ఉన్నదని అలాకాక ఒకే సామాజిక వర్గంగా విశ్వబ్రాహ్మణ గానే ఒకే సీరియల్ నెంబరు లోనమోదుచెయ్యాలని కోరారు. ఈసమావేశంలో వర్కింగ్ సెక్రటరి యండపల్లి పాండురంగాచార్యులు, కోశాధికారి ముంగంద శివగణేశ్, జిల్లామహిళా అధ్యక్షులు చిట్టూరి కనకదుర్గ, రాయలం విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కొమ్మోజు విశ్వేశ్వరావు, ఉంగుటూరుమండల సంఘ అధ్యక్షులు అనుపోజు వీరబ్రహ్మం, వీరవాసరం మండలసంఘం అధ్యక్షులు కొడవటికంటి ఈశ్వరరావు, పాలకొల్లు సంఘ ప్రధానకార్యదర్శి గురజాపు లాల్ బహదూర్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలి -ప్రజాపంథ డిమాండ్



వీరవాసరం, నవంబర్ 24(ప్రభాత వార్త: రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా మేడేపల్లి సచివాలయం వద్ద పార్టీ మండల కార్యదర్శి సోడదాసి చంద్రరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి సిరికొండ రామారావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ముంపులో లేని మేడేపల్లి రామవరం గ్రామపంచాయతీ లోని భూములకు వ్యవసాయ రుణాలు ఇవ్వాలని. వైయస్సార్ జలకళ ద్వారా రైతుల పొలాల్లో బోర్లు వేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ సచివాలయ కార్యదర్శి కి వ్యవసాయ శాఖ సంబంధిత అధికారికి రైతాంగ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. మేడేపల్లి,రామవరం గ్రామపంచాయతీలో గల రైతులు బ్యాంకు రుణాలు ఇవ్వకపోవడం వల్ల ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి తెచ్చుకొని బాకీలు చెల్లించలేని స్థితిలో ఉన్నారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలని ముంపుతో సంబంధంలేని మేడేపల్లి రామవరం పంచాయతీ రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని. వైయస్సార్ జలకళ ద్వారా రైతుల పొలాలలో బోర్లు వేయించి మోటార్లు వేసి పంట పొలాలకు సాగునీరు అందించాలని పేదవారి ప్రాజెక్టు కాలువలు మరమ్మత్తులు చేయించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డల ముత్యాలరావు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని వరికి 3000/రూపాయలు పత్తికి 10000/ రూపాయలు మినుములకు పెసరకు కింటాకు 15000/రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు మేడేపల్లి ఎంపీటీసీ తుర్రం తమ్మయ్య పార్టీ డివిజన్ నాయకులు కట్టం వీరస్వామి కట్టం ముత్యాలరావు రైతు సంఘం మండల నాయకులు ఇందూరి శ్రీను,పోతయ్య, పార్టీ మండల నాయకులు లంకపల్లి శివ, నాగేశ్వరావు మహిళా సంఘం నాయకురాలు నిరమ్మా, కారం భాస్కర,కట్టం సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల క్లైమ్లను త్వరితంగా పరిష్కరించాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 24 (ప్రభాతవార్త : ఓటర్ల జాబితా సవరణ భాగంగా అత్యంత జాగ్రత్తగా క్లెయిమ్స్ పరిశీలనను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకు పైగా పెండింగ్ లో ఉన్న ఫారమ్‌లు, ఎస్ఎస్ఆర్-2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనామలీస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్ పై రిపోర్ట్ లు, ఎపిక్ కార్డుల జనరేషన్ %‌, పంపిణీ, బీఎల్ఓలు, బీఎల్ఏలు, తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, డిఆర్ఓ కె.కృష్ణవేణి, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, ఇఆర్ఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ క్లెయిమ్స్ డిస్పోజల్ చేసేటప్పుడు నాణ్యతగా చేయాలన్నారు. క్లెయిమ్స్ డిస్పోజల్ లో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని, రాజకీయ పార్టీల ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి రాజీకి ఒడరాదన్నారు. వీడియోకాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి నియోజకవర్గాల ఇఆర్ఓలతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి క్లెయిమ్స్ లను పకడ్బందీగా పరిష్కరించాలన్నారు. క్లెయిమ్స్ డిస్పోజల్ లో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని, రాజకీయ పార్టీల ఫిర్యాదుల పరిశీలన ప్రక్రియను పరిశీలించి, క్లెయిమ్స్, ఫిర్యాదులను ఎలా పరిశీలించి డిస్పోజ్ చేస్తున్నారో ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి ఫామ్ 7 దరఖాస్తులను ఎలా డిస్పోజ్ చేస్తున్నారు, ఏమేమి చెక్ లిస్ట్ పెడుతున్నారు అనేది జాగ్రత్త చూసుకోవాలన్నారు. ఏఈఆర్ఓలు, ఈఆర్ఓలు వద్దనున్న క్లెయిమ్స్ లను ప్రాపర్ ఫైలింగ్, డాక్యుమెంటేషన్, ప్రాపర్ అక్నాలెడ్జిమెంట్ లతో డిస్పోజ్ చేయాలన్నారు. ఎస్ఎస్ఆర్ -2024లో భాగంగా జిల్లాలో పెండింగ్ ఉన్న ఫామ్ 6, 7, 8 దరఖాస్తులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ఆయా దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరిస్తున్నారు. ఫామ్ 7 దరఖాస్తులను అత్యంత నాణ్యతగా పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలన చేయడంలో జాప్యం ఉండరాదన్నారు. తొలగింపులకు సంబంధించి పోలింగ్ స్టేషన్ వారిగా రెండు శాతం అధికంగా తొలగింపులు చేసి ఉంటే వాటి పరిశీలన చేయాలన్నారు. అనోమలీస్ పెండింగ్ దరఖాస్తులను సంబంధించి రెండు రోజుల లోపు అప్డేట్ పూర్తి చేయాలన్నారు. జంక్ క్యారెక్టర్స్, 108 పైన ఎలక్టోర్స్ ఉన్నవాటికి సంబంధించి వెంటనే తనిఖీ చేసి పరిష్కరించాలన్నారు.

## రైతులను ఆదుకోవాలి :కోనాలా భీమరావు



భీమవరం నవంబర్ 24 (ప్రభాతవార్త): వర్షాభావ పరిస్థితులు కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను యుద్ధప్రాతిపదికన ఆదుకోవాలని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు కారణంగా పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం భీమవరం కలెక్టరేట్లో రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 474 మండలాల్లో పంటలు ఎండిపోయి రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని, రైతులతో సహా రైతు కూలీలు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతే రాజు, జై కిసాన్ నినాదాలు, ప్రకటనలకే పరిమితమని, తమది రైతుల ప్రభుత్వమని చెప్పుకునే పాలకులు వెంటనే కేంద్ర బృందాలను కరువు మండలాలకు పంపించి ఉదారంగా సాయం చేయాలని కోనాల డిమాండ్ చేశారు. ఎకరాకు ఆహార పంటలకు 50 వేలు, వాణిజ్య పంటలకు 70 వేలు, ఉద్యానవన పంటలకు లక్ష రూపాయలు చొప్పున భీమాతో రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, రైతు కూలీలకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. వర్షాభావ ప్రభావంతో నష్టపోయిన రైతులను, రైతు కూలీలను ఆదుకోవాలని ఈ నెల 20, 21తేదీల్లో విజయవాడలో 30 గంటల నిరాహారదీక్షలు చేపట్టామని, నేడు కలెక్టర్ లకు వినతిపత్రాలు అందచేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్, ఉండి సిపిఐ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి : ఆళ్ల నాని





ప్రభాతవార్త–ఏలూరు : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆళ్ల నాని అధికారులను ఆదేశించారు. స్థానిక 18వ డివిజన్ లో ఇటీవల నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై ఆయన శుక్రవారం అధికారులలో సమీక్ష నిర్వహించారు. విద్యుత్, ప్రజారోగ్యం, పారిశుధ్యం, తాగు నీటి సరఫరా, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 18వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

**–డిసెంబర్ 10 నుంచి క్షేత్ర స్థాయి సమీక్షలు : ఆళ్ళ నాని**

ఇప్పటి వరకూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన వార్డులలో డిసెంబర్ 10 నుంచి క్షేత్ర స్థాయి సమీక్షలు నిర్వహిస్తానని ఆళ్ల నాని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం విషయమై అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని ఆయన అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదబాబు, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, డిప్యూటీ మేయర్ ఎన్.సుధీర్ బాబు, గుడిదేసి గుడిదేసి శ్రీనివాస రావు, ఏఎంసీ చైర్మన్ నెర్సు చిరంజీవులు, నగర కమిషనర్ వెంకటకృష్ణ, కార్పొరేటర్ జగదీష్, ఎంహెచ్ఓ మాలతి, పిఓ కృష్ణ మూర్తి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉండి పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ ఎస్పీ. సుబ్బరాజు...



ఉండి. నవంబర్24. ప్రభాత వార్త : ఉండి పోలీస్ స్టేషన్ అడిషనల్ ఎస్పీ ఏ.వి. సుబ్బరాజు శుక్రవారం సందర్శించి రికార్డులను ఫైల్ ను తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలోని పలు క్రైమ్ కేసులకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సీ.ఐ. సత్యనారాయణ తో కొద్దిసేపు ముచ్చటించారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మీడియాతో మాట్లాడుతూ గతంలో స్టేషన్లో రికార్డులు నిర్వహణ అంత సక్రమంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డులపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. స్టేషన్లో కొన్ని తప్పులు చోటు చేసుకున్నాయని జనరల్ ఎంక్వయిరీ వేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. రికార్డుల లో అక్రమాలను గుర్తించామని పేర్కొన్నారు. వాటిని ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తామని తెలిపారు. రికార్డులు నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించిందని పేర్కొన్నారు. వాటిపై శాఖాపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఎండగండి సంఘటన దురదృష్టకరమన్నారు. హిందీ ఉపాధ్యాయుడు సోమరాజుపై కేసు దర్యాప్తును వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

## ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు సద్విని చేసుకోండి



ఆగిరిపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త :మండలం పరిధిలోని సీతారాంపురం సచివాలయం వద్ద ఎల్పిజి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్పిజి సేల్స్ మేనేజర్ విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ దారులు గ్యాస్ వినియోగం జాగ్రత్తలు గురించి వివరించారు. ఇంత వరకు దరఖాస్తు చేసుకొనే వారికి వరిష్కారం తెలియం చేసారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అత్తి మురళి మోహన్ రావు,పార్వతి, గాస్ ఏజెన్సీ నిర్వహకులు పాలడుగు శ్రీనివాస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ రచయిత భమిడిపాటి, సినీనటులు వంగరల జయంతి వేడుకలు



భీమవరం నవంబర్ 24 ప్రభాతవార్త : ప్రముఖ సినీ రచయిత6సంవత్సరాల క్యాలెండర్ సృష్టికర్త భమిడిపాటి రాధాకృష్ణ, ప్రముఖ సినీనటులు వంగర వెంకట సుబ్బయ్య జయంతి కార్యక్రమాలను శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నరసయ్య అగ్రహారంలో నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాధి శ్రీనివాస్, ప్రజా నాట్య మండలి జిల్లా నాయకులు ఎస్ కే చాన్ భాషా మాట్లాడుతూ రచన రంగానికే భాష్యం చెప్పిన భమిడిపాటి రచనలు దట్టావేదంతం, ఇదేమిటి, భుజంత్రి, కీర్తి శేషులు వంటివి యుగాంతం వరకు నాటక రంగంలో నిలిచిపోయాయని అన్నారు. వంగర వెంకట సుబ్బయ్య మాయాబజార్, తెనాలి రామకృష్ణ లాంటి చిత్రాలలో నటించారని, 300 పై ప్రాచీన కళాకారునిగా ఎదిగారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భమిడిపాటి, వంగర లకు భీమవరంతో అనుబంధం ఉందని, మా పిన తండ్రి మంబు యింటికి రావడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కొండ్రు శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

## భూ హక్కు పత్రాలు అందజేత....

ఉండి. నవంబర్24. ప్రభాత వార్త.: అసైన్డ్ భూముల పై అర్హులైన లబ్ధిదారులకు భూ హక్కు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని ఉండి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహా రాజు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ ఏడిద శ్రీనివాస్ అధ్యక్షతన లబ్ధిదారుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇన్చార్జ్ నరసింహా రాజు హాజరయ్యారు. నరసింహారాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ ఉండి మండలంలో తానేటి సుబ్బులు ఎకరం, కడిమి సాయిబాబు 58 సెంట్లు లబ్ధిదారులకు హక్కు పత్రాలను ఇచ్చారు. కాళ్లకు సంబంధించి 24 మందికి హక్కు పత్రాలను ఇచ్చినట్లు ఆయా మండలాల తాసిల్దార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలు తాసిల్దార్లు విఆర్వోలు పాల్గొన్నారు.

## దువ్వలో జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమం

అత్తిలి– నవంబర్ 24 (ప్రభాత వార్త):ఆంధ్రప్రదేశ్ కి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో , తణుకు మండలం దువ్వ 1 గ్రామ సచివాలయం పరిధిలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బోడపాటి వీర్రాజు నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోడపాటి వీర్రాజు చేతుల మీదుగా జండా ఆవిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి గడపకు పథకాలను అందేలా జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఈ అభివృద్ధి, ఎప్పటికి ఇలానే ఉండాలని ప్రజలు మళ్ళీ సి యమ్ గా జగన్ ఉండాలని కోరుకుంటున్నార న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అడ్డా బాబు జడ్పీటీసీ ముళ్ళపూడి అన్నపూర్ణ దేవి ఎంపీపీ రుద్ర ధనరాజు ఎంపీటీసీ పెనమాక అశోక్, ఎంపీటీసీ తాతపూడి శ్రీనివాస్ , నీలం ఆనంద్ , దాశెట్టి వేణు ,వైఎస్ఆర్సిపి గ్రామ యువజన అధ్యక్షులు సునీల్ , కన్వీనర్లు, గృహ సారథులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో మంచినీటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి 166 కోట్లు

### ప్రసాదరాజు వెల్లడి



నరసాపురం ప్రభాతవార్త : గత 70 సంవత్సరాలుగా అంతంత మాత్రంగా అభివృద్ధికి నోచుకున్న నరసాపురం పట్టణంను ఒక ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు నరసాపురం పురపాలక సంఘం పరిధిలో శ్రీహరి పేట సచివాలయం పరిధిలో 1,2, వార్డులకు సంబంధించి శుక్రవారం జరిగిన వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమమునకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడాతు నరసాపురం మున్సిపాలిటీ ఏర్పడి 70 సంవత్సరములు అయినదని అన్నారు. అప్పటి జన సమీకరణ బట్టి ఏర్పాటుచేసిన మంచినీటి చెరువును..ప్రస్తుత జనాభాను దృష్టిలో పెట్టుకొని ఆధునికరించి సుందరీకరణ చేయడం జరుగుతుందన్నారు. రూ:82 కోట్ల రూపాయలతో త్రాగునీరు ప్రజలకు అందించాలని శాశ్వతమైన పనులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. రూ:84, కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను త్వరలో చేపడతామని ఆయన అన్నారు. పట్టణంలో అంతంత మాత్రము గానే ఉన్న బస్టాండు, ప్రభుత్వా ఆసుపత్రి ,ప్రజలు ఆహ్లాదముగా గడుపుటకు కాటన్ పార్క్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఒకటి ,రెండు వార్డుల్లో 1,240, కుటుంబాల ఉండగా ఎనిమిది వేల మంది వివిధ రూపాల్లో ప్రభుత్వం అందిస్తున్న లబ్ధిలను పొందుతున్నారని ఆయన అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలంలో రెండు వార్డుల్లో కలిపి రూ: 32.81 కోట్ల రూపాయల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేయడం జరిగిందన్నారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చి పేదవాడికి నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. గతంలో పింఛన్లు రేషన్ బియ్యం కొరకు పాడుగాపులు పడేవారని ఇప్పుడు నేరుగా ఇంటివద్దకి తీసుకొచ్చి అందిస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పరిపాలనలో వ్యత్యాసం గమనించాలని కోరారు. ఈ ప్రభుత్వం విద్య ఆరోగ్యం కొరకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి డ్వాక్రా రుణాలను అందించి వారు కట్టవలసిన బ్యాంకు వడ్డీని కూడా ప్రభుత్వమే భరాయించి నాలుగు విడసలుగా కట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. కాపు నేస్తం ,చేయూత, రైతు భరోసా,కుల వృత్తుల వారికి మత్స్యకార భరోసా, వీవర్స్, రజకులు, నాయి బ్రాహ్మణులు, టైలర్,ఆటో ,ఇలా అన్ని వర్గాల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం పింఛను పెంచుకుంటూ జనవరి నెల నుండి 3, వేలు రూపాయలు అందిస్తామని ఆయన అన్నారు. ఇన్ని మంచి పనులు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండి సాక్షులుగా నిలబడాలని ఆయన కోరారు. ముందుగా స్థానికంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ,ఒకటి రెండు వార్డులో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి వివరాలు తెలిపే డిస్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డా: కె వెంకటేశ్వరరావు, భూసారపు జయప్రకాష్, వై .కె.ఎస్, బొంతు రాజశేఖర్, కాగిత%శీ% భవాని, , సిరా కాంతమ్మ, గోరు సత్తిబాబు, బర్రె లీల,నేతల జయరాజు, కొల్లి శామ్యూల్, పాలవలస వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు .

## యస్సి, యస్టీ ల పై అగాత్యాల నిరోధం పై దృష్టి పెట్టాలి :కలెక్టర్ ప్రశాంతి




భీమవరం నవంబరు 24 ప్రభాతవార్త :యస్సీ , యస్టి తెగలపై అఘాయిత్యాలు, నేరాలు నిరోధించేందుకు సంబంధిత అధికారులు, సభ్యులు ప్రత్యేక దృష్టిపెట్టి పెట్టాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు. శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో పౌర హక్కుల రక్షణ (పి సి ఆర్ ) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు అట్రాసిటీల నిరోధక పిఓ ఏ చట్టాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగు సమావేశం జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లా స్థాయి సమావేశంతో పాటు డివిజన్ స్థాయిలో కూడా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై పరిష్కారం ఆలస్యం అయినా, జరగకపోయినా సంబంధిత అధికారులను పిలిపించుకుని మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు. క్రిమినల్ కేసు విషయంలో బాధితులకు ఎంతవరకు నష్టపరిహారం అందించగలమో అంత పరిహారం అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీలకు గ్రీవెన్స్ డే నిర్వహించామని అయితే ఒకటి, రెండు కేసులు మాత్రమే వచ్చాయని అందుచేత కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. సభ్యులు కోరిక మేరకు నెలకు ఓసారి ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ డే నిర్వహించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. జిల్లాలో 15 వేల 367 ఎకరాల అసైన్డ్ భూమి ఉందని, 20 సంవత్సరాలు పైగా అనుభవిస్తున్న వారికి భూ హక్కు పత్రాలు అందించడం జరుగుతుందని, దీనివల్ల ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ వారికి లబ్ధి జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశాన్ని కూడా అర్థం చేసుకోవాలన్నారు. బ్యాంకు లోన్ కి సబ్సిడీ లేదని, వాహనాలకు సబ్సిడీ కూడిన రుణాలు ఉన్నాయని కనుక వాహనాలు లోను తీసుకు రావడానికి ముందుకు రావాలని ఆమె కోరారు. ఎస్సీ, ఎస్టీ ల రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలు నూరు శాతం అమలు చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంబంధిత వర్గాల ప్రజల నుండి కేసులను పట్టించుకోవడం లేదు, సరైన న్యాయం జరగడం లేదు అని ఒక్క ఫిర్యాదు కూడా అందకుండా సంబంధిత అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. కమిటీ సభ్యులు వారి సంక్షేమానికి విశేష కృషి చేయడంతో పాటు, లోటుపాట్లను గుర్తిస్తే ఎప్పటి కప్పుడు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్నారు. గతంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి నివృత్తిని చేశారు. జిల్లా ఎస్పీ యు .రవి ప్రకాష్ మాట్లాడుతూ వివిధ విభిన్న కారణాలతో కేసులు నమోదు అవుతున్నాయన్నారు. కొన్ని కేసులు కొన్ని రోజుల్లోనే పరిష్కారం అవుతాయని, కొన్ని కేసులు సాక్షులు విచారించినప్పుడు, కోర్టులలో పెండింగు ఉండుటవలన ఆలస్యం అవుతుందన్నారు. దీని వల్ల బాధితులు ఎదురు చూడటం, పలుమార్లు అడగటం సహజమని, అయితే కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారని బాధాకరంగా ఉందన్నారు. కేసులు రిజిస్టరు చేసినప్పుడు అక్కడున్న పరిస్థితిని బట్టి సెక్షన్లు నమోదు చేస్తామని, దాన్నిబట్టి బాధితులకు సకాలంలో నష్ట పరిహారం అందుతుందని, ఒక్కోసారి ఆలస్యంఅవుతుందన్నారు. సాధ్యమైనంత త్వరలో కేసులు పరిష్కారానికి పోలీసు శాఖ శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందని సభ్యులకు జిల్లా ఎస్పీ యు. ప్రకాష్ తెలిపారు. కమిటీ సభ్యులు శ్రీమతి జిల్లెల సత్య సుధామ, పొన్నమండ బాలకృష్ణ, సి యం మంగరాజు, టి జగజ్జీవన రావు, సింగం త్రిమూర్తులు, ఆహ్వానితులు సిహెచ్ వి.ఆర్ భరత్, యన్ జివో తోటకూర వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భీమవరం అంబేద్కర్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కాంస్య విగ్రహానికి పూలమాలు వేసుకునే వీలుగా మెట్లు ఏర్పాటు చేయాలన్నారు. గరగపర్రులో 110 మందికి ఇంకా నష్టపరిహారం అందలేదనీ, అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు కొన్ని శిథిలావస్థకు చేరాయని, కొన్నిచోట్ల సిబ్బంది కొరత ఎక్కువగా ఉందని పరిష్కరించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సభలకు,సమస్యల పరిష్కార మునకు వెళ్ళేటప్పుడు వాహనాలకు టోల్ టాక్స్ లేకుండా చూడాలన్నారు. మండల సమావేశాలు జరుగుచున్నప్పుడు ఒక తహశీల్దారు తప్ప మిగతా అధికారులు రావటం లేదన్నారు. చర్మకారులకు గత ప్రభుత్వం ఇచ్చిన భూములు కొన్ని అగ్రవర్ణాల చేతుల్లో ఉన్నాయన్నారు. చర్మకారులకు ఉపాధి, ఋణ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు వెంటనే ఎఫ్ఆర్ఐ నమోదు చేసి బాధితులకు సత్వర న్యాయం చేయాలి. తాడేపల్లిగూడెం మండలం అరుగొలను గురుకుల పాఠశాలలో రక్షిత మంచినీటి సదుపాయం సరిగ్గా లేదు. ఆర్ వో ప్లాంటు వెంటనే వేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయని పెంచాలన్నారు. వ్యాపారాలు చేసినందుకు రుణాలు మంజూరు చేయడం కోరారు. యస్సీ ,ఎస్టి బాధితులకు నష్టపరిహారం విషయంలో మిగతా జిల్లాలతో పోల్చుకుంటే మన జిల్లా బాగుందన్నారు. మిగతా పెండింగ్లో ఉన్న నష్ట పరిహారం చెల్లిస్తే బాగుంటుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.కృష్ణవేణి, నరసాపురం ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, భీమవరం ఆర్డీవో కె శ్రీనివాసులు రాజు, తాడేపల్లిగూడెం ఆర్డీవో కె చెన్నయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, దిశ యాక్టు డిఎస్పీ యన్ మురళీ కృష్ణ, డియస్పిలు బి శ్రీనాథ్, జివియస్ పైడేశ్వర రావు, సి శరత్ రాజ్ కుమార్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి కె శోభారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి పుష్ప రాణి, జిల్లా కోపరేటివ్ ఆడిట్ కార్యాలయం డిప్యూటీ రిజిస్ట్రారు ఏ.అంబేద్కర్, జిల్లా ఆర్ %డ% బి శాఖ అధికారి బి లోకేశ్వర రావు,జిల్లా పరిశ్రమలు అధికారి యు ఆదిశేషు, లీడ్ బ్యాంకు మేనేజరు ఎ నాగేంద్ర ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం పట్టణ వైఎస్సార్సీపీ నుంచి జనసేన పార్టీలో చేరికలు



భీమవరం నవంబర్ 24 ప్రభాతవార్త :భీమవరం నియోజకవర్గం పట్టణం వై ఎస్ ఆర్ సి పార్టీ నుంచి పలువురు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. 17 వ వార్డు వై ఎస్ ఆర్ వార్డు ఇంఛార్జి రెడ్డి సత్తిబాబు ,భీమవరం నాయి బ్రాహ్మణా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు,వై ఎస్ ఆర్ నాయకులు తుంపాల శ్రీనివాస్, అనుచరులతో సుమారు 100 మంది ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు, భీమవరం నియోజకవర్గం ఇంఛార్జి కొటికలపూడి గోవిందరావు గ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ పేదవాడి జీవితాల్లో అభివృద్ధి కేవలం జనసేన పార్టీతోనే సాధ్యమని, పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరిచేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పై పలు విమర్శలు చేశారు. భీమవరంలో అభివృద్ధి అనేది కనుచూపుమేరలో ఎక్కడా కానరావడం లేదన్నారు. ఎమ్మెల్యే గ్రంధికి తన ఇంటి అభివృద్ధి పై ఉన్న శ్రద్ధ భీమవరంపై పెట్టుంటే బాగుండేదన్నారు. పట్టణంలో రోడ్లు నిర్మించడం చేతకాదుగానీ తన యింటికి మాత్రం రోడ్లు సౌకర్యం బాగానే కల్పించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తాను మున్సిపల్ ఛైర్మన్ గా ఉన్నప్పుడు పట్టణంలో చేసిన అభివృద్ధిపై, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన పనులపై చర్చకు సిద్ధమన్నారు. కేవలం చర్చే కాకుండా పట్టణం లోని అన్ని వార్డులలోకి వెళ్ళి అభివృద్ధి పై చర్చిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షుడు చనమల చంద్రశేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, బండి రమేష్ కుమార్,మాజీ కౌన్సిలర్స్ వానపల్లి సూరిబాబు, మాగాపు ప్రసాద్,కర్రేడ్డి రాము, కాళీ శేకర్, అప్పారావు, రామాయణం శ్రీనివాస్, ఆరుగొలను పద్మ ,బండారు శ్యామల, ప్రవల్లిక, పూర్ణిమా, ప్రతిభ, మాలిక , ఇందిరా,పద్మారావు, గిరి, పెద్దెటి తేజ, అతికేల ప్రసాద్, త్రివిక్రమ్, ఉండవల్లి శ్రీను,లోవరాజు, రాయవరపు శ్రీనివాస్, ఆకుల శ్రీను, రాజేష్, జాయిన్ అయ్యిన వారిలో సంగినేటి వెంకన్న , నాయుడు నాగ రాజు, మద్దాల నాగబాబు, తిరుమల శెట్టి బాబీ,భగత్ సింగ్, పాశం హరి తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు



# అరటిపండు తొక్కతో ఫ్లోరైడ్‌కు చెక్ !

**నీటిలో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉంటే.. ఎన్ని అనారోగ్య సమస్యలో తెలిసిందే! వీటికి అరటిపండు తొక్కతో పరిష్కారం కనిపెట్టారు డాక్టర్ సుస్మిత సేన్ గుప్తా..**

సురక్షితమైన తాగునీటి కోసం వేస్ట్ వాటర్ ట్రీట్‌మెంట్‌పై అధ్యయనం చేసిన సుస్మిత.. అసోంలోని డిబి కళాశాలలో రసాయనశాస్త్ర అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. రిసెర్చ్‌లో భాగంగా తాగునీటిలోని కాలుష్య కారకాలపై అనేక ప్రయోగాలు చేశారు. అప్పుడే ఆమె దృష్టి ఫ్లోరైడ్‌పైన పడింది. అధిక ఫ్లోరైడ్ కారణంగా తలెత్తె భయంకరమైన సమస్యలు తనని ఆలోచింప చేశాయి. తాగునీటిలోని ఫ్లోరైడ్‌ను తొలగించడానికి అలాంటి లక్షణాలే ఉన్న మరో మూలకంతో ప్రయోగాలు చేశాను. ఇందు కోసం క్యాల్షియం పుష్కలంగా ఉండే అరటిపండు తొక్కలను ఈ ప్రయోగానికి వినియోగించా. తక్కువ ఖర్చులో, రసాయనాలు వాడకుండా నీటిని శుద్ధిచేయాలనే నా ఆలోచనకు అసోం సైన్స్, టెక్నాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ కౌన్సిల్ (ఎఎస్‌టిఇసి) సహకారాన్ని అందించింది. ఈ ప్రయోగానికి మూడు రకాలప్రత్యేక అరటిజాతులని ఎంచుకుని.. ఆ పండ్ల తొక్కలని స్థానిక మార్కెట్ల నుంచి సేకరించా. వాటిని ఏడురోజులపాటు బాగా ఎండబెట్టి, మెత్తని పొడి చేసి నీటిలో కలిపాను. ఈ విధానాన్ని డీఫ్లోరైడేషన్ అంటారు. ఈ ప్రయోగం చేసిన అరగంటకి నీటిలో ఎక్కువగా ఉన్న ఫ్లోరైడ్ అయాను తొలగిపోతాయి. లేదంటే తాగునీటిలోని ఫ్లోరైడ్‌వల్ల దంతాలు, ఎముకలు, ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్, కండరాల క్షీణత నిస్సత్తువ, కీళ్ల వ్యాధులు వస్తాయి. నేను చేపట్టిన ఈ ప్రయోగం ఆచరణలోకి వస్తే ప్రజలను ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడొచ్చు. ఈ పరిశోధనను మరింత అభివృద్ధి చేయాలి. ప్రతి ఇంటికీ అతి తక్కువ ధరలో ఈ ప్రయోగ ఫలితాలను చేర్చాలని ఉంది అంటున్న డాక్టర్ సుస్మిత రాసిన అధ్యయన పత్రాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ❑





# పంటి నొప్పా ?

తీపి పదార్థాలు ఎక్కువ తినటం, తిన్నాక నోటిని పుక్కిలించక పోవడం.. ఇలా దంతాల సమస్యలకు కారణాలు బోలెడు. నొప్పి భరించలేకపోతున్నారా? వీటిని ప్రయత్నించి చూడండి.

- మూడు వెల్లుల్లి రెబ్బలు, రెండు లవంగాలు, కొంచెం ఉప్పు కలిపి మెత్తగా చేసుకోవాలి. దాన్ని సమస్య ఉన్నచోట ఉంచాలి. వీటిల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, అల్లిసిన్ వంటివి నొప్పి తగ్గించడంలో సాయపడతాయి.
- కప్పు మరిగిన నీటిలో కొన్ని పుదీనా ఆకులను వేసి 20 నిమిషాలు నానబెట్టాలి. ఆ నీటితో రోజులో మూడు నాలుగుసార్లు నోటిని పుక్కిలిస్తే సరి. వెచ్చగా ఉన్న టీ బ్యాగులను నొప్పి ఉన్న ప్రదేశంలో ఉంచినా మంచిదే.
- చర్మ సంరక్షణలో, కాలిన గాయాలకు ప్రథమ చికిత్సగా కలబందను ఉపయోగిస్తుంటాం కదా! చిగుళ్ల నొప్పిని దూరం చేయడానికీ దీని సాయం తీసుకోవచ్చు. సమస్య ఉన్న ప్రాంతంలో కలబంద గుజ్జును రాసి, కొద్దిసేపు మర్దనా చేయండి. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దంత క్షయానికి కారణమయ్యే సూక్ష్మక్రిములను నాశనం చేస్తాయి.
- గ్లాసు గోరువెచ్చని నీటిలో స్పూను ఉప్పును కలిపి 30 సెకన్ల చొప్పున రోజులో కొన్నిసార్లు పుక్కిలించి ఊయండి. దంతాల మధ్య పేరుకుపోయిన ఆహారపదార్థాలు పూర్తిగా తొలగడమే కాదు. సూక్ష్మజీవులు నశించి, గాయమూ మానుతుంది. మధ్య మధ్యలో చల్లటి కాపడం పెడితే వాపు తద్వారా నొప్పి కూడా తగ్గుతుంది. ❑



# పిల్లల్లో దృష్టి లోపాలు

సర్వేంద్రియానం నయనం ప్రధానం. పిల్లలలో నేడు దృష్టి లోపాలు ఎక్కువవుతున్నాయి. దీన్నే రిఫ్రాక్టివ్ ఎర్రర్స్ (ఆర్ఇ) అంటారు. 15 సంవత్సరంలోపు పిల్లల్లో 19 మిలియన్ల మంది దృష్టిలోపాలతో బాధపడుతుంటే, వారిలో 12 మిలియన్ల మందిని సకాలంలో గుర్తించడమైనది. పిల్లల్లో 34.6% మంది దృష్టిలోపాలతో బాధ పడుతున్నారు. పల్లెల్లో వీరి శాతం 15% ఉంటే, పట్టణాల్లో 25% ఉంటుంది. దీనికి అనేక కారణాలున్నాయి.

**కారణాలు :** పిల్లలు ఎప్పుడూ పుస్తకాలు, టి.వి. సెల్‌లు, కంప్యూటర్లకు చిన్నప్పటి నుండే అలవాటు పడడం ముఖ్యకారణం. పిల్లలు ఇతర పిల్లలతో ఆడుకోలేకపోవడం, ఎప్పుడూ ఇంట్లో టివిని దగ్గరగా చూడడం, ఇంట్లో అన్ని దగ్గరగా, అందుబాటులో ఉండడం వల్ల అదే అలవాటు కావడం, పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల 18 సంవత్సరాల తర్వాత స్థిరపడుతుంది. నేడు పిల్లల్లో కన్ను, శరీరం ఎదుగుదల లోపాలు, పోషణ లోపాలు ఎక్కువ అవడం, ఇరుకు గదులలో స్కూల్, ఇంట్లోనే గడపడం, పిల్లలకి వేరే వ్యాపకం లేకపోవడం, చదువులో పోటీ తత్వం, ఇంటికి వచ్చిన హోంవర్క్ చేయడం, సెల్, టివి, కంప్యూటర్లతో, వీడియో గేమ్స్ ఆడుకోవడంవల్ల కంటిపై వత్తిడి పెరిగి నేడు పిల్లల్లో దృష్టిలోపాలేర్పడుతున్నాయి. సరైన జీవన సరళి లేకపోవడం, నేటి బిజీ లైఫ్‌లో జీవన సరళిలో లోపాలు, ఎక్కువడం, పెద్దలు పిల్లలతో సరిగా గడపకపోవడం, పని ఒత్తిడి, ఒంటరి తనంతో పిల్లలు కూతుహలంతో సెల్,టివి, కంప్యూటర్లకు ఆడిక్ట్ అయిపోతున్నారు. పర్యావరణ ప్రభావం, పుట్టుకలో మార్ఫాన్ సింద్రోమ్, డౌన్ సింద్రోమ్ వంటి లోపాలున్నప్పుడు, అంటువ్యాధులు, ఆక్సిడెంట్స్ వల్ల, విటమిన్ల లోపం వల్ల కూడా పిల్లల్లో దృష్టిలోపాలేర్పడుతున్నాయి. వంశపారంపర్యాతా వల్లకూడా పిల్లల్లో దృష్టి లోపాలు ఏర్పడతాయి. తల్లిదండ్రుల్లో ఒకరికి ఉంటే 16%, ఇద్దరికి దృష్టి లోపాలుంటే 26% పిల్లల్లో వచ్చే అవకాశం ఉంది. పిల్లల్లో విజువల్ డెవలప్‌మెంట్ త్వరితంగా ఉంటుంది. దృష్టి లోపాల వల్ల మధ్యలో చూపు అభివృద్ధి ఆగి పోతుంది. **రకాలు:** 1.మెట్రోపియా 2.హైప రోపియా 3. ఆస్టిగ్ మాటిజమ్ అని 3 రకాల దృష్టి లోపాలుంటాయి.

**మెట్రోపియా :** ఎమ్ మెట్రోపియా పై దృష్టి లోపం లేకుండా ఉండడం. అనిసోమెట్రోపియా - రెండు కళ్లలో డిఫరెంట్‌గా దృష్టిలోపం ఉంటుంది. మయోపియాని హ్రస్వదృష్టి, మైనస్ పవర్ దృష్టిలోపం దగ్గరి దృష్టి అని అంటారు. వీరిలో దూరం వస్తువులు సరిగా కనపడవు 23.3% మంది పిల్లలు మయోపియాతో బాధపడుతున్నారు. వస్తువు యొక్క ప్రతిబింబం రెటినా మీద పడకుండా రెటినా ముందు పడుతుంది. అందువల్ల వీరిలో ఐ బాల్ ఆక్సిస్ ఎక్కువగా ఉంటుంది. ❑



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఆరోగ్య భాగ్యం




# తులసి ఎంతో పవిత్రం!

**ఓసారి ఆకులన్నీ** సభ పెట్టుకున్నాయి. ముందుగా మామిడాకు మాట్లాడింది. నేను ప్రతి శుభానికి, శుభకార్యానికీ అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాలన్నిటికీ నేనెంతో ముఖ్యం. దేవుడి విగ్రహాలను, పటాలను కూడా నేను లేకుండా పెట్టరు. అంతటి ఉత్కృష్టమైన జన్మ నాది అని మావిడాకు చెప్పింది. అయితే గుమ్మాలకీ ద్వారాలకీ తలకిందకు వ్రేలాడుతూ, మామిడాకు బ్రతుకు తల క్రిందులే అనే నిజాన్ని మావిడాకు మర్చిపోయింది. తర్వాత అరిటాకు మాట్లాడింది. ప్రసాదం నివేదన అరటి ఆకులోనే చేస్తారనీ, పూజలు, వ్రతాలలో అరిటాకుకి ఎంతో విలువ ఉంటుందని గొప్పగా చెప్పింది. పెళ్ళిళ్ళలో అరిటాకులలో భోజనాలు వడ్డించితే, ఆ భోజనాలకు సంప్రదాయ పద్ధతి భోజనాలనీ గొప్పగా చెబుతారనీ తలెగరేసింది. అరిటాకు. అయితే భోజనాలు, ప్రసాదం ఆరగించడాలు అయిపోయేక, తన బ్రతుకు ఎంగిలాకుల కుప్పే అనే విషయాన్ని అరిటాకు మర్చిపోయింది. తరువాత కరివేపాకు వంతు వచ్చింది. వంటలు సుగంధ భరితం అవ్వాలంటే కరివేపాకు ఎంతో అవసరం. కరివేపాకు లేకపోతే ఆ వంటకానికి సార్థకత రాదు. అంతటి ప్రాముఖ్యత కలదాన్ని నేనని కరివేపాకు అహం ప్రదర్శించింది. తింటున్నప్పుడు కరిపేపాకును తీసిపారేస్తార్రు అని మిగతా ఆకులు గొణుక్కున్నాయి. తర్వాత తమలపాకు మాట్లాడింది. తాంబూల సేవనం తమలపాకు లేనిదే జరగదు. మంచి సువాసనతో నోళ్ళనన్నింటినీ పండిస్తాను. అదంతా నా వలనే అని గొప్ప చెప్పుకుంది తమలపాకు, తాంబూల సేవనం తర్వాత, పిప్పిగా మిగిలిపోయిన నిన్ను, ఉమ్ముగా ఊసి పారేస్తారు. అదీ నీ స్థానం అని ఎగతాళి చేసాయి మిగతా ఆకులు. వినమ్రంగా కూచుని అంతా వింటున్న తులసాకుని తన గొప్పదనాన్ని చెప్పుకోమన్నాయి. ఆకులన్నీ. తులసాకు మాట్లాడలేనలని ఖరాఖండిగా చెప్పింది. మాట్లాడవలసిందే అని ఆకులు బలవంతం చేసాయి. చేసేదేమీ లేక వినమ్రంగా నిలుచుని ఇలా అంది తులసాకు. నేను చాలా చిన్న దానిని. నా తల్లి తులసి మొక్క కూడా చాలా చిన్నది. ఆకారం లోను, అన్నింటి లోను నేను చాలా చిన్నదానిని. నాకే ప్రత్యేకతా లేదు అని కూచుంది తులసాకు. తులసాకులో అహంకారం అహం భావం ఏమాత్రం కనిపించలేదు. అందుకే తులసాకు పవిత్రమైంది అయ్యింది. అమ్మ స్థానం పొందింది. 'తులసమ్మ' గా పిలవ బడుతోంది. పూజ్యనీయురాలైంది. ప్రతినిత్యం అందరి చేతా పూజలు అందుకుంటోంది. ఆహాన్ని వదులుదాం, అహంభావాన్ని దూరం పెడదాం, తులసిలా బ్రతుకుదాం. ❑

ఆధ్యాత్మికం

# ఉసిరితో ప్రయోజనాలు..

- గొంతునొప్పి బాధిస్తున్నప్పుడు రెండు చెంచాల తులసిరసంలో చెంచా తేనె, ఉసిరి పొడికలిపి తీసుకుంటే ఉపశమనం కలుగు తుంది.
- చెంచా వాములో రెండు కప్పుల నీళ్లను వేసి మరిగించి నోరు పుక్కిలిస్తే ఈ కాలంలో వచ్చే గొంతుకు సంబంధించిన సమస్యలకు దూరంకావొచ్చు.
- ప్రతి రోజు రెండు ఉసిరికాయలను తింటే, వ్యాధినిరోధక శక్తి పెరిగి, అనారోగ్యాలకు గురికారు.
- కప్పు నీటిలో అరచెంచా మిరియాలపొడి వేసి మరిగించిన కషాయంలో కొద్దిగా బెల్లం వేసి వేడివేడిగా తాగితే గొంతులో కఫం తగ్గుతుంది
- వర్షాకాలంలో బ్రెడ్‌ను వృథాకాకూడదంటే మిక్సీలో వేసి పొడిగా చేసుకోవాలి. దీన్లోని తేమ పోయేవరకు చిన్నమంటపై వేడి చేసి ఆరనిచ్చి ఉసిరి పొడి గాజుసీసాలో భద్రపరచుకుంటే వేపుళ్లలో వాడుకోవచ్చు. ❑



# అందమైన ఆరణీ చీరెలు

ముద్దబంతులు..
చిట్టిచామంతులు ఒకచోట
చేరి సందడి చేస్తున్నట్టుగా
ఉంది ఈ డిజైన్లను చూస్తోంటే.
కంచి, ఆరణీ అందాలకు మరింత
నిండుదనం తీసుకొస్తున్న
పూలజాతరని
చూసేయండి..













# ముఖానికి వ్యాయామం..

ముప్పయ్యో పడిలోకి అడుగుపెట్టామో లేదో.. ముడతలు, వృద్ధాప్యఛాయలంటూ కంగారుపడే అమ్మాయిలెందరో. అందుకే క్రీములకు తెగ ఖర్చు పెట్టేస్తుంటాం. పూర్తిగా వాటిపైనే ఆధారపడక ఈ ఫేస్ ఎక్సర్‌సైజ్‌లనూ ప్రయత్నించమంటున్నారు నిపుణులు.

- మెడ దగ్గర చర్మం ముడతలు పడినట్లు అనిపిస్తోందా? నెమ్మదిగా అది డబుల్ చిక్‌కీ దారి తీయొచ్చు. అలాంటప్పుడు.. నిటారుగా నిల్చొని తలను వీలైనంత వెనక్కి వంచండి. నాలుకను పై పెదవికి ఆన్చి కొద్దిసేపు అలాగే ఉంచండి. మెడ నొప్పి అనిపించగానే యథాస్థితికి వచ్చేయాలి. ఇలారోజూ ఐదు సార్లు చేస్తే సరి.
- నుదుటిమీద గీతల్ని తగ్గించు కోవాలా? అయితే ఆశ్చర్యపోండి. ఏం లేదూ.. కళ్లను వీలైనంత పెద్దగా చేసి,వీలైనంత సేపు ఉంచండి. ఇలా రోజుకు 8-10 సార్లు చేస్తే సమస్య తగ్గుముఖం పడుతుంది.
- ఉబ్బిన కళ్లు, కంటి చివరన గీతలు.. వృద్ధాప్యఛాయలకు సంకేతాలే. వీటిని తగ్గించాలంటే, మధ్య వేళ్లను కనుబొమ్మల వద్ద ఉంచి రెండు చూపుడు వేళ్లతో కను కొనలవద్ద ఒత్తినట్లుగా ఉంచాలి. తలను నిటారుగా ఉంచి, పైకి చూడటం, గట్టిగా కళ్లు మూయడం లాంటివి చేయాలి. ఇలా 6-10 సార్లు చేసి చూడండి. ఫలితం కనిపిస్తుంది.
- నోరు తెరచి పెదాలను లోపలికి ముడవాలి. తలను పైకెత్తి గడ్డం దగ్గర వేలితో గట్టిగా లాగి పట్టి ఉంచాలి. నెమ్మదిగా నోరు మూయడం తెరవడం చేయాలి. ఇలా అయిదుసార్లు చేశాక పళ్లు కనిపించకుండా నవ్వినట్లుగా చేయాలి. దీన్ని రోజూ అయిదారుసార్లు చేస్తే సరి. బుగ్గల దగ్గర సాగినట్లుగా తయారవుతున్న చర్మానికి చెక్ పెట్టేయొచ్చు. ❑

# చిన్నారులపై రుద్దరాదు..

కొందరు తల్లి దండ్రులు పిల్లల ఆలోచనలకు అడ్డుకట్టవేస్తారు. దాంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా.. తడబడుతూ ఉంటారు. ముఖ్యంగా కెరియర్ విషయంలో తమ అభిప్రాయాల్ని చిన్నారులపై రుద్దుతారు. ఈ తీరు వారిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందంటారు మానసిక నిపుణులు

**గౌరవం ...** చాలా కుటుంబాల్లో చిన్నప్పటి నుంచి పిల్లల అవసరాలన్నీ పెద్దవాళ్లే చూస్తుంటారు. వారికావాల్సిన వస్తువుల నుంచి దుస్తుల వరకు అన్నీ తామే కొంటుంటారు. ఇది కొన్నిసార్లు పిల్లలపై చెడు ప్రభావం చూపిస్తుంది. కొందరు చిన్నారులు సొంతంగా నిర్ణయాలు తీసుకోలేని మనసత్వాన్ని అలవరుచుకుంటే, మరికొందరు తమ అభిప్రాయాలను బయటికి చెప్పలేక బాధపడుతూ ఉంటారు. యుక్తవయసు వచ్చేలోపే పిల్లల అభిప్రాయాలు, అభిరుచులను తెలుసుకుని, పెద్దవాళ్లు వాటిని గౌరవించాలి. పిల్లలకు వారి మనసులో మాట చెప్పే స్వేచ్ఛనివ్వాలి. అది వారికి భవిష్యత్తులో చాలా నైపుణ్యాలను నేర్పుతుంది. అలా కాకుండా నీకేం తెలీదు. మే చెప్పిందే చేయాలని ఒత్తిడి తెస్తే వారు విజయాలను సాధించ లేదురు. పలురకాల ఒత్తిళ్లకూ గురవుతారు.

**అవసరాలు..** తల్లిదండ్రులకు పిల్లలెప్పుడూ చిన్నవాళ్లుగానే కనిపిస్తారు. అయితే వారి మానసిక పరిపక్వతను ఎప్పటికప్పుడు గుర్తించగలగాలి. వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ఉండాలి. ఏ రంగంలో వారికి ఆసక్తి ఉందో తెలుసుకోవాలి. దానికి తగినట్లుగా వారి అవసరాలను తీర్చితే చాలు. దాంతోపాటు వారెంచుకున్న రంగం గురించి అధ్యయనం చేసి వీలైతే మరిన్ని వివరాలను అందిస్తే, లక్ష్యాన్ని చేరుకోవడంలో పిల్లలు దాన్ని ప్రోత్సాహంగా తీసుకుంటారు. మనసుకు నచ్చిన కెరీర్ కావడంతో విజయాలను సాధించడానికి ఉత్సాహంగా ముందుడుగు వేస్తారు. చిన్నచిన్న వైఫల్యాలెదురైనా విమర్శించకుండా, ప్రోత్సహించి తిరిగి వారి మార్గం లో నడవడానికి చేయూతగాతల్లిదండ్రులుంటే ఆ పిల్లలు విజేతలుగా నిలుస్తారు. ❑



## చెలి చిట్కా

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑



# పదో సీజన్‌కు సిద్ధమైన కబడ్డీ మెగా లీగ్




## డిసెంబరు 2 నుండి ఫిబ్రవరి 21వ వరకూ పోటీలు

## జనవరి 19 నుండి 24 వరకూ హైదరాబాద్ వేదిక

## షెడ్యూల్ విడుదల చేసిన భారత్ కబడ్డీ అసోసియేషన్

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** కబడ్డీ లీగ్ పదో సీజన్ త్వరలోనే ప్రారంభం కాబోతోంది. ఈ పదో సీజన్ డిసెంబరు 2వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. దాదాపు రెండున్నర నెలల పాటు ప్రేక్షకులను అలరించనున్న ఈ లీగ్ పోటీలు 2024 ఫిబ్రవరి 21న ముగియనుంది. ఈ సారి పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొంటున్నాయి. ఇప్పటికే 9 సీజన్లు పూర్తి చేసుకున్న ఈ లీగ్ పోటీలు అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎకెఎఫ్ఐ) ఇప్పుడు పదో సీజన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ మెగా ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ద్వారా గ్లోబల్ లెవల్లో పాపులర్ ఆటగా పదో సీజన్‌కు సిద్ధమవుతోంది. పోటీలకు సంబంధించిన షెడ్యూల్‌ను భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఖరారు చేసింది. డిసెంబరు 2 నుండి 7 వరకూ అహ్మదాబాద్‌లోను, 8 నుండి 13 వరకూ బెంగుళూరులోను, 15 నుండి 20 వరకూ పూనేలోను, 22 నుండి 27 వరకూ చెన్నైలోను, డిసెంబరు 29 నుండి 2024 జనవరి 3 వరకూ నోయిడాలోను, 5 నుండి 10 వరకూ ముంబై లోను, 12 నుండి 17 వరకూ జైపూర్‌లోను, 19 నుండి 24 వరకూ హైదరాబాద్‌లోను, 26 నుండి 31 వరకూ పాట్నాలోను, ఫిబ్రవరి 2 నుండి 7 వరకూ ఢిల్లీ వేదికగా ఈ పోటీలు జరగనున్నాయి. భారత్‌లో ఐపీఎల్, పీఎస్ఎల్ తర్వాత ఆ స్థాయిలో ఫాలోయింగ్ ఉన్న ప్రొపెషనల్ కబడ్డీ లీగ్ పోటీల్లోనూ ఆటగాళ్లపై కోట్ల వర్షం కురుస్తోంది. అయితే ఈ సీజన్లో ప్రైజ్ మనీ ఎంత అనే వివరాలు ఆసక్తిని రేపుతున్నాయి. ఈ మెగా లీగ్ పోటీల్లో విజేతతో పాటు, మొదటి ఆరు స్థానాల్లో నిలిచిన అన్ని జట్లకూ ప్రైజ్ మనీ ఇవ్వనుంది. ఆటగాళ్లతో పాటు, రిఫరీలకూ కూడా ప్రైజ్ మనీ ఉంటుందని భారత్ కబడ్డీ ఫెడరేషన్ తాజాగా వెల్లడించింది. ప్రొఫెషనల్ కబడ్డీ లీగ్ పద సీజన్‌లో మొత్తం ప్రైజ్ మనీ 8 కోట్ల రూపాయలుగా ఉంది. ఐదో సీజన్ నుండి ప్రతీ సీజన్‌లోనూ మొత్తం ప్రైజ్ మనీని భారత్ కబడ్డీ ఫెడరేషన్ ఈ విధంగానే ప్రకటిస్తూ వస్తోంది. ఇందులో విన్నర్, రన్నరప్‌త పాటు, ఆరో స్థానం వరకూ నిలిచిన జట్లు, ఆటగాళ్లు, రిఫరీలకు ప్రైజ్ మనీని అందించనుంది. ఈ కబడ్డీ మెగా లీగ్ పోటీల్లో విజేతకు 3 కోట్ల రూపాయలు, రన్నరప్‌కు 1.8 కోట్ల రూపాయలు, మూడు, నాలుగు స్థానాలు వచ్చిన వాటికి ఒక్కొక్కరికి 90 లక్షల రూపాయలు, ఐదు, ఆరు స్థానాలకు సంబంధించి ఒక్కో జట్టుకు 45 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీ ఉంటుంది. ఈ విధంగా మొత్తం 8 కోట్ల రూపాయల ప్రైజ్ మనీలో 7.5 కోట్ల రూపాయలను టాప్ 6 జట్లకు పంచుతారు. ఇక మిగిలిన 50 లక్షల రూపాయలను వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రతిభ కనపరచిన ఆటగాళ్లు, రిఫరీలకు అందచేస్తారు. ఇందులో భాగంఒగా మోస్ట్ వాల్యబుల్ ప్లేయర్‌కు 15 లక్షల రూపాయలు, బెస్ట్ రైడర్‌కు 10 లక్షల రూపాయలు, ఏస్ డిఫెండర్‌కు 10 లక్షల రూపాయలు, ఉత్తమ డెబ్యుటెండ్‌కు 8 లక్షల రూపాయలు, బెస్ట్ రిఫరీ మేల్, ఫిమేల్‌కు ఒక్కొక్కరికి 3.5 లక్షల రూపాయలు చొప్పున ప్రైజ్ మనీని ఇవ్వాలని భారత్ కబడ్డీ ఫెడరేషన్ నిర్ణయించింది.

# చైనా మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ స్టార్ షట్లర్ ప్రణయ్



**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** భారత్ స్టార్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ చైనా మాస్టర్స్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. మెన్స్ సింగిల్ ప్రికార్వర్టర్స్‌లో ఎనిమిదో సీడ్ ప్రణయ్ 21-12, 21-18తో డెన్మార్క్‌కు చెందిన మాగ్నస్ జొనాసెన్‌పై ఉత్కర భరితంగా సాగిన గేమ్‌లో విజయం సాధించాడు. 40 నిముషాల మ్యాచ్‌లో భారత్ ప్లేయర్ 6-1 లీడ్‌తో తొలి గేమ్‌ను మొదలు పెట్టాడు. కానీ వెంటనే తేరుకున్న జొనాసెస్ క్రాస్ కోర్టు ర్యాలీలతో 8-6, 14-11తో ముందంజ వేశాడు. ఈ దశలో తన అనుభవాన్ని ఉపయోగించిన ప్రణయ్ లాంగ్ ర్యాలీస్‌తో తన ప్రత్యర్థిని నిలువరించి ఉత్కంఠ మధ్య గేమ్‌ను గెలిచాడు. రెండో గేమ్‌లో ఇద్దరూ 15-15, 18-18 స్కోరుతో సమంగా నిలిచారు. చివర్లో ప్రణయ్ సూపర్ స్మాష్‌లతో విన్నర్‌గా నిలిచాడు. క్వార్టర్స్‌లో ప్రణయ్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరోకాతో తలపడుతున్నాడు. మెన్స్ డబుల్స్ ప్రిక్వార్టర్స్‌లో టాప్‌సీడ్ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ షెట్టి 21-15, 21-16తో జపాన్‌కు చెందిన అకిర కోగా, తైచి సైటోపై గెలిచి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు.

# హాజారే ట్రోఫీలో హైదరాబాద్ బోణీ

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** దేశవాళీ వన్డే టోరీన విజయ్ హాజరే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు ఝుశుభారంభం చేసింది. జైపూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌కు సంబంధించి ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న హైదరాబాద్ విజయ్ హాజారే ట్రోఫీలో బోణీ చేసింది. మణిపూర్‌పై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది. మణిపూర్ నిర్దేశించిన 204 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ 5 వికెట్లు కోల్పోయి 29.5 ఓవర్లలోనే ఛేదించింది. టార్గెల్ ఛేజింగ్‌లో కెప్టెన్ రాహుల్ సింగ్ 70 పరుగులతోను, చందన్ సహానీ 41 పరుగులతో నిలకడగా ఆడటంతో తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో మణిపూర్‌పై గెలిచింది. టాస్ ఓడిన మణిపూర్ 50 ఓవర్లలో 203 పరుగులకు ఆల్ ఔట్ అయింది. మిటనన కిషంగ్ బామ్ 41 పరుగులు, బికాస్ సింగ్ 41 పరుగులు, ప్రియోజిత్ 38 పరుగులు, జాన్సన్ సింగ్ 35 పరుగులతో రాణించారు. రవితేజ 3 పరుగులు, రణ్‌రెడ్డి, తనయ్ త్యాగరాజన్ చెరో రెండు వికెట్ల తీశారు. తర్వాత హైదరాబాద్ 29.5 ఓవర్లతో 5 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసి విజయం సాధించింది. రోహిత్ నాయుడు 27 పరుగులు, రాహుల్ బుద్ధి 26 పరుగులు, రవితేజ 23 పరుగులతో నాటౌట్‌గా ఫర్యాలేదనిపించారు. కాగా మణిపూర్ బౌలర్లలో కిషాన్ సింఘా 3 వికెట్లతో రాణించగా, రేక్స్ రాజ్‌కుమార్‌న, బిశ్వర్జిత్ చెరో వికెట్ తీసుకున్నారు. మరోవైపు ఆంధ్ర జట్లు ఓటమితో టోర్నీని మొదలుపెట్టింది. తొలి మ్యాచ్‌లో ఆంధ్ర జట్టుపై హిమాచల్‌ప్రదేశ్ 7 వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆంధ్ర జట్లు 47.3 ఓవర్లలో 206 పరుగులు చేసి ఆలౌట్ కాగా, హిమాచల్‌ప్రదేశ్ 43.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసి విజయం సాధించింది. కాగా వన్డే ప్రపంచ కప్‌తో పాటు, ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్‌కు పక్కనపెట్టిన సెలక్టర్లకు స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ తన ప్రదర్శనతో గట్టి సమాధానం ఇచ్చాడు. విజయ్ హాజారే ట్రోఫీలో హర్యానా తరపున ఆడుతున్న చాహల్ ఉత్తరాఖండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే 6 వికెట్లతో దుమ్ము రేపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన ఉత్తరాఖండ్ చాహల్ స్పిన్ మాయలో చిక్కుకుని 47.4 ఓవర్లలోనే 207 పరుగులకే కుప్పకూలింది.



# డేవిస్ కప్‌లో వరల్డ్ నంబర్ 1గా జకోవిచ్

## నోరీపై నొవాక్ ఘన విజయం

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక డేవిస్ కప్‌లో వరల్డ్ నెంబర్ 1గా నోవాక్ జకోవిచ్ జోరు కొనసాగిస్తున్నాడు. స్పెయిన్‌లో శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో బోరిటన్‌కు చెందిన కామెరూన్ నోరీపై గెలుపొందాడు. ఏకపక్ష పోరులో జకోవిచ్ 6-4, 6-4తో నోరీని చిత్తు చేశాడు. సింగిల్స్‌లో ఈ స్టార్ ప్లేయర్‌కు ఇది వరుసగా 21వ విజయం కావడం విశేషం. దాంతో బోరిటన్‌కు 2-0 ఆధిక్యంతో సెర్బియా జట్టు డేవిస్ కప్ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ మూడేండ్లలో ఆ జట్టుకు ఇది రెండో సెమీస్ కావడం గమనార్హం. మరో విషయం ఏమిటంటే జకోవిచ్‌కు ఈ టోర్నీలో ఇది 44వ విజయం. తద్వారా దేవిస కప్ చరిత్రలో విజయవంతమైన సెర్బియా ఆటగాడిగా జకోవిచ్ గుర్తింపు సాధించాడు. తదుపరి మ్యాచ్‌లో సెర్బియా, జన్నిక్ సిన్నర్ నేతృత్వంలోని ఇటలీతో తలపడనుంది.

దేశం తరపున ఆడటం ఎల్లప్పుడూ కొత్త ఉత్సాహాన్ని ఇస్తోందని ఈ సందర్భంగా జకోవిచ్ తెలిపాడు. సుదీర్ఘ టోర్నీలో తాము మంచి స్థితిలో ఉన్నామని, తర్వాత ఇటలీతో ఆడనున్నట్లు తెలిపాడు. ఇటలీ జట్టు బలమైనది అయినప్పటికీ తమ గెలుపు కోసం కోర్టులో సర్వశక్తులూ ఒడ్డుతామని మ్యాచ్ అనంతరం స్పష్టం చేశారు. కాగా మరో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌పై 2-1తో ఇటలీ గెలుపొందింది. ఈ వారంలోనే జరిగిన ఏటీపీ ఫైనల్స్‌లో జకోవిచ్, సిన్నర్ ఎదురుపడ్డారు. రెండు సెట్లలో ఆధిపత్యం చెలాయించిన జకోవిచ్ రికార్డు స్థాయిలో 7వ సారి ఛాంపియన్‌గా నిలిచాడు.

## అత్యధిక సిక్సర్లు చేసిన భారత్ వికెట్ కీపర్‌గా ఇషాన్ రికార్డు

**హైదరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టీ20 ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత వికెట్ కీపర్‌గా ఇషాన్ కిషన్ రికార్డు కెక్కాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య విశాఖ వేదికగా జరిగిన తొలి టీ20 సిరీస్‌లో భారత జట్టు చిచ్చరపిడుగు ఇషాన్ కిషన్ ప్రత్యర్థి జట్టు బౌలర్లను ఉతికారేస్తూ హాఫ్ సెంచరీలతో రాణించాడు. 208 పరుగుల ఛేదనలో సుడిగాలి ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కేవలం 39 బంతుల్లోనే 5 సిక్సర్లతో 58 రన్స్ చేశాడు. దాంతో గతంలో రిషభ్ పంత్ పేరిట ఉన్న సిక్సర్ల రికార్డు బద్దలు కొట్టినట్లయింది. 2019లో పంత్ వెస్టండీస్‌పై 42 బంతుల్లోనే 4 సిక్సర్లతో 65 పరుగులు చేశాడు. ఇప్పుడు విశాఖలో ఇషాన్ 5 సిక్సర్లు కొట్టి పొట్టి ఫార్మాట్ ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన భారత వికెట్ కీపర్‌గా గుర్తింపు సాధించాడు. ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ తరపున దంచికొట్టిన ఇషాన్ రెండేళ్ల క్రితం టీ20ల్లో అరగేట్రం చేశాడు. ఇప్పటి వరకూ 30 టీ20 మ్యాచ్‌ల్లో ఈ లెఫ్ట్ హ్యాండర్ 25.65 సగటుతో 744 పరుగులు కొట్టాడు. అందులో 5 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# స్టాక్ మార్కెట్, రియాల్టీ..దీర్ఘకాలిక రాబడికి ఏది బెటర్!

**ముంబై, నవంబరు 24:** పెట్టుబడుల విషయంలో స్వల్పకాలంలో రాబడి ఇచ్చే వాటి కంటే దీర్ఘకాలిక పొదుపు మార్గాల్లో పెట్టుబడి పెడితే మంచి రాబడి వస్తుంది. కానీ దీర్ఘకాలంలో పెట్టుబడికి ఏ రంగం మంచిదో తెలియక చాలా మంది తికమక పడుతూ ఉంటారు. మార్కెట్ నిపుణులు మాత్రం దీర్ఘకాలిక రాబడి కోసం స్టాక్ మార్కెట్‌తో పాటు రియల్ ఎస్టేట్ పెట్టుబడితో మంచి రాబడి పొందవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ రెండు రంగాల్లో ఏదీ మంచిదో తెలుసుకోవడానికి చాలా మంది నిపుణులను ఆశ్రయిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడానికి ఒకేసారి సొమ్ము కావాల్సి ఉంటుంది. ముఖ్యంగా మార్కెట్లో భూమి సంబంధించిన వివరాలు తెలుసుకున్నాకే పెట్టుబడి పెట్టాలి. అయితే రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెడితే దీర్ఘకాలంలో చాలా లాభాలు ఉంటాయి. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి అంటే ప్రత్యక్ష ఆస్తికి నమూనా. మన పెట్టుబడి ఎల్లప్పుడూ మనకు కనిపిస్తూనే ఉంటుంది. ప్రస్తుత రోజుల్లో ద్రవ్యోల్బణం అనేది తప్పనిసరిగా ఉంటుంది. ఇలాంటి సందర్భంగా మార్కెట్లో భూముల ధరలు పెరుగుతాయి. తద్వారా పెట్టుబడిపై మంచి రాబడి వస్తుంది. మనం కొంటున్న భూమి మంచి ప్రైమ్ ఏరియాలో ఉంటే దారిలో స్థిర ఆదాయం వస్తుంది. ముఖ్యంగా భూమి అద్దెకివ్వడంతో పాటు అపార్ట్‌మెంట్ల నిర్మాణానికి భాగస్వామ్య పద్ధతి డెవలప్ చేసుకుంటే మంచిరాబడి వస్తుంది. రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి లిక్విడ్ క్యాష్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. మనకు ఏదైనా అవసరం వచ్చి డబ్బు అర్జెంట్‌గా కావాల్సి వస్తే నగదు రూపంలో డబ్బు అందుబాటులో ఉండదు. ఎందుకంటే మనం కొన్న భూమి వేరే వాళ్లకు అమ్మేదాకా డబ్బు చేతికి రాదు. అయితే ప్రైమ్ ఏరియాల్లో భూమిని కొంటే మంచి రాబడి వచ్చినా ప్రభుత్వం ఏదైనా రహదారి విస్తరణకు నామ మాత్రపు ధరకు భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్ ప్రతి పెట్టుబడిదారుడికి అవకాశాలు ఉంటాయి. అయితే నష్టాల విషయంలో అవగాహనతో మాత్రమే పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. స్టాక్ మార్కెట్‌లు అంటే లిక్విడ్ క్యాష్‌కు అనువైన పెట్టుబడి ఎంపిక. మనకు సొమ్ము అవసరమైనప్పుడు మన స్టాక్‌లను విక్రయించి నగదు పొందవచ్చు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడితో ఊహించని రీతిలో రాబడి కూడా వచ్చే అవకాశం ఉంటుంది. అయితే రియల్ ఎస్టేట్‌తో పోలిస్తే స్టాక్ మార్కెట్లో చాలా చిన్న మొత్తంతో పెట్టుబడి పెట్టవచ్చు.

## ఇన్వెస్టర్లకు సెబి చీఫ్ హెచ్చరిక!

**ముంబై, నవంబరు 24:** ఒకప్పుడు స్టాక్ మార్కెట్లు అనగానే కంపెనీలు, వాటి షేర్లలో పెట్టుబడిఅంటూ ప్రజలు అనుకునే వారు. కానీ ప్రస్తుతం లక్షాధికారి కావాలంటే ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్ మార్గంగా అనేక మంది నయా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అయితే వాస్తవానికి ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ చేసేవారిలో దాదాపు 90 శాతం మంది నష్టాలను మూటకట్టుకుంటున్నట్లు వెల్లడైంది. దీంతో అనేక మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ డబ్బును కోల్పోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ఇన్వెస్టర్లు ఎందుకు వీటిలో పెట్టుబడి కోసం ఆత్రుత పడుతున్నారో తెలియడంలేదని, ఈ ధోరణిని చూసి తాను ఆశ్చర్యపోవటంతో పాటు అయోమయానికి లోనయ్యాయని మార్కెట్ రెగ్యులేటర్ సెబి చీఫ్ మాధబి పూరి బుచ్ అభిప్రాయపడ్డారు. దీర్ఘకాలికపెట్టుబడులు, రాబడులపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని మాధబి అభిప్రాయపడ్డారు. ఈ వ్యూహం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించే రాబడులను పెట్టుబడిదారులు పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. ఆసియాలోని పురాతన స్టాక్ మార్కెట్ బిఎస్ఇలో



ఇన్వెస్టర్ రిస్క్ రిడక్షన్ యాక్సెస్ (ఐఆర్ఆర్ఎ) ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించిన సందర్భంగా బుచ్ ఈ కామెంట్స్ చేశారు. ఎఫ్అండ్ఓ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న 45.24లక్షల మంది ఇన్వెస్టర్లలో కేవలం 11శాతం మంది మాత్రమే లాభాలను పొందుతున్నట్లు ఇటీవలచేసిన పరిశోధన గణాంకాలు స్పష్టం చేశాయి. 2019 ఆర్థిక సంవత్సరం నుంచి ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారి సంఖ్య ఏకంగా 500 రెట్లు పెరిగినట్లు రీసెర్చ్ వెల్లడించింది. నష్టాల నుంచి తప్పించుకునేందుకు ప్రతి ఒక్కరూ దీర్ఘకాలిక పెట్టుబడి వ్యూహాలవైపు మొగ్గుచూపాలని మాధబిబుచ్ అభ్యర్థించారు. ప్రధానంగా ఎఫ్అండ్ఓ కేటగిరీలో ట్రేడింగ్ చేస్తున్న వారిలో మూడోవంతు మంది 20-30 యేళ్ల వయస్సు మధ్య వారేఉన్నారని వెల్లడైంది. ఒక వ్యాపారి అతని,ఆమె బ్రోకర్ అంతరాయాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఐఆర్ఆర్ఎని డౌన్‌లోడ్ చేసుకోవడానికి లింక్‌తోఎస్ఎంఎస్‌ను పొందుతారు. రెండుగంటల లోపు ఓపెన్ పొజిషన్‌లను స్క్వేర్-ఆఫ్ చేయగలరని బుచ్ వెల్లడించారు.

## ఎయిర్‌టెల్ నుంచి కొత్త ఐపిఓ

**ముంబై, నవంబరు 24:** దేశీయ టెలికం రంగంలో అతి పెద్ద కంపెనీల్లో ఒకటిగా ఎయిర్‌టెల్ ప్రస్తుతం కొనసాగుతోంది. జియోకు ఏ మాత్రం తగ్గకుండా తన సేవలను అందిస్తూ పోటీలో నిలిచిన ఏకైక కంపెనీగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో చాలా కాలం తర్వాత కంపెనీ నుంచి ఒక ఐపిఓ మార్కెట్లోకి రాబోతోందని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కంపెనీ సబ్సిడరీ అయిన భారతీ హెక్సాకామ్ ఐపిఓను తీసుకు రావాలని ఎయిర్‌టెల్ యోచిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దీని ప్రకారం కంపెనీ దాదాపు రూ.20వేల కోట్ల విలువైన ఐపిఓను ఫ్లోట్ చేసేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని, దీని కోసం ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నియమించుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి భారతీ హెక్సాకామ్ సంస్థను ఏప్రిల్ 20, 1995న స్థాపించడం జరిగింది. ఇందులో ఎయిర్‌టెల్ మెజారిటీ వాటాలను కలిగి ఉండగా, దాదాపు 30శాతం వాటాను కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్స్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలిగి ఉంది. భారతీ హెక్సాకామ్ రాజస్థాన్, నార్త్ ఈస్ట్ సర్కిల్‌లో టెలికమ్యూనికేషన్ వ్యాపారాన్ని కలిగి ఉంది. రాజస్థాన్, ఈశాన్య ప్రాంతాలలో అతిపెద్ద మొబైల్ టెలిఫోనీ సేవల ప్రొవైడర్‌గా, రాజస్థాన్‌లో ఫిక్స్‌డ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్ సేవలను కూడా అందిస్తోంది. భారతీ హెక్సాకామ్ మార్చి 2024 నాటికి అన్ని పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లోని కొన్ని ప్రదేశాలను 5జి సేవలతో కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎయిర్‌టెల్ 5జి ప్లస్ 4జి కంటే 30 రెట్లు వేగవంతమైన డౌన్‌లోడ్ స్పీడ్‌ని అందిస్తోందని కంపెనీ దాని వార్షిక నివేదికలో పేర్కొంది. 5జి హ్యాండ్‌సెట్ పర్యావరణ వ్యవస్థ సరసమైన ధరల వద్ద వినియోగదారులకు మరిన్ని ఆప్షన్లతో క్రమంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొంది.




# పెట్రోల్ బంకుల్లో తస్మాత్ జాగ్రత్త!

**ముంబై, నవంబరు 24:** ఇటీవల కాలంలో అందరూ కారును కలిగి ఉండేందుకు ఇష్టపడుతున్నారు. కరోనా అనంతర పరిణామాల్లో పబ్లిక్ ట్రాన్స్‌పోర్టేషన్ వినియోగించడానికి పెద్దగా ఇష్టపడడం లేదు. కుటుంబంతో కలిసి సొంత వాహనం కలిగి ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే కారును కలిగి ఉండడమే కాదు, దాని మెయింటెనెన్స్‌కు కూడా అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. అలాగే కారును కలిగి ఉన్న వారు ఇస్తారు కూడా. అయితే ఒక్క విషయంలో కాస్త నిర్లిప్తంగా ఉంటారు. అదెప్పుడూ అంటే కారులో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకునేటప్పుడు.

ఆ సమయంలోనే ఎక్కువ మోసపోయేందుకు ఆస్కారం ఉందని నిపుణులు చెబుతున్నారు. మీ కారులో పెట్రోల్, డీజిల్‌ను నింపడం చాలా సులభమైన పనిలా అనిపించవచ్చు. అయితే బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా లేకపోతే నష్టపోయే అవకాశాలుంటాయి. ఎక్కువ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొడుతున్నట్లు చూపిస్తూ తక్కువ లీటర్లు కొట్టి మోసం చేస్తూ ఉంటా రు. అందుకే ఆ సమయంలో అప్రమత్తంగా ఉండాలి. ఆదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల విభాగం ఓ ట్వీట్ ద్వారా తెలియచేసింది. ఆ ట్వీట్‌లో 'వినియోగదారులారా గమనించండి! పెట్రోల్, డీజిల్‌ను నింపే ముందు ఈ పాయింట్‌లను గుర్తించుకోండి. డిస్పెన్సింగ్ మెషీన్ ధృవీకరణ సర్టిఫికెట్ కనిపించాలి. మీటర్ రీడింగ్ 0.00 ఉండాలి. కస్టమర్‌లు వారు ఎంచుకుంటే డెలివరీ చేయబడిన పరిమాణాన్ని ధృవీకరించడానికి గ్యాస్ పంపు వద్ద ఐదు లీటర్ స్కేల్‌ని ఉపయోగించవచ్చు' అని పేర్కొంది. కస్టమర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ నంబర్ 1915 లేదా లీగర్ మెట్రాలజీ ఆఫీసర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వినియోగదారుల వ్యవహారాల శాఖ వివరించింది. పెట్రోల్ సాంద్రతలో ఏదైనా వ్యత్యాసం ఉండే, మీరు చాలా డబ్బును కోల్పోవచ్చు. సాంద్రత నేరుగా పెట్రోల్ లేదా డీజిల్ స్వచ్ఛతకు సంబంధించినది కావడం విశేషం. ఇంకా కొన్ని సార్లు ఎంబెడెడ్ చిప్ పంప్‌లోనే చొప్పించబడినందున గ్యాస్ పంపుల నిర్వాహకులు లేదా ప్రాథమిక యజమానులచే స్పష్టమైన మోసం ఉంది. మీటర్ పూర్తి మొత్తాన్ని చూపడంతో, ఈ చిప్ ప్రతిసారీ 3శాతం తక్కువ ఆయిల్‌ను అందిస్తుంది. ఈ విధంగా అంతా బాగానే ఉన్నట్లు అనిపించినా, మీరు రూ.1000 విలువైన పెట్రోల్‌ను అభ్యర్థించినప్పటికీ, మీకు రూ.970 విలువైన పెట్రోల్ మాత్రమే అందుతుంది. అందుకే వినియోగదారులు పెట్రోల్ బంకుల్లో మోసాలపై అప్రమత్తంగా ఉండాలని లేకుంటే మోసపోతారని నిపుణులు కూడా హెచ్చరిస్తున్నారు. బోర్డులో జీరో ఇండికేషన్ చూసుకోవడం, అవసరం అయితే కారు దిగి తనిఖీ చేసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు.



# వాణిజ్యం

# రిజర్వ్ బ్యాంకు 9 టన్నుల బంగారం కొనుగోలు

**న్యూఢిల్లీ, నవంబరు 24:** రిజర్వ్ బ్యాంకు సెప్టెంబర్ త్రైమాసికంలో తొమ్మిది టన్నుల బంగారాన్ని కొనుగోలుచేసినట్లు వెల్లడైంది. ఈ క్రమంలో గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులు మొత్తంగా 337 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. దీంతో ఆయా దేశాల వద్ద బంగారం నిల్వలు గత త్రైమాసికంలో భారీగా పెరిగిపోయాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజిసి) ప్రకారం భారత్ వద్ద అధికారికంగా సెప్టెంబర్ చివరి నాటికి గోల్డ్ నిల్వలు 806.7 టన్నులకు చేరుకున్నాయి. ఈ యేడాది ఇప్పటి వరకు ఇండియా 19.3 టన్నులు కొనుగోలు చేసింది. 2017 నుంచి ఇప్పటి వరకు భారతీయ సెంట్రల్ బ్యాంకు మొత్తంగా 248.9 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసినట్లు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. భారత దేశం మొత్తం విదేశీ నిల్వలు 586.9 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. వీటిలో కేవలం బంగారం విలువ మాత్రం 43.7 బిలియన్ డాలర్లుగా నిలిచింది. ఎంత కరెన్సీని కలిగి ఉండాలి, ఎంత మొత్తాన్ని కలిగి ఉండాలి అనే విషయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు అంతర్గత విధానాన్ని కలిగి ఉంటుందని బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ పేర్కొన్నారు. అమెరికా ట్రెజరీ దిగుబడులు, డాలర్ రేటు తగ్గినప్పుడు బంగారం వైవిధ్యభరితంగా పనిచేస్తుందని అన్నారు. ప్రధానంగా విదేశీ మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరతల కారణంగా రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలను తన వ్యూహాలకు అనుగుణంగా పెంచుకుంటోందని కూడా నిపుణులు వెల్లడించారు.




## గూగుల్ పే కస్టమర్లకు అలర్ట్

**ముంబై, నవంబరు 24:** డిజిటల్ చెల్లింపులు విస్తృతంగా దేశంలో విస్తరిస్తున్నందున దీనికి సంబంధించిన మోసాలు కూడా అదేస్థాయిలో పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా యుపిఐ చెల్లింపులు ప్రజాధరణను పొందడం తెలిసిందే. ఈ క్రమంలో గూగుల్ పే దేశంలోని టాప్-5 డిజిటల్ చెల్లింపు యాప్స్‌లో ఒకటిగా కొనసాగుతోంది. అలాగే ప్రపంచంలో గూగుల్ చెల్లింపుల వ్యవస్థకు భారత్ అతిపెద్ద వ్యాపారాన్ని కలిగి ఉంది. ఈ క్రమంలో యూజర్ల భద్రత కోసం గూగుల్ ఉత్తమమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మోసాలను నివారించే సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించింది. దీనికోసం పరిశ్రమలోని ఇతర కంపెనీలతో కలిసి చురుకుగా పనిచేస్తున్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో వినియోగదారులకు కొన్ని హెచ్చరికలు జారీచేసింది. గూగుల్ పే యాప్ వినియోగించడానికి అన్ని స్క్రీన్ షేరింగ్ యాప్‌లను మూసివేయాలని తెలిపింది. లావాదేవీ చేసినప్పుడు స్క్రీన్ షేరింగ్ యాప్‌లను ఎప్పుడూ ఉపయోగించవద్దని స్పష్టం చేసింది. స్క్రీన్ షేర్, ఎనీడెస్క్, టీమ్‌వివేర్ వంటి స్కీన్ షేరింగ్ యాప్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంది. వాస్తవానికి వీటిని ఏదైనా సమస్యను పరిష్కరించేందుకు రిమోట్ యాక్సెస్ ద్వారా ఉపయోగిస్తుంటారు. వీటి ద్వారా ఫోన్, టాబ్లెట్ లేదా కంప్యూటర్లలో దుర్వినియోగం జరగకుండా వినియోగదారులు చూసుకోవాలి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.